జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

రంగారెడ్డి | ఆదివారం 16 నవంబర్ 2025 | సంపుటి : 15 | సంచిక : 263 | వెల: రూ.5 | పేజీలు: 08 | RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పుర్నిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు 9440231967, 7989894528



# వలంటీర్లుకు దీటుగా మరో వ్యవస్థ

- పోరాటం చేసిన వారికి మాత్రమే నామినేటెడ్ పదవుల్లో పెద్దపీట
- అయితే ఇప్పుడు సంస్థాగత నిర్మాణంపై దృష్టి పెట్టారు నారా లోకేష్
- మండల, పంచాయితీ, క్లస్టర్, బూత్ స్థాయిలో టిడిపి కమిటీలను నియమించారు
- ఆ కార్యవర్గాల ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని సైతం..
- పదవుల స్వీకరణ మాదిరిగా నిర్వహిస్తున్నారు



**విజయవాడ**

తెలుగుదేశం పార్టీ పై ఫుల్ ఫోకస్ పెట్టారు నారా లోకేష్. ప్రస్తుతం ఆ పార్టీకి జాతీయ అధ్యక్షుడిగా చంద్రబాబు ఉన్నారు. రాష్ట్ర అధ్యక్షుడిగా పల్లా శ్రీనివాస్ ఉన్నారు. కానీ మంత్రి లోకేష్ మాత్రం అనధికారికంగా పార్టీని నడుపుతున్నారు. అయితే గతంలో ఎన్నడూ లేని విధంగా తెలుగుదేశం పార్టీలో సుదీర్ఘకాలం ఉండి.. పోరాటం చేసిన వారికి మాత్రమే నామినేటెడ్ పదవుల్లో పెద్దపీట వేశారు. పదవుల నియామకం సమయంలో వారు పార్టీకి చేసిన సేవల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అటువంటి వారికి మాత్రమే పదవులు కట్టబెట్టారు. అయితే ఇప్పుడు సంస్థాగత నిర్మాణంపై దృష్టి పెట్టారు నారా లోకేష్. మండల, పంచాయితీ, క్లస్టర్, బూత్ స్థాయిలో టిడిపి కమిటీలను నియమించారు. ఆ కార్యవర్గాల ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని సైతం.. పదవుల స్వీకరణ మాదిరిగా నిర్వహిస్తున్నారు. ఒక విధంగా చెప్పాలంటే పార్టీలు ప్రతి ఒక్కరిని భాగస్వామ్యం చేస్తున్నట్టే. ప్రాంతీయ పార్టీలకు అది అవసరం కూడా. ఇప్పటికే బీమా సదుపాయం కల్పించి రికార్డు సృష్టించారు. తెలుగుదేశం పార్టీ సభ్యత్వం తీసుకున్న ప్రతి ఒక్కరికి ఈ బీమా వర్తింపజేసేలా చేశారు.దేశంలో చాలా ప్రాంతీయ పార్టీలు ఉన్నాయి. కానీ అవి కొద్ది రోజులకే అనేక రకాల ఇబ్బందులను ఎదుర్కొన్నాయి. అటువంటి ఇబ్బందులే తెలుగుదేశం పార్టీకి ఎదురయ్యాయి. - మిగతా3లో

# అమరావతి రాజధాని మాత్రమే కాదు

## భవిష్యత్తు తరాలకు స్థిరమైన వారసత్వం

## సీఐఐ సదస్సులో మంత్రి నారాయణ



**విశాఖపట్నం**

అమరావతి రాజధానిని ప్రపంచ స్థాయి ప్రమాణాలతో దేశంలోనే అతిపెద్ద గ్రీన్ ఫీల్డ్ సిటీగా నిర్మిస్తున్నామని పురపాలక శాఖ మంత్రి నారాయణ స్పష్టం చేసారు..అమరావతి నిర్మాణం ద్వారా భవిష్యత్తు తరాలకు స్థిరమైన రాజధానిని అందిస్తున్నామన్నారు...విశాఖలో జరుగుతున్న 30వ సీఐఐ భాగస్వామ్య సదస్సులో ప్లీనరీ సెషన్ లో స్థిరమైన నగరాలు %-% ఫ్రం విజన్ టు ఇన్వెస్ట్మెంట్స్ అనే అంశంపై మంత్రి నారాయణ ప్రసంగించారు...అమరావతి ప్రజారాజధానిని ప్రపంచ స్థాయి రాజధానిగా నిర్మించేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను దేశవిదేశాల పారిశ్రామికవేత్తలకు మంత్రి నారాయణ వివరించారు...అటు అమరావతిపై నిపుణులతో పాటు పెట్టుబడిదారులు తమ అభిప్రాయాలను పంచుకున్నారు.సదస్సులో మంత్రి నారాయణ అమరావతిపై ఇంకా ఏమన్నారంటే.. అమరావతి ప్రజా రాజధాని 217 చ. కి.మీ.విస్తీర్ణంతో దేశంలోని రాజధాని - మిగతా3లో



# కాంగ్రెస్‌ను ఎవరూ కాపాడలేరు

- సూరత్ సభలో ప్రధాని నరేంద్ర మోదీ వ్యాఖ్యలు..
- బీహార్ ప్రజలను కలవకుండా సూరత్‌ను వదిలి వెళ్తే.. ప్రయాణం వృథా అయినట్లుగా అనిపిస్తుంది
- బీహారీ సోదరుల మధ్యకు వచ్చి ఈ విజయోత్సవంలో భాగం కావడం తన బాధ్యత
- బీహార్ ప్రజలకు రాజకీయాలు నేర్పించాల్సిన అవసరం లేదు
- వారు ప్రపంచానికి రాజకీయాలు నేర్పిస్తారు

# నౌగామ్‌లో పేలుడు ఉగ్రకుట్ర కాదు.. ప్రమాదమే

- శాంపిల్స్ తీస్తుండగా భారీ విస్ఫోటనం
- ఈ దాడి తమ పనేనని ప్రకటించిన జైషేకు చెందిన అనుబంధ సంస్థ
- ఉగ్రవాద సంస్థ ప్రకటనను ఖండించిన డీజీపీ



# వరల్డ్ ఎకనమిక ఫోరంతో ఏపీ కీలక ఒప్పందం




- ఏఐ యూనివర్సిటీ ఏర్పాటులో భాగస్వామికండి
- సీఐఐ రెండో రోజు రూ.48,430 కోట్ల పెట్టుబడులు
- శ్రీ సిటీకి 6వేల ఎకరాలు భూములిస్తాం
- సీఐఐ సదస్సు రెండో రోజూ వివిధ సంస్థల ప్రతినిధులతో సీఎం చంద్రబాబూ

**విశాఖపట్నం**

సీఐఐ భాగస్వామ్య సదస్సు రెండో రోజైన శనివారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రముఖ సంస్థల ప్రతినిధులతో వరుసగా భేటీ అయ్యారు. ముందుగా ఎల్జీ కెమ్ చీఫ్ సస్టైనబిలిటీ స్ట్రాటజీ ఆఫీసర్ యున్జోకోతో ముఖ్యమంత్రి చంద్రబాబు సమావేశమయ్యారు. రాష్ట్రంలోని కాకినాడ లేదంటే మూలపేటల్లో ఎల్జీ కెమ్ నాఫ్తా క్రాకర్ కాంప్లెక్స్, పాలిమర్స్ మాన్యుఫాక్చరింగ్ యూనిట్ నెలకొల్పేందుకు ముందుకు రావాలని సీఎం ఈ సందర్భంగా ప్రతిపాదించారు. జేఎస్‌డబ్ల్యుతో కలిసి ఎల్జీ కెమ్ ఏర్పాటు - మిగతా3లో

# ఈ దేశ పౌరుడిగా జీవించేందుకు ఓటు హక్కు చాలా అవసరం



- ఓటు హక్కు: జెన్ జెడ్ యువతకు నటుడు విజయ్ కీలక సందేశం
- వీడియోను విడుదల చేసిన నటుడు విజయ్
- ఓటరు జాబితాలో పేర్లు ఉన్నాయో లేదో చూసుకోవాలని సూచన
- రాజ్యాంగం ఇచ్చిన అతి ముఖ్యమైన హక్కులలో ఓటు హక్కు ఒకటి అన్న విజయ్

# ఏడాదిన్నర కూటమి పాలనలో బాధల్లో రాష్ట్రం - నిర్లక్ష్యంలో ప్రభుత్వం

**నవంబర్ 15 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** ప్రస్తుత కూటమి ప్రభుత్వ పాలనలో రాష్ట్రంలోని ప్రతి వర్గం తీవ్ర ఇబ్బందులు పడుతోందని రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షుడు సురేంద్ర రెడ్డి పేర్కొన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ రైతులు ఎరువులు, మద్దతు ధర, తుఫాన్ సాయం కోసం తిరుగుతుంటే ప్రభుత్వం మాత్రం బాధ్యతారాహిత్య వ్యాఖ్యలతో వారిని అవమానించడం ప్రజల్లో అసంతృప్తి కలిగిస్తోందన్నారు. పులివెందుల, సింహాద్రిపురం మండలాల రైతులు ఎరువుల కోసం ప్రభుత్వానికి చెల్లించిన డబ్బును సచివాలయ ఉద్యోగి జమ చేయకుండా దుర్వినియోగం చేసినా ఇప్పటివరకు న్యాయం జరగ లేదన్నారు. అదే నియోజకవర్గంలోని లింగాల మండలంలో పొలాల వద్ద కరెంటు వైర్లు, మోటార్ వైర్లు తరచూ దొంగిలించబడుతూ రైతులు తీవ్ర సమస్యలు ఎదుర్కొంటున్నారన్నారు. విద్యారంగంలో ఫీజు రీయింబర్స్మెంట్ నిలిపివేత, నాసిరకం హాస్టల్ భోజనం కారణంగా గిరిజన విద్యార్థులు జ్వరాలు, వ్యాధులతో బాధపడుతున్నా సరైన చర్యలు తీసుకోకపోవడం ఆందోళన కరమన్నారు. నిరుద్యోగ యువతకు ప్రభుత్వం ఇచ్చిన నిర్లక్ష్య వ్యాఖ్యలు కూడా ప్రజల్లో తీవ్ర చర్చకు దారి తీస్తున్నాయన్నారు. ఆరోగ్యశ్రీ నిలిపివేత, వైద్య సేవల లోపాలు, ఆహార భద్రత సమస్యలు ఇవన్నీ ప్రజల్లో భయాన్ని పెంచుతున్నాయన్నారు. ప్రజల అభిప్రాయం, రైతులు, విద్యార్థులు, యువత, పేదలు, ప్రతి వర్గం సమస్యల్లో అల్లాడుతున్నప్పుడు ప్రభుత్వం మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ప్రజలు తీవ్రంగా అభిప్రాయ పడుతున్నారన్నారు. ప్రజల సమస్యలకు తక్షణ పరిష్కారాలు, బాధ్యతాయుత నిర్ణయాలు తీసుకోవాలన్నది ప్రజల ఆకాంక్ష అన్నారు.



## బ్రహ్మసాగర్ ప్రాజెక్టులో జలహారతి కార్యక్రమం లో ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్



**నవంబర్ 15 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి, కడప స్టాఫ్ రిపోర్టర్** మైదుకూరు శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ అలాగే బద్వేల్ డివిజన్ ఆర్డీవో చంద్రమోహన్ బ్రహ్మసాగర్ లో జలహారతి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల టిడిపి నేతలు ప్రజలు తెలుగంగ డిపార్ట్మెంట్ అధికారులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్




**లక్కిరెడ్డిపల్లి, నవంబర్ 15 ప్రజా జ్యోతి** అన్నమయ్య జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ శనివారం ఉదయం లక్కిరెడ్డిపల్లి లో జరిగిన స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్నారు. కలెక్టర్ ప్రజలందరికి, ముఖ్యంగా విద్యార్థులకు, వ్యక్తిగత మరియు సమాజ పరిశుభ్రత పాటించడం అవసరమని, ప్లాస్టిక్ వినియోగం తగ్గించడం, చెట్లు నాటడం, వనభోజనాల తర్వాత వనమహోత్సవాలలో కలుషితం నివారించడం వంటి చర్యల్లో భాగంగా స్వచ్ఛతను జీవితంలో భాగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి వైయస్సార్ సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించి, పచ్చజెండా ఊపి ప్రారంభించారు. తర్వాత వైయస్సార్ సర్కిల్ వద్ద మానవహారం ఆకారంలో నిలబడుతూ స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో డిపిఓ రాధమ్మ, మండల తాసిల్దార్ క్రాంతి కుమార్, ఎంపీడివో రెడ్డయ్య, డిప్యూటీ ఎంపీడీఓ ఉషారాణి, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, విద్యార్థులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఏపీతో సహా వివిధ రాష్ట్రాలలోనూ కిడ్నీల రాకెట్ ముఠాకు లింకులు

**వైఎస్ఆర్ సీపీ స్టేట్ సోషల్ మీడియా విభాగం జాయింట్ సెక్రటరీ మజ్జిగ పాల్ రెడ్డి**

**తీగ లాగితే కదులుతున్న దండు పాళ్యం డొంక**

**కిడ్నీలు పోగొట్టు కున్నది ఎక్కడివారు? అమర్చుకున్నది ఎవరు?**

**డబ్బు ఎర్రచూపి అమాయకుల కిడ్నీలు దొంగలించారని పుకార్లు**

**డయాలసిస్ కేంద్రాలతో ముడిపడి సాగుతున్న కిడ్నీల వ్యాపారం**

**మదనపల్లె గ్లోబల్ ఆసుపత్రి కేంద్రంగా రాకెట్**

**దొంగే దొంగ దొంగ అని అరిచినట్లు డిసిహెచ్ ల విచారణ**

**రాయచోటి నవంబర్ 15 ప్రజా జ్యోతి** రాష్ట్రంలో సంచలనం రేకెత్తించిన మదనపల్లి గ్లోబల్ ఆసుపత్రి కేంద్రంగా నడిచిన కిడ్నీల రాకెట్ ముఠా చేతిలో కిడ్నీలు పోగొట్టు కున్నది ఎవరూ..? ఎక్కడివారు..? ఆ కిడ్నీలతో లబ్ధి పొందినది ఎవరూ..? ఎక్కడెక్కడి వారు..? వారిలో అమాయక మహిళలు, పురుషులు, అనాధలు ఇంకెందరు ఉన్నారో..? లబ్ధి పొందిన వారి వివరాలను దేవశిరోమణి, పద్మాంజలి, రమేష్ బాబు లు బయట పెట్టకపోవడంతో గోప్యత దేనికి సంకేత మనేది లక్షల మంది మదిని తొలసేస్తున్న ప్రశ్నకు బదులెవరిస్తారు. కిడ్నీ రాకెట్ ముఠా చేతిలో విశాఖపట్నం, ఆనందపురం మండలం, బొడ్డు పాల్యంకు చెందిన సాడి కృష్ణ భార్య యమున(29)ని అదే ప్రాంతానికి చెందిన సూరిబాబు పెళ్లి పద్మ, కాకర్ల సత్య "వలపు వల" విసిరి పిక్నిక్ పేరుతో మదనపల్లెకు తీసుకొచ్చారని పోలీసులు నిర్ధారించారు. అర్ధ రాత్రి వేల ఆస్పత్రికి స్ట్రీట్ గా తీసుకెళ్లి అడ్మిట్ చేయడానికి ముందుగా వేసుకున్న పథకమే కావచ్చని అనుమానం వ్యక్తం అవుతోంది. యమున కిడ్నీని దొంగలించాక చనిపోయిన ఆమె శవాన్ని ఎక్కడ దాచేశారో కూడా అంతు చిక్కడం లేదు.

**కిడ్నీ రాకెట్ చేతిలో ప్రాణాలు కోల్పోయిన యమున డోనరే కాదు..!**

కిడ్నీ రాకెట్ చేతిలో ప్రాణాలు కోల్పోయిన యమున డోనరే కాదని తేలసింది. ఆమెను కిడ్నీ రాకెట్లో కీలక పాత్ర పోషిస్తున్న పెళ్లి పద్మ, కాకర్ల సత్య, సూరి బాబుతో "వలపు వల" వేసి ఊబిలోకి లాక్కున్నట్లు తెలిసింది. అనుకున్నట్లుగానే పథకం ప్రకారం పిక్నిక్ పేరుతో ఈ నెల 6న అరకు వెళుతున్నట్లు యమున ఇంట్లో చెప్పించి, మంచిగా చూస్తూ సపర్యాలు చేసి ఆమెకు మరింత సన్నిహితంగా ముఠా సభ్యులు దగ్గరయ్యారు. మదనపల్లి కు శనివారం తీసుకొచ్చి అర్ధరాత్రి 2 గంటల వేళ గ్లోబల్ ఆసుపత్రికి తీసుకెళ్లి అక్కడ అదే రోజు రాత్రే ఆపరేషన్ చేసి యమున కిడ్నీ దొంగలించారని సమాచారం. నరం కట్ అవడంతో రక్తం అధికంగా పోయి చనిపోయిందని తెలిసింది. ఒకవైపున మాత్రమే ఆపరేషన్ చేసి ఒకే కిడ్నీ తీశారని వైద్యులు అనుమానిస్తూ నివేదిక ఇచ్చారని పోలీసులు చెబుతున్నారు. ఒక కిడ్నీ తీస్తే యమునా ఎందుకు చని పోయిందని యమునా తో సన్నిహితంగా నటించిన సూరి బాబు కిడ్నీ రాకెట్ లోనే కీలక సూత్ర, పాత్రధారులు పెళ్లి పద్మ కాకర్ల సత్య ను నిలదీయడంతో తిరుపతిలో వీరి వ్యవహారం వెలుగులోకి వచ్చింది. కిడ్నీ రాకెట్ వ్యవహారం బట్ట బయలు అయింది.

**గ్లోబల్ ఆస్పత్రిలోని సీసీ కెమెరాల ఆధారాలే కీలకం**

గ్లోబల్ ఆస్పత్రి ముందు, లోపల వివిధ ప్రాంతాల్లో ఉన్న సీసీ కెమెరాల డేటాతో పోలీసులు ముందడుగు వేస్తారో లేక పట్టుబడ్డ నిందితులు ఇచ్చే సమాచారం దర్యాప్తును కొనసాగిస్తారో పోలీసులకు సవాలుగా మారిన కిడ్నీల రాకెట్

**కిడ్నీ ఆపరేషన్ చేయడానికి డాక్టర్లు అప్పటికప్పుడే రావడం సాధ్యమా..? పథకం ప్రకారమే కిడ్నీలు దొంగలించారా..? దీని వెనక ఆంతర్యం ఏమిటి?**

ఒక కిడ్నీ ట్రాన్స్ప్లంటేషన్ జరగాలి అంటే అధునాతన టెక్నాలజీ కలిగిన వైద్య పరికరాలు, అపార అనుభవం కలిగిన వైద్యుల బృందం ఉండాలి. యమున కిడ్నీ శనివారం అర్ధరాత్రి తొలగించడం. నిమిషాల వ్యవధిలోనే ఆమె చనిపోవడం, ఆ కిడ్నీతో ముఠాలోని వైద్యుల బృందం బెంగళూరు మీదుగా గోవాకు తీసుకు వెళ్లిపోవడం, డబ్బులు పంపిణీ అన్ని చకచకా అదే రోజే జరిగిపోయాయని తెలిసింది. అయితే ఇదంతా నిమిషాల వ్యవధిలో కిడ్నీ తొలగించడం, దొంగలించడం జరిగిందంటే రాకెట్ లోని ముఠా పథకం ప్రకారం ముందుగానే డాక్టర్ల బృందాన్ని రప్పించుకుని యమునా కిడ్నీలు తొలగించారని తేటతెల్లం అవుతోంది. ఆమె చనిపోయిన రెండు రోజులు యమున మృతదేహాన్ని ఎక్కడ ఉంచారు అన్నది లక్షల మంది మదిలో మెదులు తున్న ప్రశ్న.. పోలీసులకు సైతం ఆ రహస్యాన్ని బయటకి పొక్కనివ్వకుండా ఎంక్వయిరీకి వచ్చిన డిసిహెచ్ఎస్ తదితర అధికారులు, పోలీసులు గోప్యత పాటించడం వెనక ఆంతర్యం ఏమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు.

**దొంగే దొంగ దొంగా అని అరిచినట్లు వైద్యం బృందం విచారణ పై అన్నీ అనుమానలే**

దొంగే దొంగ దొంగా అని అరచినట్లు సుధీర్ఘకాలం అస్పత్రుల్లో కలసి పనిచేసిన అన్నమయ్య జిల్లా డిసిహెచ్ఎస్, కిడ్నీ రాకెట్లో ఏ1ముద్దాయి అయిన డా.ఆంజనేయులు కేసు విచారణ అసలు దోషులుగా చేర్చాల్సిన వారితో చేయిస్తు నీరు కారుస్తున్నట్లు చర్చ సాగుతోంది. జిల్లా డిప్యూటీ డిఎంహెచ్ డెమో దేవ శిరోమణి, చిత్తూరు డీసీహెచ్ఎస్ పద్మాంజలిదేవి, డిప్యూటీ డీఎంహెచ్ రమేష్ బాబుతో విచారణ చేయించ కుండా, ఆ కేసులో వీరిని చేర్చాలని సిపిఐ డిమాండ్ చేసింది. విచారణ అధికారులు అందరూ సర్వీసు మొత్తం సొంత జిల్లాలోనే పూర్తిచేసిన వారు నిందితుడు ఆంజనేయులుతో సన్నిహిత సంబంధాలు ఉన్నవారే కావడంతో విచారణ పారదర్శకంగా సాగదని పలువురు ఆరోపిస్తున్నారు.

**కేసు తారుమారు చేసేందుకు విశ్వ ప్రయత్నాలు**

కిడ్నీ రాకెట్ లోని ముఠా ను పట్టుకోవడానికి పోలీసులు బృందాలుగా ఏర్పడి, ఒకవైపు దర్యాప్త కొనసాగిస్తూ అనుమానితులను మదనపల్లి తీసుకువస్తున్నారు. అయితే ఇప్పటికే ఆధారాలు చెరిపేసిన కిడ్నీ రాకెట్ లోని బృందం బాగోతం బయటపడినప్పటికీ ఆ ఆసుపత్రి యాజమాన్యంలోని డాక్టర్ ఆంజనేయులు మినహా వైద్యుల బృందం పై ఎలాంటి కేసులు నమోదు చేయక పోవడంతో పోలీసుల దర్యాప్త తీరుపై పలు విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.

**కిడ్నీ రాకెట్ లో మూలాలను గుర్తించడంలో విఫలం**

రాష్ట్రంలో సంచలనం రేకెత్తించిన మదనపల్లి గ్లోబల్ ఆసుపత్రి కేంద్రంగా సాగిన కిడ్నీ రాకెట్ లో ని మూలాలను గుర్తించడంలో అధికార యంత్రాంగం పూర్తిగా విఫలమైందని పలు ప్రజా సంఘాల నాయకులు శుక్రవారం ఆరోపించారు. నిజా నిజాలను నిగ్గు తేల్చడానికి చిన్నపాటి వ్యక్తులను




మాత్రమే పోలీసులు అదుపులోకి తీసుకుంటున్నట్లు వినికిడి. కిడ్నీ రాకెట్ లో అసలు సిసలైన దొంగల ముఠాను పట్టుకోలేక పోతున్నారని ఆరోపణలు జోరుగా వినిపిస్తున్నాయి. కిడ్నీ రాకెట్ ముఠా వ్యవహారం విశాఖ నుండి విజయవాడ, తిరుపతి, మదనపల్లె, బెంగుళూరు, గోవా వరకు ఉందంటే ఈ రాకెట్ లో సూత్ర, పాత్రధారులు వివిధ రాష్ట్రాల్లో మానవ అవయవాల అక్రమ రవాణా చేసే హేమా హేమీలై ఉంటారనేది తేటతెల్లం. లోకల్ గా ఉన్న పోలీసులతో దర్యాప్తును కొనసాగిస్తే కేసును చేదించలేరని పలువురు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

**మదనపల్లెలో 21 మంది ప్రభుత్వ డాక్టర్లకు సొంతంగా ప్రైవేట్ ఆస్పత్రులు**

మదనపల్లెలో ప్రభుత్వ ఆసుపత్రులలో పనిచేసే డాక్టర్లకు సొంతంగా 20ఒక్క ఆసుపత్రులు ఉండడం కళకళ రేపుతోంది. ప్రభుత్వం నుంచి లక్షలకు లక్షలు జీతాలు తీసుకుని రెండు గంటల సమయం కూడా రోగులకు వైద్య సేవలు అందించడంలో డాక్టర్లు మొగ్గు చూపని పరిస్థితి. జీతం తీసుకునేది ప్రభుత్వం వద్ద, ఎక్కువ సమయం దర్జాగా విధులు నిర్వర్తించేది వారి సొంత ఆస్పత్రులు, ప్రైవేట్ ఆస్పత్రులు, క్లీనిక్ లలోనే... ఆపరేషన్ల సైతం ప్రైవేట్ ఆసుపత్రుల యాజమాన్యంతో కుమ్మక్కై లక్షలకు లక్షలు దండుకుంటూ ప్రభుత్వ వైద్యులు చేస్తున్నా, జిల్లా యంత్రాంగం కళ్ళుండి చూడలేని కబోదిలా తయారయింది. రెండేళ్లుగా మదనపల్లిలో కార్పొరేట్ తరహా ఆసుపత్రులు విచ్చలవిడిగా వెళతాయి. వాటికి కనీస సౌకర్యాలు వసతులు లేకపోయినా ఇష్టారాజ్యంగా అనుమతులు ఇచ్చేశారు. ఈ ఆస్పత్రుల కేంద్రంగానే పేదలు నిలువు దోపిడీకి గురవుతున్నారు. ఆస్పత్రికిఓపికి వెళ్లిన 10,000 లకు పైనే ముట్టజెప్పి రావాల్సిన దుస్థితి మదనపల్లిలో నెలకొంది. పర్యవేక్షించి, అక్రమాలను అరికట్టాల్సిన జిల్లా స్థాయి అధికారులు ఏడాదికి ఒకసారి తూతూ మంత్రంగా ఇలా వచ్చి గుట్టు చప్పుడు కాకుండా అలా వెళ్ళిపోయి. మామూళ్ల మత్తులో అన్ని బెష్ గా ఉన్నాయని పరోక్షంగా ప్రైవేట్ వైద్యుల మాఫియాకు ఊతమిస్తున్నారు. వ్యవస్థలో మార్పు తీసుకురావడానికి జిల్లా స్థాయి అధికారులు నీతిమంతులుగా వ్యవహరించి అవినీతిపై బ్రహ్మాస్త్రం ఉపయోగించకపోతే వారి జాబితాలో జిల్లా స్థాయి అధికారులు కూడా నిలిచిపోతారని మజ్జిగ పాల్ రెడ్డి ఆరోపించారు.

## మదనపల్లి కిడ్నీ రాకెట్ కేసులో ఆరుగురు అరెస్ట్




**మదనపల్లి నవంబర్ 15 ప్రజా జ్యోతి** రాష్ట్రంలో సంచలనం రేకెత్తించిన మదనపల్లె గ్లోబల్ ఆసుపత్రి కేంద్రంగా కిడ్నీ రాకెట్ కేసులో ఆరుగురిని పోలీసులు అరెస్టు చేశారు. నిందితుల అరెస్టుకు సంబంధించి మదనపల్లి డి.ఎస్.పి మహేంద్ర మీడియాకు శనివారం సాయంత్రం తెలిపిన వివరాల మేరకు... అన్నమయ్య జిల్లాలోని మదనపల్లి పట్టణం ఎస్బిఐ కాలనీ కేంద్రంగా గ్లోబల్ ఆసుపత్రి యజమాని, జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి డాక్టర్ ఆంజనేయులు, ఆధ్వర్యంలో 15 మందితో కూడిన బృందం కిడ్నే రాకెట్ లో ఉన్నట్లు పోలీసులు నిర్ధారించి, వారిలో ఆరుగురిని నిందితులను శనివారం సాయంత్రం అరెస్టు చేశామన్నారు. రాష్ట్రంలోని విశాఖపట్నం, ఆనందపురం మండలం, బొడ్డపాల్యానికి చెందిన సాడి కృష్ణ భార్య యమున 29,ని ఈనెల తొమ్మిదిన పథకం ప్రకారం కిడ్నీ రాకెట్ లోని ముఠా సభ్యులు మదనపల్లి గ్లోబల్ ఆసుపత్రికి తీసుకురావడం జరిగింది అన్నారు. అదే రోజే పతకం ప్రకారం డాక్టర్ల బృందం సిబ్బందితో కలిసి, యమునా తో పాటు మరొకరికి కిడ్నీ లను తొలగించి అమరచడం జరిగిందని చెప్పారు. ఒకరికి సక్సెస్ కాగా యమునా, ఆపరేషన్ వికటించి మృతి చెందడం జరిగిందని దర్యాప్తు తేలినట్లు డిఎస్పి మహేంద్ర పేర్కొన్నారు. ఈ కేసులో డాక్టర్ ఆంజనేయులు, ఎటు బెంగళూరుకు చెందిన ఓ ముద్దాయి డాక్టర్, అలాగే మదనపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలోని అపోలో డయాలసిస్ మేనేజర్ బాలరంగడు అలియాస్ బాలు, కదిరి డయాలసిస్ మేనేజర్ మెహరాజ్, కిడ్నీ రాకెట్ లో కీలక పాత్ర పోషించిన విశాఖకు చెందిన పెళ్లి పద్మ,, కాకర్ల సత్య, యమునా ప్రియుడు సూరిబాబు లను అరెస్టు చేయగా, బెంగళూరు చెందిన కిడ్నీ రాకెట్ లో ప్రముఖ పాత్ర పోషించిన డాక్టర్ని అరెస్టు చేయాల్సి ఉందని చెప్పారు. ఈ కేసులో మరో ఎనిమిది మంది నిందితులు ఉన్నారని వారిని కూడా త్వరలోనే పక్క ఆధారాలతో అరెస్టు చేస్తామని పేర్కొన్నారు.

## బ్రహ్మ సాగర్ లో 17.2 టీఎంసీ నీటి తో నింపి మరుపురాని చరిత్ర సృష్టించిన ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్




**నవంబర్ 15 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** బ్రహ్మంగారిమఠం మండల కేంద్రంలో ఉన్నటువంటి బ్రహ్మ సాగర్ ప్రాజెక్టులో మొట్టమొదటిసారిగా 17.2 టీఎంసీ ల నీటితో నింపి మరుపురాని చరిత్ర సృష్టించిన మైదుకూరు శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్. 2022 - 2023 వ సంవత్సరంలో వైసిపి ప్రభుత్వం లో 17.03 టీఎంసీ లు నింపారు. కూటమి ప్రభుత్వం లో 17.2 టిఎంసి లతో నింపి ఒక చరిత్ర సృష్టించారు. 17.2 టిఎంసి లకంటే నీళ్లు నిల్వ ఉంచడం సాధ్యం కాదు అంటూ అధికారులు చెబుతున్నారు. ఇక పై ఎమర్జెన్సీ అలుగు అవసరం ఉంటుంది. కానీ బ్రహ్మ సాగర్ కు అలుగు సౌకర్యం లేదు కాబట్టి నీటిని నిల్వ ఉంచడం సాధ్యం కాదని అధికారులు తెలిపారు.

## త్రినాథ త్రివటి ధర్మక్షేత్రం వద్ద నెలకొన్న కార్తీకమాస శోభ

- త్రిమూర్తులకు ప్రత్యేక పూజలు
- భజన బృందాలతో కడురమ్యంగా దైవ ,భజన కీర్తనలు
- వైభవంగా 24 గంటల పాటు మహా యాగాహం
- అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు
- నేడు బాణం గ్రామస్తులచే భారీ ఎత్తున అన్న సమారాధన కార్యక్రమం
- భక్తులు పాల్గొని స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించాలి
- పిలుపునిచ్చిన త్రినాథ త్రివటి ధర్మక్షేత్రం జ్యోతి స్వామి



**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్:** 400 సంవత్సరాల ఏళ్ల చరిత్ర కలిగి స్వయంభుగా వెలసియున్న మూడు మర్రి వృక్షాలు కొలువుదీరిన క్షేత్రం త్రినాథ త్రివటి ధర్మక్షేత్రం వద్ద కార్తీకమాసం సందర్భంగా ఆధ్యాత్మికత సంతరించుకుంది. శనివారం నాడు సర్వ ఏకాదశి సందర్భంగా సుమారు పది ,పదిహేను గ్రామాల నుండి భజన బృందాలు పాల్గొని దైవ కీర్తనలు , భజన కీర్తనలను భక్తి శ్రద్ధలతో కడురమ్యంగా ఆలపించారు. వీటితోపాటు 24 గంటల పాటు మహా యాగాహం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా త్రినాథ త్రివటి క్షేత్రం జ్యోతి స్వామి మాట్లాడుతూ అత్యంత పవిత్రమైన కార్తీకమాసం సందర్భంగా నాలుగు ఆదివారాలు పాటు ఘనంగా త్రినాథ మేళాలు నిర్వహించడంచడం జరిగిందన్నారు. దర్శనార్థం వచ్చిన భక్తులకు కూడా ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఆలయ కమిటీ సభ్యులు అన్ని ఏర్పాట్లు చేశారు. వివిధ గ్రామాలకు చెందిన గ్రామ పెద్దలు ,గ్రామస్తులు తమ సహకారంగా నాలుగు వారాలు పాటు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. నాల్గవ ఆదివారం అనగా నేడు ద్వాదశి సందర్భంగా బాణం గ్రామ ప్రజలచే మహా అన్న సమారాధన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకుని ,ప్రసాదాన్ని స్వీకరించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాజీ సర్పంచ్ పెద్దింటి రవిబాబు మాట్లాడుతూ ప్రతీ ఏటా త్రినాథ త్రివటి ధర్మక్షేత్రం వద్ద కార్తీకమాసం లో అత్యంత వైభవంగా పూజాది కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రతీ ఒక్కరూ తమ వంతు సహకారం అందించి క్షేత్రం అభివృద్ధికి కృషి చేయాలన్నారు.

# ఎపీ ఎన్‌జీజీ ఓ ప్రత్తిపాడు యూనిట్ అధ్యక్షుడిగా ఎమ్. ఎన్ సత్యనారాయణ. సెక్రెటరీగా జె రాజా

**కాకినాడ జిల్లా నవంబర్ 15( ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్ )**ఎపీ ఎన్‌జీజీ ఓ (నాన్ గెజిటెడ్, గెజిటెడ్ ఆఫీసర్ అసోసియేషన్) ప్రత్తిపాడు యూనిట్ అధ్యక్షుడిగా ఎమ్. ఎన్ సత్యనారాయణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆంధ్రప్రదేశ్ నాన్ గెజిటెడ్ మరియు గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ ప్రత్తిపాడు యూనిట్ ఎన్నికల నామినేషన్ ప్రక్రియ శనివారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శాంతియుత వాతావరణంలో జరిగాయి. ఉద్యోగులలో ఐక్యత పరస్పర విశ్వాసాన్ని ప్రతిబింబించేలా ఒక్కో పదవికి ఒక్కో నామినేషన్ మాత్రమే రావడం జరిగింది దీంతో ఎన్నికలు నామినేషన్ ప్రక్రియలోనే ఏకగ్రీవంగా ముగిశాయి. ఈ ఎన్నికల ప్రక్రియకు తుని తాలూకా ఎపీఎన్‌జీజీ ఓస్ అసోసియేషన్ అధ్యక్షుడు టి వి వి సత్యనారాయణ ఎన్నికలధికారిగా వ్యవహరించారు. నిబంధనలు పాటిస్తూ పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించామని ఆయన తెలిపారు. ఎన్నికల ప్రక్రియను జిల్లా అధ్యక్షుడు జి రామ్మోహన్ రావు, కార్యదర్శి పీ మూర్తిబాబు, జిల్లా కార్యవర్గ సభ్యులు పాల్గొని పర్యవేక్షించారు ఉద్యోగుల సంక్షేమం, హక్కుల సాధన కోసం నూతన కమిటీ శక్తివంచన లేకుండా పనిచేయాలని నాయకులు సూచించారు. ఈ కార్యక్రమానికి పర్యవేక్షకుడిగా జిల్లా ఉపాధ్యక్షుడు పి. ఎన్. వి. ప్రసాద్ బాధ్యతలు నిర్వర్తించారు. ప్రత్తిపాడు యూనిటీ నూతనంగా అధ్యక్షుడిగా ఎం. ఎన్. సత్యనారాయణ, సెక్రటరీగా




జె. రాజా, అసోసియేట్ అధ్యక్షుడిగా ఆస్కర్ అలీ, ఉపాధ్యక్షులుగా శైలజా రాణి, శ్రీనివాస్, శివరామకృష్ణ, సంయుక్త కార్యదర్శులుగా సూర్య నారాయణ మూర్తి, వీరభద్ర శ్రీనివాస్, మహిళా సంయుక్త కార్యదర్శిగా పుష్పమి కీర్తి, కోశాధికారిగా సురేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులకు జిల్లా నాయకుల రామిశెట్టి రాంబాబు తదితర స్థానిక ఉద్యోగులు పూలమాలలు, సాలువాలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సత్యనారాయణ మాట్లాడుతూ తనను ఏకగ్రీవంగా ఎన్నుకున్న ఉద్యోగులు, కార్మికులందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఉద్యోగులకు సంబంధించిన ఎన్నో సమస్యలున్నాయని వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని చెప్పారు. ఉద్యోగుల సంక్షేమమే నా ప్రథమ ప్రాధాన్యత అని స్పష్టం



చేశారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చొరవ చూపాలన్నారు. ఏపీఎన్జీజీజిఓ సంఘం ప్రతిష్టను మరింత బలోపేతం చేస్తామన్నారు.

# అంగరంగ వైభవంగా ముగిసిన కోటి దీపోత్సవ కార్యక్రమం

**బద్వేల్ నవంబర్ 15 (ప్రజా జ్యోతి న్యూస్)** బద్వేల్ నియోజకవర్గం గోపవరం మండల పరిధిలోని వల్లెరవారి పల్లె గ్రామములో వెలసిన స్వయంభు లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం నందు వేకువ జాము నుంచి ప్రత్యేక పూజ, అభిషేకం కార్యక్రమం నిర్వహించడం జరిగినది తదుపరి మధ్యాహ్నం అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహించారు అన్న ప్రసాద కైంకర్యం నిర్వహించిన వారు బద్వేల్ పట్టణముకు చెందిన పాపుదీప్పు చెంచి రెడ్డి ధర్మపత్ని సుజాత గార్లు తదుపరి ఆలయం లో కోటి దీపోత్సవం కార్యక్రమం నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమం లో జిల్లా నలు మూలల నుండి వేలాది మంది భక్తులు పాల్గొని ఈశ్వరి ని రుద్రాభిషేకం పూజ కార్యక్రమం తిలకించి ఆలయ నిర్వాహకులు ఏర్పాటు చేసిన దీప సామాగ్రిని భక్తులు భక్తి శ్రద్దలతో వెలిగించారు, వచ్చిన భక్తులు మాట్లాడుతూ స్వామి ఆలయం దగ్గర ప్రతి సంవత్సరం మేము కోటి దీపోత్సవంలో పాల్గొంటున్నామని ఏర్పాట్లు ఆలయ నిర్వహకులు చాలా బాగా చేస్తూ ఉంటారని కమర్షియల్( డబ్బు కు ప్రాధన్యత) లేకుండ అందరిని ఒకే విధముగా చూస్తూ ఉంటారు అని ఈ కోటి దీపోత్సవం లో మేము పాల్గొనడం మా పూర్వజన్మ సుకృత పలముగా భావిస్తున్నామని తెలిపారు,వేద పండితులు మాట్లాడుతూ కార్తీక మాసం లో శివ కేశవలను పూజిస్తే ఎనో జన్మల పుణ్యం కలుగుతుంది అని అలాగే ఇలా ఈవిధముగా



దీపోత్సవ కార్యక్రమం నిర్వహించడం వలన సాక్షాత్ ఆ భగవంతుని మనము ఆ ద్వీపము ద్వారా స్వామి వారిని ప్రత్యక్షంగా చూడవచ్చు అని అలాగే దీపోత్సవం కార్యక్రమంలో పాల్గొనడం వలన మనకి ఉన్న ఆర్థిక బాధలు అష్ట కష్టాలు తొలగి ఎనో ప్రయోజనాలు కలిగి ఆ శివ కేశవల స్వాముల సంపూర్ణ ఆశీర్వచనం కలుగుతుందని అని తెలిపారు. కోటి దీపోత్సవ కైంకర్యం కు సహకరించిన వారు విజయ స్టోర్ అధినేత సముద్రాల విజయ్ కుమార్ ధర్మపత్ని అమృతవల్లి అలాగే అల్పాహారం కోలాటం కైంకర్యం నిర్వహించినవారు రామానబోయిన సూర్యుడు ధర్మపత్ని మునెమ్మ మరియు సౌండ్ సిస్టమ్ హరి ధర్మపత్ని వెన్నెల దీపోత్సవం కార్యక్రమం లో అలంకరణ కైంకర్యం నిర్వహించినవారు తిరుమల సప్లయర్స్ అధినేత కొండా వెంకటరమణారెడ్డి ధర్మపత్ని సిద్దేశ్వరి ఈ కార్యక్రమంలో పలువురు జిల్లా నలుమూలల నుండి పలువురు ప్రముఖులు గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.



## గవర్నర్ రానున్న నిమిత్తం బందోబస్తు సిద్ధం

**ఎస్పీ ఉమామహేశ్వర్ ప్రత్యక్ష పరిశీలన**




**బాపట్ల నవంబర్ 15 (ప్రజాజ్యోతి జిల్లా ప్రతినిధి)**బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు కుమారుని వివాహ రిసెప్షన్‌కు రాష్ట్ర గవర్నర్ జస్టిస్ ఎస్. అబ్దుల్ నజీర్ హాజరుకానుండటంతో, జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ ఐపీఎస్ శనివారం కాన్వాయ్ ట్రయల్ నిర్వహించి, భద్రతా ఏర్పాట్లపై సమీక్ష చేపట్టారు. గవర్నర్ రూట్ మ్యాప్, రిసెప్షన్ వేదిక భద్రత, పార్కింగ్ ప్రదేశాలు, బస ఏర్పాట్లను పరిశీలించిన ఎస్పీ, సందర్శకుల తనిఖీలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పోలీసు, రెవెన్యూ, మున్సిపల్ శాఖల సమన్వయంతో పర్యటన కోసం కట్టుదిట్టమైన భద్రతా చర్యలు అమలులోకి తెచ్చామని ఎస్పీ తెలిపారు. ఈ పరిశీలనలో ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు, డీఎస్పీ జి. రామాంజనేయులు, ఆర్డీవో గ్లోరియా, ఇన్‌స్పెక్టర్ నారాయణ, ఆర్ఐ మౌలుద్దీన్, రూరల్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## మర్చిపోయిన బ్యాగ్ ప్రయాణికుడికి అప్పగింత



**ఆమదాలవలస ,ప్రజా జ్యోతి న్యూస్:** ఆమదాలవలస నుండి గురుగుబెల్లి పృథ్వి రాజ్ అనే ప్రయాణికుడు తన పనులు ముగించుకుని విజయవాడ తిరిగి వెళ్ళిపోతున్న క్రమంలో రాయపాడు వద్ద నగదు తో కూడిన తన బ్యాగ్ ను మర్చిపోయాడు. వివరాల్లోకి వెళ్తే పృధ్వీ రాజు తన వ్యక్తిగత పనులను ఆమదాలవలస లో ముగించుకుని మధ్యాహ్నం భోజనం కొరకు రాయపాడు వద్ద గల దాబా లో భోజనం చేశారు. అనంతరం బస్సు లో వెళుతున్న క్రమంలో భోగాపురం చేరుకునే సరికి నగదు తో కూడిన తన బ్యాగ్ ను మర్చిపోయినట్లు గుర్తించాడు. దీంతో వెంటనే 112 ద్వారా తన బ్యాగ్ పోయిన విషయాన్ని వివరించి పిర్యాదు చేశారు. తక్షణమే స్పందించిన ఆమదాలవలస ఎస్. ఐ బాలరాజు,సిబ్బంది బ్యాగ్ పోయిన ప్రదేశానికి చేరుకుని పరిశీలించి రూ. 1,70,800 లతో కూడిన బ్యాగ్ ను కనిపెట్టి బాధితునికి అందజేశారు.

## వివాహ వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్ రెడ్డి



**రామాపురం నవంబర్ 15 ప్రజా జ్యోతి** రామాపురం మండలం నల్లగుట్ట పల్లి గ్రామం కొత్తపల్లికి చెందిన అమరావతి వెంకటరమణ కుమారుడు వెంకట నరేంద్ర నాగ దీపిక వారికి వివాహ శుభాకాంక్షలు తెలియజేసిన మోహన్ రెడ్డి గారు ఈ కార్యక్రమంలో మాజీ సింగల్ బెండ్ అధ్యక్షుడు అయోధ్య పురం పెద్దిరెడ్డి వైఎస్ఆర్సిపి రాష్ట్ర యువజన విభాగం జనరల్ సెక్రెటరీ సూరం వెంకటసుబ్బారెడ్డి అయోధ్య పురం పవన్ కుమార్ చంద్రయ్య రెడ్డి ఓబులేసు ధ్రువ కుమార్ రెడ్డి వెంకటరమణ దువ్వూర్ ఆంజనేయులు తదితరులు ఉన్నారు

## త్రినాథ త్రివటి ధర్మక్షేత్రం వద్ద నెలకొన్న కార్తీకమాస శోభ

**– త్రిమూర్తులకు ప్రత్యేక పూజలు – భజన బృందాలతో కదురమ్యంగా దైవ ,భజన కీర్తనలు**


**– వైభవంగా 24 గంటల పాటు మహా యాగాహం**

**– అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు – నేడు బాణం గ్రామస్తులచే భారీ ఎత్తున అన్న సమారాధన కార్యక్రమం– భక్తులు పాల్గొని స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించాలి**

**– పిలుపునిచ్చిన త్రినాథ త్రివటి ధర్మక్షేత్రం జ్యోతి స్వామి**

**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్:**400 సంవత్సరాల ఏళ్ల చరిత్ర కలిగి స్వయంభుగా వెలసియున్న మూడు మర్రి వృక్షాలు కొలువుదీరిన క్షేత్రం త్రినాథ త్రివటి ధర్మక్షేత్రం వద్ద కార్తీకమాసం సందర్భంగా ఆధ్యాత్మికత సంతరించుకుంది. శనివారం నాడు సర్వ ఏకాదశి సందర్భంగా సుమారు పది ,పదిహేను గ్రామాల నుండి భజన బృందాలు పాల్గొని దైవ కీర్తనలు , భజన కీర్తనలను భక్తి శ్రద్ధలతో కదురమ్యంగా ఆలపించారు. వీటితోపాటు 24 గంటల పాటు మహా యాగాహం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా త్రినాథ త్రివటి క్షేత్రం జ్యోతి స్వామి మాట్లాడుతూ అత్యంత పవిత్రమైన కార్తీకమాసం సందర్భంగా నాలుగు ఆదివారాలు పాటు ఘనంగా త్రినాథ మేళాలు నిర్వహించడంచడం జరిగిందన్నారు. దర్శనార్థం వచ్చిన భక్తులకు కూడా ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఆలయ కమిటీ సభ్యులు అన్ని ఏర్పాట్లు చేశారు. వివిధ గ్రామాలకు చెందిన గ్రామ పెద్దలు ,గ్రామస్తులు తమ సహకారంగా నాలుగు వారాలు పాటు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. నాల్గవ ఆదివారం అనగా నేడు ద్వాదశి సందర్భంగా బాణం గ్రామ ప్రజలచే మహా అన్న సమారాధన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకుని ,ప్రసాదాన్ని స్వీకరించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాజీ సర్పంచ్ పెద్దింటి రవిబాబు మాట్లాడుతూ ప్రతీ ఏటా త్రినాథ త్రివటి ధర్మక్షేత్రం వద్ద కార్తీకమాసం లో అత్యంత వైభవంగా పూజాది కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రతీ ఒక్కరూ తమ వంతు సహకారం అందించి క్షేత్రం అభివృద్ధికి కృషి చేయాలన్నారు.

## పొలికి వారి నూతన గృహప్రవేశానికి హాజరైన గుంతకల్లు నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త వాసగిరి మణికంఠ



**గుంతకల్లు నవంబర్ 15 (ప్రజా జ్యోతి):** పట్టణానికి చెందిన తెలుగు యువత అధ్యక్షులు బోయ పోలికి రమణ ఆత్మీయ ఆహ్వానం మేరకు వారి నూతన గృహ ప్రవేశానికి అతిథిగా హాజరైన గుంతకల్లు నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త వాసగిరి మణికంఠ అనంతరం జనసేన పార్టీ మూల సిద్ధాంతాల్లో ఒకటైన పర్యావరణాన్ని పరిరక్షించే అభివృద్ధి ప్రస్థానం లో భాగంగా మొక్కను బహుకరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ శుభకార్యం లో జనసేన పార్టీ సీనియర్ నాయకులు సుంకర నాగరాజు, సుబ్బయ్య,ధోనిముక్కల విజయ్, అమర్,అనిల్ కుమార్,తేజ తదితరులు పాల్గొన్నారు.

## గోవిందరాజు గారి హృదయపూర్వక అభినందనలు

**గుడిబండ, (ప్రజా జ్యోతి న్యూస్) నవంబర్ 15** మాల మహానాడు మడకశిర నియోజకవర్గ అధ్యక్షుడు పాండురంగమూర్తి గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ, గుడిబండ మండల కార్యదర్శి గోవిందరాజు గారు హృదయపూర్వకంగా అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ: ׀ “మన అధ్యక్షుడు పాండురంగమూర్తి గారు మాల సోదరుల కష్టసుఖాలను పంచుకుంటూ, ప్రత్యక్షంగా అన్ని విధాలుగా తోడుగా ఉంటూ, వారిని ముందుకు నడిపించే నాయకుడిగా నిలుస్తున్నారు. ఆయన సేవా తపస్సు, నిబద్ధత మాకు ఆదర్శం. ఆయన ఆరోగ్యంగా, శతాయుష్షుతో ఉండాలని దేవుని ప్రార్థిస్తున్నాను.”ఈ సందర్భంగా మాల మహానాడు కార్యకర్తలు, అభిమానులు, స్థానిక నాయకులు పెద్ద సంఖ్యలో హాజరై, పాండురంగమూర్తి గారికి పుష్పగుచ్ఛాలు అందించి, శుభాకాంక్షలు తెలిపారు. సంఘటితంగా మాల సంఘం అభివృద్ధికి ఆయన చేస్తున్న కృషిని కొనియాడుతూ, “ఇలాంటి నాయకత్వం మాల సమాజానికి ఆశాజ్యోతి” అని పలువురు పేర్కొన్నారు.

## పొందూరు పైడితల్లి అమ్మవారిని దర్శించుకున్న

**– జిల్లా ఎస్సీ , ఎస్టీ స్పెషల్ కోర్టు ఏ.డి. జె ఎస్.ఎం ఫణి కుమార్ , జూనియర్ సివిల్ కోర్టు జడ్జి బి జ్యోత్స్న**

**– ఘనంగా స్వాగతం పలికిన ఆలయ కమిటీ సభ్యులు**

**– వేద మంత్రోర్చనలతో అమ్మవారికి ప్రత్యేక పూజలు**



**పొందూరు , ప్రజా జ్యోతి న్యూస్ :** పిలిస్తే పలికే తల్లి ,ఉత్తరాంధ్ర ప్రజల ఆరాధ్య దైవం అయినటువంటి శ్రీ పొందూరు పైడితల్లి అమ్మవారిని జిల్లా ఎస్సీ , ఎస్టీ స్పెషల్ కోర్టు ఏ.డి. జె ఎస్.ఎం ఫణి కుమార్, ,పొందూరు జూనియర్ సివిల్ కోర్టు జడ్జి బి జ్యోత్స్న శనివారం నాడు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా పైడితల్లి ఆలయ కమిటీ సభ్యులు వారికి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం పురోహితులు కూనపులి రామకృష్ణ శర్మ వేదమంత్రోర్చనల మధ్య అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ రేగిడి లక్ష్మీ, పైడితల్లి అమ్మవారి ఆలయ కమిటీ చైర్మన్ అనకాపల్లి శివ కుమార్ , ఆలయ కమిటీ సభ్యులు కోరుకొండ విజయ్ కుమార్,మొగదాల రమణ రావు సంయుక్తంగా పైడితల్లి అమ్మవారి ప్రతిమ గల మేమెంటోను వారికి అందజేశారు.

## వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఘనంగా ఏకాదశి పూజలు



**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్:** ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని పొందూరు మండల కేంద్రంలో పాతబస్టాండ్ సమీపంలో వెలసియున్న శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఏకాదశి పూజలు ఘనంగా జరిగాయి. ఆలయ ప్రధాన అర్చకులు పొందూరు శ్రీనివాసా ఆచార్యులు స్వామివారికి వేద మంత్రాలతో ప్రత్యేక పూజలు,మంగళహారతులు నిర్వహించారు. భక్తుల తాకిడితో ఆలయ ప్రాంగణం కిటకిటలాడింది. గోవిందా గోవిందా అంటూ గోవిందుని నామస్మరణతో ఆలయ ప్రాంగణం మారు మ్రోగింది . భక్తులు అధిక సంఖ్యలో ఆలయ ప్రాంగణం చేరుకుని స్వామివారిని దర్శించుకుని ,తీర్థప్రసాదాలను స్వీకరించారు.

## ఈరోజు బాపట్లలో గవర్నర్ పర్యటన



**బాపట్ల నవంబర్ 15 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ ఆదివారం బాపట్ల జిల్లాకు విచ్చేయనున్న నేపథ్యంలో కలెక్టర్ డా. వి. వినోద్ కుమార్ సమన్వయ సమావేశం నిర్వహించారు. అధికారులు సంబంధిత ఏర్పాట్లపై సూచనలు అందుకున్నారు. గవర్నర్ ఉదయం రాజ్ భవన్ నుంచి బయలుదేరి 11.45కి సూర్యలంక బీచ్‌కి చేరుకుంటారు. అక్కడ విశ్రాంతి అనంతరం రాత్రి 7.55 గంటలకు తిరుగు ప్రయాణం ప్రారంభించి 10 గంటలకు రాజ్ భవన్ చేరుకుంటారు. పర్యటన ఇన్‌చార్జిగా జేఎస్సీ భావన వ్యవహరిస్తారు. సెక్యూరిటీ, వాహనాలు, మెడికల్ టీమ్, శానిటేషన్, విద్యుత్ వంటి అన్ని అంశాలపై అధికారులు సన్నాహక చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు.

# ఆర్టీసీ బస్టాండ్ అభివృద్ధి చేస్తాం

: డిపో మేనేజర్ నిరంజన్


**గోపవరం నవంబర్ 15 (ప్రజా జ్యోతి న్యూస్)** పోరుమామిళ్ల ఆర్టీసీ బస్టాండ్ లో త్వరలో అభివృద్ధి పనులు మొదలు పెడుతున్నామని బద్వేలు ఆర్టీసీ డిపోమేనేజర్ నిరంజన్ తెలిపారు. శనివారం పోరుమామిళ్లఆర్టీసీబస్టాండ్ ను పరిశీలించారు. ఈసందర్భం గా ఆయన మీడియా సమావేశం లో మాట్లాడుతూ పోరుమామిళ్ల ఆర్టీసీ బస్టాండ్ కు ప్రతిరోజు దాదాపు ఐద వేలమంది ప్రయాణికులు వస్తున్నారని, వందకు పైగా సర్వీసులు తిరుగు తున్నాయన్నారు. దీంతో ఇక్కడ ప్రయాణిస్తున్న వారికి మూత్ర విసర్జనకు ,మరుగుదొడ్లులేక ఇబ్బందులు పడుతున్న విషయమై నా దృష్టికి వచ్చిందన్నారు. ప్రయాణికుల ఇబ్బందులు, సమస్యలు దృష్టిలో ఉంచుకుని మొదట మూత్రశాలపనులు ప్రారంభిస్తామన్నారు.ఆర్టీసీ బస్టాండ్లోఆర్టీసీ బస్సులు తప్ప బయట వాహనాలు నిలపరాదని, నిలిపితే వారి వాహనాలటైర్లలో గాలితీసి వెయ్యి రూపాయలు జరిమాన విధిస్తామని .గొడవగాని చేస్తే కేసులుపెట్టి జైలుకు పంపుతామన్నారు. ప్రతి సర్వీసు సమాచారం కంట్రోలర్ మైక్ ద్వారా చెబుతారని, నోటీసు బోర్డు ఏర్పాటు చేయిస్తామన్నారు.ఆర్టీసీబస్టాండ్ లోకి బయట ఆటోలు రానీయకుండా ఆపాలని,వచ్చి న వారిపై కేసులు పెట్టాలని సూచించారు. పోలీసుల సహకారంతో సిసి కెమెరాలు ఏర్పాటు చేయిస్తామన్నారు. చుట్టూ పరిశు భ్రంగాఉంచాలనికోరారు.శబరిమల కు బస్సులు బద్వేలు డిపోపరిధిలో ఇప్పటివరకు శబరిమల కు బస్సులు నడపలేదని, ఇప్పుడు శబరిమలకు నడుపుతున్నామని, అయ్యప్ప స్వామి మాల ధరించిన స్వాములు ఆర్టీసీ బస్సు లు వినియోగించు కోవాలని కోరారు. కిలోమీటర్ కు 57రూపాయలతో ఒక్క రోజుకు వెయ్యి రూపాయలు అవు తుందన్నారు.36సీట్లు,ఉచితం గా మరో అదనంగా 7సీట్లు ఇస్తామన్నారు. ప్రయివేటు బస్సులు ఆశ్రయించి ప్రమాదాలు తెచ్చుకోవద్దని,సురక్షి తంగా ప్రయాణాన్ని అందించే ఆర్టీసీ బస్సులో ప్రయాణించాలన్నారు .అరుణాచలం,శ్రీహరికోట కు ప్రత్యేక సర్వీసులు నడు పుతున్నామన్నారు. ప్రతి ఆదివారం సీతారాంపురందగ్గరలోనినారాయణస్వామిమఠంకు , బస్సులు నడుతామన్నారు. ఇక్కడ మరో 5 మరుగుదొడ్లు నిర్మాణం చేసి 24 గంట లు సేవలు అందించేలా చూస్తామన్నారు.దాతలు ముందుకు రావాలి బద్వేలు డిపో పరిధిలోని బస్టాండ్ లో దాతల సహాయంతో మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటుచేశా మని,పోరుమామిళ్ల లో కూడా దాత లు ముందుకు రావాలని కోరారు. పోరుమామిళ్ల కంట్రోలర్ ఆర్టీసీ బస్టాండ్ లో జమల్ భాష తప్పమరెవ్వరూ లేరని డిపోమేనేజర్ తెలిపారు. బద్వేలు, మైదుకూరు డిపోల బస్సు లను కంట్రోల్ చేసే బాధ్యత జమాల్ భాషకు తప్పనాగరాజుకుఎలాంటిహక్కు లు లేవన్నారు.నాగరాజు కు బస్టాండ్ కు రావద్దని చెప్పేందుకు పిలిచినా రాలేదన్నారు.ఒకవేళ నాగరాజు వస్తే కేసులు పెడ తామని చెప్పారు.ఆర్టీసీ బస్టాండ్ లో అతిక్ర మించిన షాపులకు జరిమాన.పోరుమామిళ్ల ఆర్టీసీ బస్టాండు లో ఏర్పాటు చేసిన షాపులకు ఇచ్చిన లైసెన్సుల మేరకు పెట్టుకోకుండా నిబంధనలుఅతిక్రమించి పెట్టిన షాపుల కు జరిమానాలువిధించారు.వ్యవసాయ పనిముట్ల కోసం పెట్టిన షాపు లో పండ్ల దుకాణలు నడుతున్నారని స్థానికులు చేసిన పిర్యాదు పై ఆయన ఐదు వేల రూపాయలు జరి మానాలు విధిం చారు.ఇంకా పలు షాపులకు జరిమానాలు విధించారు. ఈకార్యక్రమంలో డిఏం.ఇ.శ్రీనివాస వర్మ,కంట్రోలర్ జమాల్ భాష తదిత రులు పాల్గొన్నారు.





# కొనుగోలు కేంద్రాల ద్వారా దళారీ వ్యవస్థకు అడ్డుకట్ట








- రైతులకు గిట్టుబాటు ధర కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం
- పొందూరు మండలానికి సంబంధించి 12 రైతు కొనుగోలు కేంద్రాల ఏర్పాటు
- మట్టిమిత్రులు ఎఫ్.పి.ఓ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవ కార్యక్రమం
- ముఖ్య అతిథిగా పాల్గొని ,ప్రారంభించిన ఎమ్మెల్యే , రాష్ట్ర పి.యూ.సి చైర్మెన్ కూన రవికుమార్

**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్ :** కొనుగోలు కేంద్రాల ద్వారా దళారీ వ్యవస్థకు అడ్డుకట్ట వేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఆమదాలవలస నియోజకవర్గం ఎమ్మెల్యే , రాష్ట్ర పి.యూ.సి చైర్మెన్ కూన రవికుమార్ అన్నారు. పొందూరు మండల కేంద్రంలో రెవెన్యూ , సహకార సంఘం , వ్యవసాయ శాఖ సంయుక్తంగా పొందూరు రైతు సేవా కేంద్రం 1 పరిధిలో మట్టిమిత్రులు ఎఫ్.పి. ఓ ఆధ్వర్యంలో శనివారం నాడు ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు సరైన గిట్టుబాటు ధర కల్పించి దళారీ వ్యవస్థను నిర్మూలించే దిశగా కూటమి ప్రభుత్వం చర్యలు చేపడుతుందని పేర్కొన్నారు. ఆరుగాలం శ్రమించి కష్టపడి పండించిన పంటలకు సరైన గిట్టుబాటు ధర లేక దళారీల దోపిడీకి గురి అవుతున్న రైతులను ఆదుకునేందుకు కూటమి ప్రభుత్వం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు శ్రీకారం చుట్టిందన్నారు. కొనుగోలు కేంద్రాల ద్వారా రైతులకు ఎంతో మేలు చేకూరుతుందని , రైతులు తాము పండించిన పంటలను కొనుగోలు కేంద్రాల్లో విక్రయించాలని సూచించారు. మధ్యవర్తుల ప్రమేయం లేకుండా సులభంగా రైతులు తమ పంటలను అమ్ముకోవడానికి కొనుగోలుకేంద్రాలు దోహదపడతాయన్నారు.పొందూరు మండలానికి సంబంధించి పి. ఏ .సి.ఎస్,మట్టిమిత్రులు ఎఫ్.పి.ఓ , సిక్కోలు ఎఫ్.పి.ఓ లతో మొత్తం 12 రైతు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కొనుగోలు కేంద్రాల ద్వారా సుమారు 9 వేల టన్నుల ధ్యానం సేకరించడమే లక్ష్యమని ఏ.ఓ ఎం శ్రీనివాస బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు చిగిలపల్లి రామ్మోహన్ , జిల్లా కార్యదర్శి సీపాన శ్రీరంగ నాయకులు,జిల్లా టి. ఎన్.టి.యు.సి అధ్యక్షులు గాడు నారాయణ రావు ,జిల్లా తెలుగు యువత ప్రధాన కార్యదర్శి బలగ శంకర భాస్కర రావు,, పి. ఏ.సి.ఎస్ చైర్మెన్ వండాన మురళీ, ఏ.ఎం.సి మాజీ ఛైర్మెన్ అన్నెపు రాము , పట్టణ పార్టీ అధ్యక్షులు అనకాపల్లి చిన రంగ, ఉపాధ్యక్షులు బాడాన శేషగిరి, తహసీల్దార్ వెంకటేష్ రామానుజుల, ఎంపిడిఓ వాసుదేవ రావు, పి. ఏ.సి.ఎస్ సి.ఈ. ఓ వై పాపినాయుడు , ఏ. ఓ శ్రీనివాస రావు , జనక చక్రవర్తి, పి. ఏ.సి.ఎస్ డైరెక్టర్ రమణ , ఈ. ఓ మోహన్ బాబు, డిప్యూటీ ఎంపిడిఓ పొందూరు సింహాచలం, , టిడిపి నాయకులు అనకాపల్లి శ్రీనివాస రావు , మట్టిమిత్రులు ఎఫ్ .పి. ఓ చీఫ్ ప్రమోటర్ అనకాపల్లి లోకేష్ ( చిన్న ),లోలుగు కామరాజు , రెవెన్యూ ,వ్యవసాయ శాఖ అధికారులు,పి. ఎ .సి.ఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

# కో-ఆపరేటివ్ స్టోర్లో గందరగోళం

లక్షల కొద్ది నగదును దోచుకుంటున్న సిబ్బంది

**గుంతకల్లు నవంబర్ 11 (ప్రజా జ్యోతి):** స్థానిక రైల్వే డివిజన్ కార్యాలయం సమీపంలో రైల్వే సిబ్బంది కోసం ఏర్పాటుచేసిన కో ఆపరేటివ్ గ్యాస్ సిలిండర్ కంపెనీ కేంద్రంలో ఇద్దరు సిబ్బంది నిర్వాకంతో లక్షల మాయమైన విషయం ఆలస్యంగా వెలుగు చూసింది. కొందరు సిబ్బంది తెలిపిన విశ్వాసనీయ సమాచారం మేరకు గత ఆరు నెలల క్రితం స్టోర్ ఇన్చార్జిగా చార్జి తీసుకున్న అధికారి ఆ కార్యాలయ అకౌంటెంట్ కుమ్మక్కై దాదాపు పది లక్షల వరకు కాజేసినట్లు ఆరోపణలు గుప్పుమంటున్నాయి. వివరాల్లోకి వెళితే ఈ స్టోర్ నందు ప్రతి నెల7నుడి 8లారీలు సిలిండర్లు వినియోగదారులకు పంపిణీ చేయబడుతుంది. ఈ విధంగా రైల్వేకు ప్రతినెల నాలుగు నుండి ఐదు లక్షల వరకు ఆదాయం లభిస్తుంది. సదరూ స్టోర్ ఖాతాలో ప్రతిరోజు 1,40,000 నుండి 1,70,000 వరకు జమ అయింది .జూన్ నెల నుండి ఖాతాలో జమ చేయాల్సిన నగదు లో భారీ మార్పులు వచ్చినట్లు పలువురు ఉద్యోగులు అభిప్రాయం వ్యక్తం చేశారు. ప్రతి నెల దాదాపు 23 లక్షల 50 వేలు నెలకు ఈ స్టోర్ ఖాతాలో జమ అయ్యేదని ఈ అధికారి విధులు చేపట్టిన నాటినండి కేవలం 21.5 లక్షలు మాత్రమే జమ చేయడం ద్వారా సదరు సిబ్బంది అనుమానాలను బలపరుస్తు న్నాయి. జూన్ నెల నుండి ఇప్పటివరకు 10 లక్షల వరకు అవకతవక్లుగా జరిగినట్టుగా స్పష్టము ఔతుంది.అవుట్ స్టాండ్ బ్యాలెన్స్ 30 లక్షలు ఉండవలసింది. కానీ ఈ అధికారి విధులు చేపట్టిన తర్వాత 16 లక్షలు ఉండడం వీరి అనుమానాలకు మరింత గీటురాయి గా ఉంది .మరని విషయాలు పరిశీలిస్తే విధి నిర్వహణలో తప్ప తాగి రావడం, హాజరు కాకపోయినా జీతాలు తీసుకోవడం ఈ కార్యాలయంలో పరిపాటిగా మారింది. అంతేకాదురైల్వే గ్రౌండ్ నందు ఏర్పాటు చేసిన క్రాకర్స్ స్టోర్లకు సేకరించిన లక్షల రూపాయల్లో కూడా ఈ ఉద్యోగి కా చేసినట్లు కూడా సమాచారం. ఇంత జరిగినా సంబంధిత అధికారులు కానీ, ఉన్నత అధికారులు కానీ పర్యవేక్షణ లేని కారణంగా ఈ పెద్ద మొత్తంలో అవినీతి జరుగుతుందని వినియోగదా రులు కూడా ఆరోపించారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు నిద్ర మేల్కోవా ల్సిన అవసరం ఎంతైనా ఉందని వారు కోరుకుంటు న్నారు.



## పల్లె నిద్ర తో ప్రజలకు మరింత చేరువగా పోలీసులు

**జిల్లా ఎస్.పి షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్ ఆదేశాల మేరకు పోలీసు అధికారుల పల్లె నిద్ర**
**– ఖాజీపేట పి.ఎస్ పరిధిలోని దుంపలగట్టు గ్రామంలో 'పల్లె నిద్ర' కార్యక్రమంలో పాల్గొన్న సి.ఐ వంశీధర్, సిబ్బంది**

**నవంబర్ 15 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** ఖాజీపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని దుంపలగట్టు గ్రామంలో ఖాజీపేట పి.ఎస్ సి.ఐ వంశీధర్ ఆధ్వర్యంలో శనివారం రాత్రి 'పల్లె నిద్ర' కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామస్తులతో సమావేశం నిర్వహించి. వివిధ చట్టాలపై అవగాహన కల్పించారు. ఇటీవల కాలంలో చాలామంది వ్యక్తులు సైబర్ మోసాలకు గురవుతున్నారని, నేరాలు జరుగుతున్న తీరును ప్రజలకు వివరించి, అప్రమత్తంగా ఉండాలని కోరారు. అమాయక ప్రజలను లక్ష్యంగా చేసుకొని కొంతమంది సైబరు నేరగాళ్ళు వాట్సాప్ కాల్స్ చేసి తమను డిజిటల్ అరెస్టు చేస్తున్నామని, ఇంటి నుండి బయటకు వెళ్ళవద్దని, మాదక ద్రవ్యాల కేసులో ఇరుక్కున్నారని, ఆధార్ కార్డును దుర్వినియోగం చేసారని, మీ పిల్లలపై డ్రగ్స్ కేసు నమోదయ్యిందని, సిబిఐ లేదా ఎన్ఫోర్స్మెంట్ లేదా సిఐడి లేదా కోర్టు నుండి అధికారులుగా పరిచయం చేసుకొని, బెదిరింపులకు పాల్పడుతుంటారని, చివరకు సహాయం చేస్తున్నట్లుగా నమ్మబలికి, అమాయకుల నుండి డబ్బులను కొల్లగొడుతున్నారన్నారు. ఇటువంటి నేరగాళ్ళు చెప్పే మాయమాటలు నమ్మవద్దని, ఎవరైనా ఈ తరహాలో ఫోన్ కాల్ వస్తే సమాచారాన్ని డయల్ 112 లేదా 1930కు అందించాలన్నారు. పిల్లలను బాగా చదివించుకోవాలని, ఉత్తమ మార్గంలో నడిపి, ఉన్నత స్థానాలకు చేరుకొనే విధంగా చూడాలన్నారు. చదువుకొనే సమయంలో మద్యం, డ్రగ్స్, గంజాయి వంటి చెడు వ్యసనాలకు అలవాటుపడకుండా ఒక కంట కనిపెట్టాలన్నారు. చట్టవ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలన్నారు. చిన్నచిన్న విషయాలకు ఆవేశాలకు లోనుకాకుండా సమస్యలు పరిష్కరించుకోవాలన్నారు. సమస్యలుంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో గ్రామస్తులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## పాఠశాలకు ప్రింటర్ వితరణ




**నవంబర్ 15 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** చిలమకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు రాష్ట్ర భాషోపాధ్యాయ సంస్థ మహిళా కార్యదర్శి కాశి సుధారాణి ఉపాధ్యాయ సంఘాల సమన్వయ వేదిక రాష్ట్ర గౌరవాధ్యక్షులు ఒంటేరు శ్రీనివాసుల రెడ్డి చేతుల మీదుగా రూ.15 వేలు విలువ చేసే ప్రింటర్ కానుకగా ఇచ్చారు.ఈ సందర్భంగా ఒంటేరు శ్రీనివాసుల రెడ్డి మాట్లాడుతూ సుధారాణి ఏ పాఠశాలలో పనిచేసినా ఆ పాఠశాలకు ఏదో రూపంలో ఆర్థికంగా తోడ్పాటునందించడం సంతోషించదగిన విషయమన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి శివ ప్రసాద్, ప్రధానో పాధ్యాయులు పద్మనాభం పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వైభవంగా భావనారాయణ స్వామి బిందెసేవ



**నవంబర్ 15 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** పద్మశాలీయుల కుల దైవం భావనారాయణ స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా రెండవ రోజు భద్రావతి దేవి సమేత శ్రీ భావనారాయణ స్వామి వారి బిందెసేవ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం స్థానిక శ్రీరామనగర్, రామేశ్వరం లో వున్న శ్రీ భద్రావతి దేవి సమేత భావనాఋషి స్వామి వారి ఆలయంలో ఆలయ మూలవిరాట్టులకు విశేష గో క్షీర, పంచామృత అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాగా దీక్షాదారులైన స్వామి లతో ఆలయ అర్చకులు హోమాలు నిర్వహించారు. అనంతరం ఆలయాల నుండి చెన్నకేశవ స్వామి ఆలయం, అగస్తే శ్వరాలయానికి దీక్షాదారులైన స్వాములతో మేళ తాళాలు, జానపద నృత్యాల మధ్య చేరుకొని అక్కడ నుండి స్వామి, అమ్మవారి మూర్తులతో కూడిన బిందెసేవ మహోత్సవాన్ని తీసుకుని ఆలయ పుర వీధుల గుండా గ్రామోత్సవం గా తిరిగి ఆలయానికి వచ్చారు. సాయంత్రం ఆలయ సమీపంలో గ్రామోత్సవం నిర్వహించారు. కాగా నేడు లోకకళ్యాణార్థం స్వామి, అమ్మవారి కళ్యాణం నిర్వహించ నున్నారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## మహిళా సాధికారతకు సువర్ణావకాశం




**నవంబర్ 15 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** సంస్కృతి సేవా సమితి, వికసిత ఫౌండేషన్ వారి ఉమ్మడి సారధ్యంలో మహిళలకు దర్జీ (టైలరింగ్) అనుభవం కలిగిన వారికి పిఎఫ్, కార్మిక చట్టాలలోని సౌకర్యాలతో కూడిన ప్రత్యేక వేతనం ఇవ్వబడుతుందని సంస్కృతి సేవాసమితి కార్యదర్శి ఒంటేరు శ్రీనివాసుల రెడ్డి తెలిపారు. అనుభవం లేని వారికి నైపుణ్యాన్ని నేర్పించి మంచి వేతనం ఇవ్వబడుతుందని వివరించారు. పులివెందులలో నెలకొల్పబడుతున్న ఆదిత్యా బిర్లా గార్మెంట్స్ అనే ప్రముఖ ఈ సంస్థలో పనిచేయుటకు ఆసక్తి కలిగిన 7వ తరగతి చదివిన మహిళలెవరైనా అర్హులని, పులివెందుల వరకు ప్రతిరోజు ఉదయం బస్ సౌకర్యం, అక్కడే తక్కువ ధరలకు క్యాంటీన్, చిన్న పిల్లలు కలిగిన తల్లులకు పిల్లల కేర్ సెంటర్, ఫీడింగ్ సెంటర్ మొదలైన ప్రత్యేక సౌకర్యములు ఉంటాయని వివరించారు. 35 సంవత్సరాల లోపు వయసు గలిగిన మహిళలు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. వివరాలకు వికసిత ఫౌండేషన్ నిర్వాహకురాలు శూలం లక్ష్మి దేవి 6304716822 నెంబర్ ను సంప్రదించాలని కోరారు.

## జిల్లా వ్యాప్తంగా రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలు




**నవంబర్ 15 డ్రాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** కర్నూలు రేంజ్ డిఐజి డాక్టర్ కోయ ప్రవీణ్, ఐపీఎస్ ఆదేశాలతో, జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పీ.ఎస్ ఉత్తర్వుల మేరకు పోలీసు శాఖ ఆధ్వర్యంలో రోడ్డు భద్రతపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. జిల్లావ్యాప్తంగా వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో ఈ కార్యక్రమాలు జరిగాయి. పోలీస్ అధికారులు మాట్లాడుతూ, రోడ్డు భద్రతా నియమాలు పాటించడం ద్వారా ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని తెలిపారు. ఈ సందర్భంగా వాహనదారులకు పలు ముఖ్యమైన సూచనలు చేశారు. మైనర్ల డ్రైవింగ్ : మైనర్లకు వాహనాలు ఇవ్వవద్దని, అలా చేస్తే వారి తల్లిదండ్రులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. హెల్మెట్ తప్పనిసరి : ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, ఇది ప్రాణాలను కాపాడుతుందని వివరించారు. ఓవర్‌స్పీడ్, ఓవర్‌లోడ్ వద్దు : వేగంగా, అతిగా లోడ్ చేసి వాహనాలు నడపడం ప్రమాదకరమని, దీనివల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువగా ఉంటుందని తెలిపారు. డ్రంకెన్ డ్రైవ్ : మద్యం సేవించి వాహనాలు నడపడం అత్యంత ప్రమాదకరమని, డ్రంకెన్ డ్రైవ్‌పై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. రోడ్డు భద్రతపై ప్రజలకు పూర్తి అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమాలను నిర్వహించారు.ప్రతి ఒక్కరూ నిబంధనలు పాటించి సురక్షిత ప్రయాణాలు చేయాలని పోలీసులు కోరారు.

# డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలి.




**పోదూరు,నవంబర్ 15,ప్రజాజ్యోతి న్యూస్ (రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).**వేమవరంలో సరైన డ్రైనేజీ లు లేకపోవడంతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, తక్షణమే డ్రైనేజీ సమస్య పరిష్కరించాలని సిపిఎం మండల కార్యదర్శి పి మోహన్ రావు అన్నారు. సిపిఎం ఆధ్వర్యంలో డ్రైనేజీ సమస్య పరిష్కరించాలని కోరుతూ శనివారం సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టారు. అనంతరం పంచాయతీ కార్యదర్శి పి చంద్రశేఖర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఆచంట వేమవరం గ్రామంలో దీర్ఘకాలంగా డ్రైనేజీ సమస్య పట్టిపీడిస్తుందన్నారు. ఈ సమస్య ఏళ్ల తరబడి పరిష్కారం కాకపోవడంతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ముఖ్యంగా ప్రధాన రహదారి వెంబడి పశువుల ఆసుపత్రి సమీపంలోనూ సగం వరకు డ్రైనేజీ సౌకర్యం కల్పించి మధ్యలో అసంతృప్తిగా వదిలేశారని అన్నారు. దీంతో ఆ గ్రామస్తులు అనేక ఇబ్బందులు గురవుతున్నారని వాపోయారు. డ్రైనేజీల్లోని మురుగునీరు స్థానిక పంట కాలువలోకి కలిసిపోవడంతో నీరు కలుషితమై పంటలకు నష్టం వాటిల్లుతుందని అన్నారు. ప్రజా ప్రతినిధులు అధికారులు తక్షణమే స్పందించి అసంపూర్తిగా వదిలేసిన డ్రైనేజీని పూర్తి చేసి డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం శాఖ కార్యదర్శి గుత్తుల రంగారావు, నేతలు బండి రంగారావు, కొండేటి సత్యనారాయణ, గెద్దాడ త్రిమూర్తులు, రాపాక సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జనజాతీయ గౌరవ దివస్ వేడుకలు



**నెల్లూరు నవంబర్ 15 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి) :** నెల్లూరు జిల్లా బుచ్చిరెడ్డి పాలెం కృష్ణ చైతన్య కళాశాలలో నేడు జన్ జాతీయ గౌరవ దివస్ ను మేర యువ భారత్ ఆధ్వర్యంలో భగవాన్ బిర్సా ముందా జయంతిని పురస్కరించుకొని ఘనంగా నిర్వహించారు..ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా యువజన అధికారి ఆకుల మహేంద్ర రెడ్డి, కళాశాల ప్రిన్సిపల్ తో కలిసి భగవాన్ బిర్సా ముందా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.. అనంతరం జిల్లా యువజన అధికారి ఆకుల మహేంద్ర రెడ్డి మాట్లాడుతూ భగవాన్ బిర్సా ముందా భారత గిరిజన సమాజ చరిత్రలో స్వాతంత్ర్యోద్యమానికి ప్రాణం పోసిన మహానాయకుడు. చిన్న వయస్సులోనే బ్రిటీష్ దమనకాండకు, అన్యాయానికి, అణచివేతకు వ్యతిరేకంగా ప్రజల కోసం చేసిన పోరాటం అపూర్వమైనది. ఆయన ధైర్యం, నాయకత్వం, దేశభక్తి మన అందరికీ శాశ్వత ప్రేరణ. ఈ మహానాయకుడి జ్ఞాపకార్థం కేంద్ర ప్రభుత్వం జన్జాతీయ గౌరవ దివస్ ను ప్రకటించడం ఎంతో గొప్ప విషయం."అలాగే ఆయన విద్యార్థులు, యువతను ఉద్దేశించి మాట్లాడుతూ "నేటి యువత దేశ భవిష్యత్తు. మీరు బిర్సా ముందా చూపిన మార్గంలో నడుస్తూ న్యాయం, ధైర్యం, సమానత్వం వంటి విలువలను పాటించాలి. విద్యతో పాటు క్రీడలు, నాయకత్వం, సామాజిక సేవ, పర్యావరణ పరిరక్షణ, డ్రగ్-ఫ్రీ ఇండియా వంటి కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలి. మీలో ఉన్న శక్తి, ప్రతిభను సమాజ అభివృద్ధి కోసం ఉపయోగిస్తే దేశం మరింత ముందుకు సాగుతుంది."అంతకుమించి ఆయన పేర్కొంటూ "ప్రభుత్వం యువత అభివృద్ధి కోసం అనేక అవకాశాలు, స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమాలు, నేషనల్ మరియు స్టేట్ లెవల్ ప్రోగ్రాములు అందిస్తోంది. మేర యువ భారత్ వేదిక యువతకు నాయకత్వ నైపుణ్యాలు, సేవా భావం, జాతీయ విలువలను పెంపొందించేందుకు పనిచేస్తోంది. ప్రతి విద్యార్థి ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకుని తన భవిష్యత్తును నిర్మించుకోవాలి. భగవాన్ బిర్సా ముందా చూపిన ధార్మికత, ధైర్యం, సేవా భావం ప్రతి యువకునిలో ఉండాలని" అన్నారు. చివరిగా కార్యక్రమాన్ని విజయవంతం చేసిన కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపకులు, విద్యార్థులు మరియు మేర యువ భారత్ బృందాన్ని ఆయన అభినందించారు.కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపకులు, యువత, మేర యువ భారత్ సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా జనజాతీయ గౌరవ దివస్ వేడుకలు

**నవంబర్ 15 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి ):** నెల్లూరు జిల్లా బుచ్చిరెడ్డి పాలెం కృష్ణ చైతన్య కళాశాలలో నేడు జన్ జాతీయ గౌరవ దివస్ ను మేర యువ భారత్ ఆధ్వర్యంలో భగవాన్ బిర్సా ముందా జయంతిని పురస్కరించుకొని ఘనంగా నిర్వహించారు..ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా యువజన అధికారి ఆకుల మహేంద్ర రెడ్డి, కళాశాల ప్రిన్సిపల్ తో కలిసి భగవాన్ బిర్సా ముందా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.. అనంతరం జిల్లా యువజన అధికారి ఆకుల మహేంద్ర రెడ్డి మాట్లాడుతూ భగవాన్ బిర్సా ముందా భారత గిరిజన సమాజ చరిత్రలో స్వాతంత్ర్యోద్యమానికి ప్రాణం పోసిన మహానాయకుడు. చిన్న వయస్సులోనే బ్రిటీష్ దమనకాండకు, అన్యాయానికి, అణచివేతకు వ్యతిరేకంగా ప్రజల కోసం చేసిన పోరాటం అపూర్వమైనది. ఆయన ధైర్యం, నాయకత్వం, దేశభక్తి మన అందరికీ శాశ్వత ప్రేరణ. ఈ మహానాయకుడి జ్ఞాపకార్థం కేంద్ర ప్రభుత్వం జన్జాతీయ గౌరవ దివస్ ను ప్రకటించడం ఎంతో గొప్ప విషయం."అలాగే ఆయన విద్యార్థులు, యువతను ఉద్దేశించి మాట్లాడుతూ "నేటి యువత దేశ భవిష్యత్తు. మీరు బిర్సా ముందా చూపిన మార్గంలో నడుస్తూ న్యాయం, ధైర్యం, సమానత్వం వంటి విలువలను పాటించాలి. విద్యతో పాటు క్రీడలు, నాయకత్వం, సామాజిక సేవ, పర్యావరణ పరిరక్షణ, డ్రగ్-ఫ్రీ ఇండియా వంటి కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలి. మీలో ఉన్న శక్తి, ప్రతిభను సమాజ అభివృద్ధి కోసం ఉపయోగిస్తే దేశం మరింత ముందుకు సాగుతుంది."అంతకుమించి ఆయన పేర్కొంటూ "ప్రభుత్వం యువత అభివృద్ధి కోసం అనేక అవకాశాలు, స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమాలు, నేషనల్ మరియు స్టేట్ లెవల్ ప్రోగ్రాములు అందిస్తోంది. మేర యువ భారత్ వేదిక యువతకు నాయకత్వ నైపుణ్యాలు, సేవా భావం, జాతీయ విలువలను పెంపొందించేందుకు పనిచేస్తోంది. ప్రతి విద్యార్థి ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకుని తన భవిష్యత్తును నిర్మించుకోవాలి. భగవాన్ బిర్సా ముందా చూపిన ధార్మికత, ధైర్యం, సేవా భావం ప్రతి యువకునిలో ఉండాలని" అన్నారు. చివరిగా కార్యక్రమాన్ని విజయవంతం చేసిన కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపకులు, విద్యార్థులు మరియు మేర యువ భారత్ బృందాన్ని ఆయన అభినందించారు.కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపకులు, యువత, మేర యువ భారత్ సభ్యులు పాల్గొన్నారు.



# ఘనంగా బచ్పన్ ఉత్సవ్ వేడుకలు

**దువ్వూరు, నవంబర్ 15( ప్రజా జ్యోతి న్యూస్ )** చిల్డ్రన్స్ డే సందర్భంగా ఎస్బిఐ మరియూ నేచర్ స్వచ్ఛంద సంస్థ వెంకుపల్లె, పెద్ద జొన్నవరం ప్రాథమిక పాఠశాలలో వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లితండ్రులు, పాఠశాల సిబ్బంది మరియూ ఎస్బిఐ ఫౌండేషన్ వైద్యులు డా.కే ఆర్ ప్రభంజన్ బాలల హక్కుల ప్రాముఖ్యతపై మాట్లాడారు.ఈ శిబిరం ద్వారా పిల్లలు మరియు తల్లిదండ్రులకు ప్రాథమిక ఆరోగ్యంపై అవగాహన కల్పించడం జరిగింది.శిబిరంలో చేతులు సరిగా కడుక్కోవడం, సరైన హ్యాండ్వాషింగ్ పద్ధతి, ఇన్ఫెక్షన్ల నివారణ.దంత పరిశుభ్రత, సరైన బ్రషింగ్ విధానం, రోజుకు రెండు సార్లు బ్రష్ చేయడం, కావిటీల నివారణ.ప్రాథమిక ఆరోగ్య అవగాహన, పోషకాహారం, వ్యక్తిగత పరిశుభ్రత, సాధారణంగా వచ్చే పిల్లల వ్యాధుల గుర్తింపు మరియు నివారణ. పిల్లల హక్కుల అవగాహన : పిల్లల భద్రత, విద్య, ఆరోగ్యం, దుర్వినియోగం నుండి రక్షణ వంటి మౌలిక హక్కులపై అవగాహన, పిల్లల పోషకాహారం, భావోద్వేగ సహాయం, వృద్ధి పర్యవేక్షణ, సురక్షిత గృహ వాతావరణం, ఆరోగ్య సమస్యలను తొందరగా గుర్తించే విధానాలపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు... ఈ కార్యక్రమంలో ఎస్బిఐ ఫౌండేషన్ తరుపున కె.బాబు,డాక్టర్ కె.ఆర్.ప్రభంజన్,పెద్ద జొన్నవరం పంచాయతీ కార్యదర్శి జయ లక్ష్మమ్మ,ఫార్మసిస్ట్ ఎస్.మహేశ్వరి ,ల్యాబ్ టెక్నీషియన్ గౌస్ మొహిద్దిన్,స్టాఫ్ నర్స్ దీప్తి,వెహికల్ ఆపరేటర్ మహబూబ్ భాషా తదితరులు పాల్గొన్నారు.



## చలమలశెట్టి సురేంద్రనాథ్ గారికి ఘన నివాళు లర్పించిన తుమ్మలపల్లి రమేష్

**చలమలశెట్టి సునీల్ ను పరామర్శించిన జనసేన నాయకులు**



**కాకినాడ జిల్లా జగ్గంపేట ప్రజా జ్యోతి రిపోర్టర్ స్వామి** కాకినాడ పార్లమెంట్ నియోజకవర్గ వైసిపి అభ్యర్థి ప్రముఖ వ్యాపారవేత్త చలమలశెట్టి సునీల్ గారి తండ్రిగారు చలమలశెట్టి సురేంద్రనాథ్ గారు ఇటీవల స్వర్గస్తులైనారు. ఈరోజు మచిలీపట్నంలో వారి స్వగృహంలో నిర్వహించిన సురేంద్రనాథ్ గారి దశదినకర్మ కార్యక్రమానికి హాజరై వారి కుమారులు చలమల శెట్టి సునీల్, చలమల శెట్టి అనిల్, వెంకటేష్ లను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్. ఈ సందర్భంగా డాక్టర్ సురేంద్రనాథ్ గారి చిత్రపటానికి పూలదండల సమర్పించి ఘన నివాళు లర్పించారు. పరామర్శించిన వారిలో మారిశెట్టి రాఘవయ్య, కరాటం రాంబాబు, మేడిబోయిన శ్రీను, మాదారపు వీరబాబు, దాడి చిన్న బుజ్జి, నాగేంద్ర తదితరులు ఉన్నారు.

## తాగునీరు వృథా అవుతోంది హిరేతూర్పి ప్రజలు స్పందన కోసం ఎదురు చూస్తున్నారు



**గుడిబండ,( ప్రజా జ్యోతి న్యూస్) నవంబర్ 15** గుడిబండ: మండలంలోని పరిధిలో హిరేతూర్పి గ్రామ సమీపంలో శ్రీరామ రెడ్డి పైప్ లైన్ లీకవుతోందని అక్కడి రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ పైప్ లైన్ ద్వారా హిరేతూర్పి సహా పరిసర గ్రామాలకు తాగునీరు సరఫరా అవుతోంది. లీకేజ్ కారణంగా నీరు వృథా అవుతుండటంతో ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. విలేకరితో మాట్లాడిన రైతులు ఇలా అన్నారు "ఇది తాగునీటి పైప్ లైన్ సార్. మా ఇంటికి వచ్చే నీరు ఇదే. రెండు రోజులుగా లీకవుతోంది. నీళ్లు రోడ్డుమీదికి వచ్చి పోతున్నాయి. మేము చూస్తూ ఉండలేకపోతున్నాం." "ఇప్పటికే నీటి కొరత ఉంది. పైప్ లైన్ లీకేజ్ వల్ల మిగిలిన నీరు కూడా వృథా అవుతోంది. పిల్లలు, వృద్ధులు ఇబ్బంది పడుతున్నారు. అధికారులు వెంటనే వచ్చి మరమ్మత్తు చేయాలి." "తాగునీరు పోతుంటే మేము ఏమి తాగాలి సార్? మా సమస్యను ఎవరైనా వినాలి. మేము గ్రామంలో పలుమార్లు చెప్పాం. కానీ స్పందన లేదు." "మీడియా ద్వారా మా మాట అధికారుల దృష్టికి వెళ్లాలని ఆశిస్తున్నాం. వెంటనే చర్యలు తీసుకుంటే మాకు ఉపశమనం కలుగుతుంది. "గ్రామస్థుల విన్నపాన్ని పరిగణనలోకి తీసుకుని సంబంధిత నీటి సరఫరా శాఖ అధికారులు తక్షణమే స్పందించాలని ప్రజలు కోరుతున్నారు.

## వేడంగి శివాలయంలో వైభవంగా జరిగిన లక్ష పత్రి పూజ.




**పాలకొల్లు ప్రజా జ్యోతి రిపోర్టర్ కొట్టి రామం. నవంబర్ 15.** పాలకొల్లు నియోజకవర్గం పరిధిలోగల పోడూరు మండలం వేడంగి లోని శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి వారి ఆలయం వద్ద స్థానిక హిందూ ధర్మ పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన లక్ష పత్రి పూజ కార్యక్రమాలు వైభవంగా జరిగాయి. ఉదయం విఘ్నేశ్వరుని పూజా కార్యక్రమాలతో ప్రారంభించి శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామికి ఏకాదశి రుద్రాభిషేకం జరిపారు అనంతరం స్వామివారికి మారేడు దళములతో లక్ష పత్రి పూజ, పార్వతి దేవికి కుంకుమార్చన జరిపారు. అనంతరం జ్యోతిర్లింగార్చన నీరాజన మంత్రపుష్పాలు దర్బారు సేవ జరిగింది. బ్రహ్మశ్రీ గరిమెళ్ళ సుబ్రమణ్య శాస్త్రి కౌతరపు భీమేశ్వరరావుల నేతృత్వంలో 15 మంది వేద పండితులు కన్నుల పండువగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. వందల సంఖ్యలో విచ్చేసిన భక్త దంపతులు ఈ పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. హిందూ ధర్మ పరిరక్షణ కమిటీ పాలకవర్గం అధ్యక్షులు యినుకొండ రంగారావు కార్యదర్శి కొండేటి సుభాష్ చంద్రబోస్ ఉపాధ్యక్షులు కొండేటి ప్రసాద్ సహాయ కార్యదర్శి నైనాల శ్రీరాములు కార్యవర్గ సభ్యులు పూజా కార్యక్రమాలను పర్యవేక్షించి భక్తులకు స్వామివారి దర్శనం, ప్రసాద వితరణ గావించారు.

# మసీదు కమిటీలు ముతవల్లీలు ఇమామ్ మౌజన్ లకు జీతాలు ఇవ్వాల్సిందే.

**నవంబర్ 15 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి ):** ఇమామ్ మౌజన్ ల గౌరవ వేతనాలకు జీతాలకు ముడిపెట్టొద్దు.వారిని ఆర్థికంగా ఆదుకునేందుకు గౌరవ వేతనాలు ప్రవేశపెట్టాం. గౌరవ వేతనాలే జీతాలు అని ఇబ్బంది పెడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటాం. ఇమామ్ మౌజన్ లకు జీతాలు ఇవ్వాల్సిన బాధ్యత కమిటీలు, ముతవల్లీల పై ఉంది. డైరెక్ట్ గా ఇమామ్ మౌజన్ ల అకౌంట్లో గౌరవ వేతనాలు వేయాలని ఆలోచిస్తున్నాం. ఇల్లు లేని పేద ఇమామ్ మౌజన్ లకు ప్రభుత్వం నుంచి ఇల్లు ఇప్పిస్తాం – షేక్. అబ్దుల్ అజీజ్, ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్, నెల్లూరు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు. ఇమామ్ మౌజన్ ల 12 నెలల గౌరవ వేతనాలు విడుదలైన సందర్భంగా నెల్లూరు లోని ఇమామ్ మౌజన్ లు ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్, నెల్లూరు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ ను హరనాథపురం లోని వారి నివాసంలో ఆయనను సన్మానించారు. ఈ సందర్భంగా అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ, ఇమామ్ మౌజన్ లకు రావాల్సిన గౌరవ వేతనాలు ఆలస్యమై ఇబ్బంది పడిన మాట వాస్తవమేనని. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని అందరూ అర్థం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రం ఆర్థికంగా చితికిపోయిన ఎన్ని ఇబ్బందులు ఎదురైనా ముస్లింల పట్ల చంద్రబాబుకు ఉన్న నిబద్ధతతో ఇమామ్ మౌజన్ లకు రావాల్సిన 12 నెలల గౌరవ వేతనాలు విడుదల చేశారని అన్నారు. ఇటీవల కాలంలో గ్రామీణ ప్రగతి బ్యాంకులు ఇతర బ్యాంకులో విలీనం కావడం వల్ల 5 వేల మందికి గాను 8 వందల మందికి ఐఎఫ్ఎస్సి కోడ్ సరిగా లేనందున డబ్బులు ఆలస్యమయ్యాయని తెలిపారు. నూతన ఐఎఫ్ఎస్సి కోడ్ ని అప్లోడ్ చేయగానే వారి గౌరవ వేతనాలు వారి అకౌంట్లో పడతాయని తెలిపారు. రాష్ట్రంలోనీ మసీదుల ప్రెసిడెంట్లు ముతవల్లీలు, ఇమామ్ మౌజన్ లకు జీతాలు ఇవ్వాల్సిందేనని



జీతానికి గౌరవ వేతనానికి ముడి పెట్టొద్దని వారికి జీతం ఇవ్వాల్సిన బాధ్యత మసీదు కమిటీలపై ఉందని అన్నారు. ఇమామ్ మౌజన్ లను ఆర్థికంగా ఆదుకునేందుకే గౌరవ వేతనాలు తీసుకొచ్చామని వారికి జీతాలు ఇవ్వకుండా ఇబ్బంది పెడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. డైరెక్ట్ గా ఇమామ్ మౌజన్ ల అకౌంట్ లోకి గౌరవ వేతనాలు వేసేందుకు ఆలోచిస్తున్నామని త్వరలో నిర్ణయిస్తామని పేర్కొన్నారు. గౌరవ వేతనాలే జీతాలని చెప్పి సరిపెట్టడం సరికాదని ఇమామ్ మౌజన్ లను ఇబ్బంది పెడితే సహించబోనని అన్నారు. గత 2014 – 19 ప్రభుత్వ హయాంలో ఇమామ్ మౌజన్ లకు ఇళ్ల స్థలాలను ప్రతిపాదించి పలు భూములను పరిశీలించామని ప్రభుత్వం మారటంతో అది ఆగిపోయిందని అన్నారు. ప్రతి పేదవాడికి సొంత ఇంటిని ఇవ్వాలన్న బాధ్యత లక్ష్యంతో ప్రభుత్వం ముందుకెళుతుందని ఇప్పటివరకు ఎవరికైతే ఇల్లు లేదో ప్రభుత్వం వద్ద నుండి ఎవరైతే తీసుకోలేదో అటువంటి ఇమామ్ మౌజన్ లకు ఇంటి స్థలాలను ఇప్పిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జాఫర్ షరీఫ్, ఇంతియాజ్, సమీ హుస్సేని, నౌషాద్, కాలేషా, ఇమామ్ లు మౌజన్ లు పాల్గొన్నారు.

# గ్రంధాలయాలు విజ్ఞాన భాండాగారాలని..

**నవంబర్ 15 నెల్లూరు జిల్లా ప్రతినిధి ( ప్రజా జ్యోతి ) :** అటువంటి గ్రంథాలయాలను ఉపయోగించుకుని విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని విద్యార్థులను ఉద్దేశించి జిల్లా సమాచార పౌర సంబంధాలశాఖ అధికారి పి. వేణుగోపాల్ రెడ్డి అన్నారు. శనివారం ఉదయం నెల్లూరు రేబాలవీధిలోని జిల్లా కేంద్ర గ్రంథాలయంలో జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా ఏర్పాటుచేసిన పుస్తకప్రదర్శనను జిల్లా సమాచార పౌరసంబంధాల అధికారి వేణుగోపాల్‌రెడ్డి, జిల్లా సహకార శాఖ అధికారి గుర్రప్ప, నెల్లూరు అర్బన్ తహసీల్దార్ షఫీమాలిక్ ప్రారంభించారు. పుస్తకాల ప్రదర్శనలో భారత రాజ్యాంగం వ్రాతపతి, గాంధీజీ జీవితచరిత్రకు సంబంధించిన అరుదైన చిత్రాలు గల పుస్తకాలు, బాలలకు ఉపయోగపడే కథలు, బొమ్మలపుస్తకాలు ఇంకా అతి ప్రాచీన పుస్తకాలను పొందుపరిచారు. ఈ సందర్భంగా జిల్లా సమాచార పౌరసంబంధాలశాఖ అధికారి వేణుగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులందరూ ప్రతిరోజూ ఒక గంటసేపు గ్రంథాలయాలకు వెళ్లడం అలవాటు చేసుకుంటే వివిధ అంశాల పట్ల విషయ పరిజ్ఞానంతో పాటు మానసిక ఆనందం, సృజనాత్మకత అలవడుతుందన్నారు. నేటి సెల్‌ఫోన్ ప్రపంచంలో అందరూ సెల్‌ఫోన్లలోనే అన్ని తెలుసుకుంటున్నారని, అయితే గ్రంథాలయాలకు వచ్చి ప్రశాంత వాతవరణంలో పుస్తకాల్లో చదివిన సమాచారమే పదిలంగా గుర్తుంటుందని చెప్పారు. ఇదే చివరి వరకు ఉపయోగపడుతుందన్నారు. ఒక మంచి పుస్తకం ఒక మంచి స్నేహితుడితో సమానమని, విద్యార్థులందరూ గ్రంథాలయాలను వినియోగించుకుని మంచి భవిష్యత్‌ను నిర్మించుకోవాలని పిలుపునిచ్చారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు విద్యార్థులకు గ్రంథాలయాల ఆవశ్యకతను తెలిపి, ప్రతిరోజూ గ్రంథాలయానికి వెళ్లేలా ప్రోత్సహించాలని




సూచించారు. జిల్లా సహకారశాఖ అధికారి గుర్రప్ప మాట్లాడుతూ ఈనెల 20వ తేదీ వరకు గ్రంథాలయంలో ఏర్పాటుచేసిన పుస్తక ప్రదర్శనను ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ పుస్తకప్రదర్శనలో చారిత్రాక, సాంస్కృతిక, విజ్ఞాన, సామాజిక విషయాలు తెలిపే అనేక విలువైన పుస్తకాలున్నాయని, ఈ వారంరోజుల పాటు పుస్తకప్రదర్శనను సద్వినియోగం చేసుకుని పుస్తకపఠనానికి చేరువకావాలని ఆకాంక్షించారు. పోటీ పరీక్షలకు సంబంధించి స్టాండర్డ్ పుస్తకాలపై ఆధారపడాలని అప్పుడే ఒక ప్రశ్నకు సంబంధించి పరీక్షలలో ఏవిధంగా అడిగినా సరియైన జవాబు గుర్తించడం సులభమవుతుందని విద్యార్థులకు సూచించారు. నెల్లూరు అర్బన్ తహశీల్దార్ షఫీ మాలిక్ మాట్లాడుతూ గ్రంథాలయాలను వినియోగించుకుని ఎందరో గొప్పవారుగా చరిత్రలో నిలిచిపోయారని, అంతటి ప్రాధాన్యత, ప్రాశస్త్యం గల గ్రంథాలను ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకుని, మళ్లీ పూర్వవైభవం తీసుకొచ్చేందుకు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. విద్యార్థులకు గ్రంథాలయాలను అలవాటు చేయడాన్ని తల్లిదండ్రులు ప్రోత్సహించాలన్నారు. సభ అనంతరం ఆహుతులకు గ్రంథాలయ సంస్థ కార్యదర్శి కె కుమార్ రాజా పుస్తకాలు బహుకరించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది, పాఠకులు పాల్గొన్నారు.

# గంజాయి, హెరాయిన్ గుర్తింపునకు కొత్త డిటెక్షన్ కిట్ జిల్లా ఎస్పీ సమీక్ష

ఏ రూపంలో ఉన్నా మాదకద్రవ్యాలు జిల్లాలో అడ్డుకట్ట తప్పదు ఎస్పీ ఉమామహేశ్వర్

**బాపట్ల నవంబర్ 15 (ప్రజాజ్యోతి జిల్లా ప్రతినిధి)** జిల్లాలో పెరుగుతున్న మాదకద్రవ్యాల రవాణా, విక్రయాలను అరికట్టేందుకు బాపట్ల పోలీస్ శాఖ మరింత కఠిన చర్యలు చేపట్టనుంది. శనివారం బాపట్ల పోలీస్ ప్రధాన కార్యాలయంలో డ్రగ్స్ డిటెక్షన్ కిట్ను పరిశీలించిన జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ ఐపీఎస్ మాట్లాడుతూ, గంజాయి కానీ, హెరాయిన్ కానీ, ఏ మాదకద్రవ్యమైనా కలిగి ఉన్నా, రవాణా చేసినా, విక్రయించినా కఠిన చర్యలు తప్పవు అని స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఈగిల్ సెల్ నుంచి పంపబడిన ఈ కిట్, గంజాయి, హెరాయిన్‌తో పాటు మాదకద్రవ్యాలను ద్రవ రూపంలోనూ, చాక్లెట్ రూపంలోనూ గుర్తించే సామర్థ్యం కలిగి ఉందని ఎస్పీ వివరించారు. కిట్ పనితీరును ప్రత్యక్షంగా పరిశీలించి, క్లూస్ టీమ్ సిబ్బందికి శిక్షణ, వినియోగంలో అనుసరించవలసిన సూచనలు అందించారు. యువత భవిష్యత్తును నాశనం చేస్తున్న ఈ డ్రగ్ సమస్యపై జీరో టాలరెన్స్ విధానం అమలు చేస్తున్నాము. మాదకద్రవ్యాల కేసుల్లో ఆధారాలను వెంటనే సేకరించడానికి ఈ కిట్ ఎంతో ఉపయోగపడుతుంది అని ఎస్పీ తెలిపారు. జిల్లా క్లూస్ టీమ్ ఇప్పటికే డిటెక్షన్ కిట్ వినియోగంపై ప్రత్యేక శిక్షణ పూర్తి చేసిందని ఆయన వెల్లడించారు.డిటెక్షన్ కిట్ ద్వారా అందే నివేదికలు కేసుల దర్యాప్తు వేగాన్ని పెంచనున్నాయని ఎస్పీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌బి2 ఇన్‌స్పెక్టర్ ఎం. రాంబాబు, క్లూస్ టీమ్ ఎస్ఐ కె. వెంకటేష్, ఈగిల్ సెల్ సిబ్బంది పాల్గొన్నారు.



## బాలరత్న, అవార్డుకు చింతలగరువు పాఠశాల విద్యార్థిని ఎంపిక



**పోడూరు, నవంబర్ 15,ప్రజాజ్యోతి న్యూస్(రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).** కమలాకర మెమోరియల్ ఛారిటబుల్) ట్రస్టు, కమలాకర లలిత కళాభారతి వారు మన దేశ తొలి భారత ప్రధాని పండిట్ జవహార్ లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకొని వివిధ రంగాలలో నైపుణ్యం కలిగిన చిన్నారులకు ఇచ్చే 'బాలరత్న' అవార్డుకి పశ్చిమ గోదావరి జిల్లా పోడూరు మండలం చింతలగరువు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో 4వ తరగతి చదువుతున్న వనం హర్షిత ఎంపిక చేయబడినట్లు ట్రస్ట్ నిర్వాహకుల నుండి శనివారం సమాచారం వచ్చినదని,ఈ అవార్డును ఈ నెల 18వ తేదీన హైదరాబాద్ లో ట్రస్ట్ నిర్వాహకుల నుండి హర్షిత అందుకోబోతున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొల్లాబత్తుల సూర్య కుమార్ తెలిపారు.ఈ సందర్భంగా మండల విద్యాశాఖాధికారులు జి.విజయ కుమార్,జి.వి. సూర్యనారాయణ, గ్రామ సర్పంచ్ వడ్లపాటి రాజేంద్ర ప్రసాద్,యం.పి.టి.సి విప్పర్తి శారద, ఉపాధ్యాయుడు మట్టా నాగరాజు, యస్ యం.సి చైర్మన్ బొంతు వీరాంజనేయులు, స్థానిక నాయకులు శీలం వాసు, వడ్లపాటి మోహన రంగా తదితరులు హర్షితను అభినందించారు.

## దువ్వూరు ఎస్ఐ గా ధనుంజయుడు బాధ్యతలు స్వీకరణ



**దువ్వూరు, నవంబర్ 15, ( ప్రజా జ్యోతి న్యూస్ )** దువ్వూరు పోలీస్ స్టేషనందు ఎస్ఐ గా ధనుంజయుడు శనివారం బాధ్యతలు చేపట్టారు.ఇది వరకు ఆయన జిల్లాలో పలు స్టేషన్లలో పని చేశారు.ప్రస్తుతం ప్రొద్దుటూరు టు టౌన్ పోలీస్ స్టేషన్ నుంచి దువ్వూరు స్టేషన్ కు బదిలీపై వచ్చారు.ఈ సందర్భంగా దువ్వూరు ఎస్ఐ ధనుంజయుడు మాట్లాడుతూ ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు,అందరి సహకారంతో శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని.మండలంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకుంటానన్నారు.అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడేవారి పై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. జూదం, మట్కా, ఎర్రచందనం,అక్రమ మద్యం రవాణా జరగకుండా ప్రత్యేక చర్యలు చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు.


## గుడిబండ జూనియర్ కళాశాల భోజనంపై చర్యలు



**గుడిబండ, (ప్రజా జ్యోతి న్యూస్) నవంబర్ 15** గుడిబండ: మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజనం నాణ్యతపై విద్యార్థులు చేసిన ఫిర్యాదును పరిశీలించిన అనంతరం ఈ రోజు సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశం డిప్యూటీ తహసీల్దార్ రాంభూపాల్ రెడ్డి, డిప్యూటీ ఎంపీడీఓ నాగరాజు నాయక్ సమక్షంలో జరిగింది. విద్యార్థుల ఆరోగ్యంపై ప్రభావం చూపే భోజనం నాణ్యతపై ఆందోళన వ్యక్తం చేసిన కమిటీ, భోజనం సరఫరా చేస్తున్న ఏజెన్సీ నిర్వాహకులను సమావేశానికి పిలిచి వివరణ కోరింది. వారి సమాధానాలను పరిశీలించిన అనంతరం, సభ్యులు నవంబర్ 1 నుండి కొత్త ఏజెన్సీని ఎంపిక చేయాలని నిర్ణయించారు. అయితే, పాత ఏజెన్సీ నిర్వాహకుల అభ్యర్థన మేరకు, వచ్చే 15 రోజులు భోజనం నాణ్యతను గమనించి, మార్పు అవసరమైతే ద్వారా కొత్త ఏజెన్సీని ఎంపిక చేయాలని తీర్మానించారు. విద్యార్థులకు నాణ్యమైన, పరిశుభ్రమైన భోజనం అందించేందుకు కట్టుబడి ఉన్నామని కమిటీ స్పష్టం చేసింది. ఈ నిర్ణయాన్ని గుడిబండ మరియు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్‌కు అధికారికంగా తెలియజేయడం జరిగింది. గుడిబండ

## స్వచ్ఛంధ్రకు పాటుపడదాం

స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కు అవగాహన కార్యక్రమంలో– ఎంపీడీఓ సుబ్బారెడ్డి




**దువ్వూరు,నవంబర్ 15 ( ప్రజా జ్యోతి న్యూస్)** దువ్వూరు మండల పరిధిలోని నీలాపురం గ్రామంలో హైస్కూల్ ఆవరణలో శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని ఎంపీడీఓ సుబ్బారెడ్డి ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం పై విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఆయనతో పాటు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొని పాఠశాల ఆవరణ పరిశుభ్రతను చేపట్టారు. వ్యక్తిగత శుభ్రత– సమాజ పరిశుభ్రత గురించి హైస్కూలు పిల్లలకు వివరించి,ర్యాలీ చేసి,ప్రతిజ్ఞ చేసారు.గ్రామంలో బహిరంగ ప్రదేశాలలో మలవిసర్జన, మూత్రవిసర్జన చేయరాదని తెలిపారు.ఈ కార్యక్రమం లో ఈఓపిఆర్డీ హరికృష్ణ, పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు,సర్పంచ్ పల్లె రామయ్య,పాఠశాల సిబ్బంది, గ్రామస్తులు, అంగన్వాడీ లు,స్వయం సహాయక గ్రూపులు మరియు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆక్వా రైతుల పరిస్థితి రోజు-రోజుకి దిగజారిపోతుంది





పలువురు ఆక్వా రైతులు ఆవేదన!
నీటి కోసం సొంతగా బోర్లు ఏర్పాటు!
జాయింట్ కలెక్టర్ల అనుమతులు ఉన్న ఇబ్బందులు!
పత్తి రైతు నష్టపోతే పరిహారం ఉంది... ఆక్వా రైతుకు లేదు?
ఆక్వా రైతుల గురించి అధికారులు..నాయకులు పట్టించుకోరా?

**జి.కొండూరు:( నవంబర్ 15ప్రజా జ్యోతి ఎన్టీఆర్ జిల్లా బ్యూరో బి.నాగేశ్వరరావు,జి.కొండూరు):** నేడు సమాజంలో... ఆక్వా రైతుల పరిస్థితి రోజు-రోజుకి దిగజారి పోతుందని చెప్పవచ్చు."ఇంట్లో ఈగలమోత... బయట పల్లకి మోత"అన్న సామెతగా... ఆక్వా రైతుల పరిస్థితి ఏర్పడింది. మొదటి నుండి ఆక్వా రైతులు చేపల-రొయ్యల చెరువులు తీయించి ఆక్వా సాగుకు అలవాటు పడ్డారు. ఆక్వా సాగు వదిలి మరొక వృత్తి వ్యాపారం చేసే పరిస్థితి లేదు.నష్టం వచ్చిన...లాభం వచ్చిన ఆక్వా రంగంపై ఆధారపడి అనేకమంది జీవిస్తున్నారు. మైలవరం నియోజకవర్గంలో చేపల పెంపకం...రొయ్యల పెంపకం చేసే ఆక్వా రైతులు నిన్న,మొన్నటి వరకు ఎవరూ లేరని చెప్పవచ్చు. ఈ మధ్యకాలంలో... కొంతమంది మాత్రమే నియోజవర్గంలో ఆక్వా సాగుకు చేస్తున్నారు. ఎక్కువగా గత పది సంవత్సరాల నుంచి తూర్పుగోదావరి జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లాల నుంచి అలాగే భీమవరం ,రాజమండ్రి, విశాఖపట్నం, తదితర ద్వారా ప్రాంతాల నుంచి ఆక్వా రైతులు ఈ ప్రాంతంలో ఆక్వా రంగాన్ని ప్రారంభించారని, ఆశతో ఈ ప్రాంతానికి తరలి వచ్చారని చెప్పవచ్చు. స్వతహాగా ఉన్న వారి ఆస్తులను... తెగ నమ్మి అలాగే బ్యాంకుల్లో లక్షలాది రూపాయలు అప్పులు తీసుకొని,ఇంట్లో ఉన్న బంగారాన్ని సైతం తాకట్టు పెట్టి, మైలవరం నియోజకవర్గంలో తోలుకోడు, రెడ్డిగూడెం, వెల్వడం ,మైలవరం,గణపవరం అలాగే జి. కొండూరు మండలంలోని కవులూరు, కట్టుబడిపాలెం, వెల్లటూరు, చిన్న నందిగామ, కోడూరు తదితర గ్రామాల్లో... చేపల రొయ్యల చెరువులను తదితర గ్రామాల్లో తీయించారు. అలాగే లక్షలాది రూపాయలకు రైతుల పంట పొలాలను కౌలుకు తీసుకొని ,ఆక్వా సాగుకు....ఆక్వా రైతులు నడుంబిగించారు. కానీ ప్రతి సంవత్సరం ఆక్వా రైతులకు చేదు అనుభవమే మిగులుతుంది. ఒక సంవత్సరం చేపలు-రొయ్యలుకు తెగుళ్లు వ్యాపించి పిల్ల దశలోనే అవి చనిపోగా... మరల ఆ పిల్లలను వేసి సాగు చేసిన సరైన గిట్టుబాటు ధర లేక,ఆక్వా రైతులు నష్టపోతున్నారు. అలాగే మరొక సంవత్సరం అధిక వర్షాలు వలన చేపల-రొయ్యల చెరువులు నీట మునిగి,చెరువు కట్టలు తెగి, పంట చేతికి వచ్చే సమయంలో చేపలు-రొయ్యలు పొలాల్లోకి కొట్టుకుపోయి నీటి పాలు కావడంతో... ఆక్వా రైతులు లక్షలాది రూపాయలు నష్టపోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని చెప్పవచ్చు. అలాగే 10 ఎకరాలు కౌలుకు తీసుకోవాలంటే ఒక ఆక్వా రైతు లక్షలాది రూపాయలు పెట్టుబడి పెట్టవలసిన పరిస్థితి ఏర్పడిందని చెప్పవచ్చు. అలాగే చెరువులో నీటి కోసం సొంత బోరు,మోటర్లను ఏర్పరిచి చెరువులను నీటితో నింపవలసిన పరిస్థితి వస్తుందని, అలాగే కరెంటు చార్జీలు ఒకవైపు పెరగడం, చేపలు-రొయ్యలు పిల్లల ధరలు పెరగడం వాటి ధానానికి సంబంధించిన ఖర్చులు పెరగడం, అలాగే ప్రత్యేకంగా కొంతమంది కూలీలకు అదనంగా ఖర్చులు ఇచ్చి కాపలా పెట్టడం, అలాగే చెరువులో చేపలు- రొయ్యలు పిల్లలు వేసేటప్పుడు, అలాగే అవి పెరిగాక వాటిని బయటకు తీసేటందుకు ఈ విధంగా అనేక ఖర్చులు పెట్టి ఆక్వా సాగును చేసినప్పటికీ, చివరికి ఆక్వా రైతులకు నిరాశే మిగులుతుందని పలువురు ఆక్వా రైతులు రాజు, భాస్కర్ రావు,రామరాజు మధు, విజయ భాస్కర్ చౌదరి, వెంకటేశ్వరరావు, గంగాధరావు, మహేష్, నాగేశ్వరరావు ఇలా అనేకమంది ఆక్వా రైతులు ఆవేదన చెందుతున్నారు. వర్షానికి పత్తి పంట దెబ్బతింటే... అధికారులు,రాజకీయ నాయకులు హుటా- హుటిన పంట పొలాలను పరిశీలించి నష్టపరిహారం ప్రకటిస్తారని, కానీ ఆక్వా రైతులు నష్టపోతుంటే ఏనాడు ఏ అధికారి... రాజకీయ నాయకులు మా చెరువులను సందర్శించకపోవడం మాకు భరోసా ఇవ్వకపోవడం, అన్యాయమని పలువురు ఆక్వా రైతులు ఆవేదన చెందుతున్నారు. ఆక్వా రంగంపై మా కుటుంబాలతో పాటు మైలవరం నియోజకవర్గంలోని పలు మండలాల్లో...పలు గ్రామాల్లో... ఎంతోమంది కూలీలకు వారి కుటుంబాలకు జీవన ఉపాధి కల్పిస్తున్నామని, అనేకమంది ఆక్వా రంగంపై ఆధారపడి జీవిస్తున్నారని,ఆక్వా రైతులు తెలిపారు. అలాగే చెరువులు తవ్వే సమయంలో... జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, రెవిన్యూ, ఇరిగేషన్, పలు శాఖ అధికారుల అనుమతులు తీసుకున్న, అనుమతులు మాకు ఉన్నప్పటికీ, పలు గ్రామాల్లో పలువురు రాజకీయ నాయకులు, మాపై కక్ష కట్టి మమ్మల్ని నష్టపరచాలనే ఉద్దేశంతో... ఒకటి-రెండు దినపత్రికలను అడ్డం పెట్టుకొని, మాపై దుష్ట ప్రచారాలు చేస్తున్నారు. ఆక్వా రైతులుగా మేము మైలవరం నియోజకవర్గం లో... పలు మండలాల్లో... పలు గ్రామాల్లో... ఉన్న చేపల రొయ్యల చెరువుల ద్వారా అనేకమంది పేద కుటుంబాలకు జీవన ఉపాధి కల్పిస్తున్నామే కానీ, వారి ఉపాధిని తీసివేయడం లేదని, ఆక్వా రైతులు తెలిపారు. మమ్మల్ని ధనికులుగా గాను, స్థానికేతులుగా గాను, అంటరాని వారిగా గాను, మా ఆక్వా రైతులను చూస్తూ, మమ్మల్ని నిరాశ పరుస్తున్నారని ఆక్వా రైతులు ఆవేదన చెందారు.మమ్మల్ని ఆర్థికంగా నష్టపరచడం ఎంతవరకు సబబు అని పలువురు ఆక్వా రైతులు ఆవేదన చెందుతున్నారు. ఇప్పటికైనా.... రాజకీయ నాయకులు, అధికారులు ఆక్వా రంగంపై చిన్న చూపు చూడకుండా, ఆక్వా సాగుకు ప్రోత్సాహం కల్పించాలని ఆక్వా రైతులు కోరుతున్నారు.

# 6నెలల్లో కుక్కల సమస్యకు పరిష్కారం..

ఎమ్మెల్యే దగ్గుపాటి
డంపింగ్ యార్డు వద్ద ఉన్న అనిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్ ప్రారంభం
అక్రమాలకు తావులేకుండా ప్రతి కుక్క వివరాలు కంప్యూటర్లో నిక్షిప్తం
గతంలో కుక్కల ఆపరేషన్ పేరుతో 60లక్షలు కాజేయాలని చూశారన్న ఎమ్మెల్యే
కుక్కలు, పశువుల బెడద లేకుండా చేస్తాం.. ఎమ్మెల్యే దగ్గుపాటి



**నవంబర్ 15 అనంతపురం (ప్రజాజ్యోతి ప్రతినిధి)** వచ్చే ఆరు నెలల్లో వీధి కుక్కల సమస్యకు పరిష్కారం చూపిస్తామని.. అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. ఇవాళ డంపింగ్ యార్డ్ వద్ద అనిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్(ఏబీసీ) ను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బాలస్వామితో పాటు మున్సిపల్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. ఏబీసీ సెంటర్ లో ఎలాంటి సౌకర్యాలు ఉన్నాయి, ఆపరేషన్లు ఎలా నిర్వహిస్తారు, కుక్కలకు అందించే ఆహారం వంటి వాటిని ఎమ్మెల్యే పరిశీలించారు. ఏజెన్సీ సిబ్బందితో మాట్లాడి అన్ని వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వంలో కుక్కలకు ఆపరేషన్ పేరుతో 60 లక్షల కాజేయాలని చూసారన్నారు. 4700 కుక్కలకు ఆపరేషన్లు చేసినట్లుగా కేవలం రికార్డుల్లో మాత్రమే చూపారన్నారు. కానీ క్షేత్రస్థాయిలో ఎక్కడా కుక్కలకు ఆపరేషన్లు చేసింది లేదన్నారు. అందుకే తమ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఈ బిల్లులు ఆపమన్నారు. కేవలం 15 లక్షలు మాత్రమే చెల్లించినట్లు తెలిపారు. ఇప్పుడు కొత్తగా హర్యానాకు సంబంధించిన ఏజెన్సీకి ఈ బాధ్యతల అప్పజెప్పినట్లు చెప్పారు. సుప్రీంకోర్టు నిబంధనల ప్రకారం ఈ ఏబిసి సెంటర్ నడుస్తుందన్నారు. ప్రతి డివిజన్లో కుక్కలను 100% పట్టుకొని ఆపరేషన్లు చేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. గతంలో లాగా అక్రమాలకు తావు ఉండదన్నారు. ఒక కుక్కని పట్టుకున్న తర్వాత ఎక్కడ పట్టుకున్నారు, ఎవరు పట్టుకున్నారు, ఏ సమయంలో పట్టుకున్నారు, ఆపరేషన్ ఎవరు చేశారు, ఆపరేషన్ తర్వాత అందించిన ఆహారం ఇలాంటి అనేక అంశాలు కంప్యూటర్లో నిక్షిప్తమై ఉంటాయన్నారు. కుక్కకు ఆపరేషన్ తర్వాత చెవికి ఒక ట్యాగ్ కూడా ఏర్పాటు చేస్తారన్నారు. నగరంలో మొత్తం 6వేల వరకు కుక్కలు ఉన్నట్లు చెప్పారు. వీటన్నింటికీ ఆరు నెలల లోపు ఆపరేషన్లు చేస్తామన్నారు. నగరంలో ఆవులు, కుక్కల సమస్య లేకుండా చూస్తామన్నారు. మున్సిపల్ కమిషనర్ బాలస్వామి మాట్లాడుతూ ఏడాది క్రితం జరిగిన సర్వే నగరంలో 4979 కుక్కలు ఉన్నట్లు చెప్పారు. వీటి సంఖ్య ఇంకా పెరిగి ఉండొచ్చన్నారు. ఇప్పుడు తాజాగా అన్ని నిబంధనల ప్రకారం ఏబిసి సెంటర్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఒకటవ డివిజన్ నుంచి ప్రారంభించి మొత్తం 50 డివిజన్లలో 100% పూర్తయ్యేలా చూస్తామన్నారు. ఇక్కడున్న సౌకర్యాలను జిల్లా కలెక్టర్ పరిశీలించిన తర్వాత జిల్లాలోని మిగిలిన మున్సిపాలిటీలకు సంబంధించిన కుక్కలకు కూడా ఇక్కడే ఆపరేషన్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ పావని, కార్పొరేటర్లు జనబలం బాబా, బాలాంజనేయులు, అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు కోనంకి గంగారామ్, తెలుగుయువత జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్ యాదవ్, టిడిపి మైనార్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఫిరోజ్ అహ్మద్, తెలుగుమహిళ రాష్ట్ర అధికార ప్రతినిధి సంగా తేజస్విని, టిడిపి నాయకులు డాక్టర్ హరి, నెట్టెం బాలకృష్ణ, ఓంకార్ రెడ్డి, ఇస్మాయిల్, శోభ, అయేషా, టిడిపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న ఆర్ఎంపీ క్లినిక్ సెంటర్లపై చర్యలు తీసుకోవాలి

డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడియం.చిన్ని డిమాండ్.

**బద్వేల్ నవంబర్ 15 (ప్రజా జ్యోతి న్యూస్)** జిల్లాలో నిబంధనలకు విరుద్ధంగా నడుస్తూ విచ్చలవిడిగా పుట్టగొడుగుల్లా వెలసిన ఆర్ఎంపీ క్లినిక్ సెంటర్లపై వైద్య ఆరోగ్య శాఖ అధికారులు దాడులు నిర్వహించి చర్యలు తీసుకోవాలని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడియం.చిన్ని డిమాండ్ చేశారు.శనివారం నాడు కడపలో డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో అధికారి రఫీ గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా చిన్ని మాట్లాడుతూ జిల్లాలో పుట్టగొడుగుల్లా ఆర్ఎంపీ క్లినిక్ లు వెలిశాయి అని అర్హత ఉన్నా,లేకున్న క్లినిక్ సెంటర్ల తెరుస్తున్నారని తద్వారా ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని అన్నారు. ముఖ్యంగా బద్వేలు పట్టణం,అట్లూరు మండలాల్లో మరింతగా ఆర్ఎంపీ లు పెరిగిపోతున్నారన్నారు. నిబంధనల ప్రకారం సెలైన్ బాటిల్ వంటివి ఎక్కించవద్దు, సూదులు వేయొద్దని, ప్రిస్క్రిప్షన్ రాయవద్దని ఆక్సిజన్ వంటివి ఉండవద్దని అధికారులు మొత్తుకుంటున్నా అవేవీ మాకు పట్టవని ఆర్ఎంపీలు ప్రవర్తిస్తున్నారన్నారు. ఆర్ఎంపీ వైద్యం కారణంగా, మైదుకూరు, వేంపల్లి, ప్రొద్దుటూరు, జమ్మలమడుగు వంటి ప్రాంతాలలో మృతి చెందటం మరియు అనారోగ్యాల పాలు అవ్వడం వంటివి జరిగిన సంఘటనలు ఉన్నాయన్నారు. కానీ అధికారులు చుట్టపుచూపుగా వచ్చి మర్యాదలు స్వీకరించి వెళుతున్నారు తప్ప చర్యలు ఎక్కడా లేవన్నారు.నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న బద్వేలు,అట్లూరు మండలాల్లో ఆర్ఎంపీ క్లినిక్ సెంటర్ల పై చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి ఆదిల్,కడప నగర కార్యదర్శి విజయ్ పాల్గొన్నారు.



## పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి...

జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణన్ శర్మ




**అనంతపురం, నవంబర్ 15 (ప్రజాజ్యోతి ప్రతినిధి)** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని అలాగే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ శర్మ సూచించారు. శనివారం జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా కలెక్టరేట్ ఉద్యోగ సిబ్బందికి అవగాహన కల్పించారు. ముఖ్యంగా సమాజంలోని ప్రజలందరూసామాజిక బాధ్యతగా గుర్తించి పారిశుద్ధ్య పనులపైప్రత్యేకశ్రద్ధతీసుకోవాలని తెలిపారు. పరిశుభ్రతను వ్యక్తిగత బాధ్యతగా, సామాజిక కర్తవంగా భావించి ప్రతి ఒక్కరు తమ పరిధిలో ఉన్న పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. పరిశుభ్రత వాతావరణం ద్వారా ఆరోగ్యకర జీవనంతో పాటు సమాజ అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. అనంతరం ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారి చేత మన ఆంధ్ర ప్రదేశ్ ను స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ గా తీర్చిదిద్దడమే ప్రధాన ధ్యేయంగా తమ వంతు కృషి చేయాలంటూ ప్రతిజ్ఞను చేయించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో అలెగ్జాండర్ వివిధ విభాగాలకు చెందిన పర్యవేక్షకులు డిప్యూటీ తాసిల్దారులు తదితరులు పాల్గొన్నారు

## గుత్తి పట్టణంలో పోలీసులు మట్కా స్థావరాలపై దాడి 62 వేల నగదు మట్కా చీటీలు సీజ్



**గుత్తి నవంబర్ 15 ప్రజా జ్యోతి న్యూస్** రాజశ్రీ అనంతపురం జిల్లా ఎస్పీ జగదీశ్ సార్ గారి ఆదేశాల మేరకు, రాజశ్రీ గుంతకల్ సబ్ డివిజన్ డిఎస్పీ సార్ శ్రీనివాసులు గారి ఆదేశాల మేరకు ఈరోజు మాకు రాబడిన సమాచారం మేరకు గుత్తి సిఐ రామారావు అయిన నేను, గుత్తి ఎస్సై సురేష్ మరియు సిబ్బంది సహాయంతో గుత్తి టౌన్ లోని అమృత టాకీస్ వెనకాల బహిరంగ ప్రదేశంలో మక్కాడుతున్న ఈ క్రింది వ్యక్తులు 1)నగదాని శివ 37 సం, తండ్రి లేట్ నాగన్న, గుత్తి టౌన్, 2)ది ముబారక్, 68 సం, భర్త లేట్స్ సయ్యద్ భాష గుత్తి టౌన్ లను పట్టుకొని వారి వద్ద నుంచి 62 వేల రూపాయల డబ్బులను మక్కా చీటీలను సీజ్ చేసి కేసు నమోదు చేయడం జరిగినది.

## ఎంపీడీఓ కార్యాలయాన్ని పరిశీలించిన జడ్పి సీఈఓ




**దువ్వూరు, నవంబర్15 ( ప్రజా జ్యోతి న్యూస్)** దువ్వూరు స్థానిక ఎంపీడీఓ కార్యాలయాన్ని శనివారం జడ్పి సీఈఓ ఓబులమ్మ పరిశీలించారు.మండలంలో జరుగుతున్న పనుల తీరు, శానిటేషన్ కార్యక్రమాలు,త్రాగు నీటి సరఫరా మరియు సిబ్బంది హాజరు తదితర విషయాలను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడివో సుబ్బారెడ్డి,మండల పరిపాలన అధికారి వీరారెడ్డి, ఈఓపిఆర్డీ హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కసాపురం నెట్టికంటి ఆంజనేయ స్వామి నీ దర్శించుకున్న వైసీపీ ప్రచార కమిటీ అధ్యక్షులు



**ప్రజా జ్యోతి జిల్లా బ్యూరో సుబ్బు** అనంతపురం జిల్లా గుంతకల్లు నియోజకవర్గం కసాపురం లో వెలిసినవంటి ప్రసిద్ధిగాంచిన నెట్టికంటి ఆంజనేయ స్వామి నీ దర్శించుకున్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ అధ్యక్షులు చిన్న కొండప్ప గారి శ్రీనివాస్ నాయుడు.ఈ కార్యక్రమం లో రామగిరి నరేష్ నాయుడు,పామిడి సుబ్రమణ్యం ఆచారి తదితరులు పాల్గొన్నారు.

## కోటపాడులో తీవ్ర విషాదం: కొడుకు మరణించిన 20 రోజులకే గుండెపోటుతో తండ్రి మృతి



**శిరివెళ్ల నవంబర్ 15 ప్రజా జ్యోతి న్యూస్** శిరివెళ్ల మండలం కోటపాడు గ్రామంలో తండ్రీకొడుకుల మరణంతో ఆ కుటుంబం శోకసంద్రంలో మునిగిపోయింది. గ్రామానికి చెందిన మల్లెల సుబ్బరాయుడు (వయసు 37 సంవత్సరాలు) 20 రోజుల కిందట మరణించగా, ఆ దుఃఖం నుంచి కోలుకోకముందే కేవలం 20 రోజుల వ్యవధిలోనే ఆయన తండ్రి మల్లెల పెద్ద సుబ్బా రాయుడు (60) గుండెపోటుతో మరణించారు. మల్లెల పెద్ద సుబ్బా రాయుడు కొడుకు (మృతుడు సుబ్బా రాయుడు) మరియు ఒక కూతురు సంతానం కాగా, మరణించిన కొడుకు సుబ్బా రాయుడుకు భార్యతో పాటు ముగ్గురు ఆడపిల్లలు ఉన్నారు. చిన్న వయసులోనే తండ్రిని మరియు అబ్బానుకోల్పోయిన ఆ ముగ్గురు ఆడపిల్లల దుస్థితిని చూసి గ్రామస్తులు కన్నీరుమున్నీరవుతున్నారు.

# పదవతరగతిలో ఉత్తీర్ణత శాతం పెంచాలి





:డి ఈ ఓ శ్యామూల్ పాల్

**నందవరం నవంబర్15 (ప్రజాజ్యోతి):** నందవరం ఉన్నతపాఠశాలను జిల్లావిద్యాధికారి శ్యామూల్ పాల్ సందర్శించి మధ్యాహ్నం భోజనం తనిఖీ చేసి విద్యార్థులను మధ్యాహ్నం భోజనం ఏలా వుంటుందని అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్నం భోజనం పై డిఈఓ సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం ఉపాధ్యాయులతో సమావేశమై పాఠశాల పరిసరాలు ఆహ్లాదకరంగా వున్నాయి విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించేందుకు ఉపాధ్యాయులందరూ కృషి చేయడం అభినందించదగ్గ విషయం అని అన్నారు. పదవతరగతి విద్యార్థులకు 100రోజుల ప్రణాళికను అమలు చేసి ఉత్తీర్ణతశాతం పెంచాలని తెలియజేశారు. కలెక్టర్ ఆదేశాల మేరకు పదవతరగతి విద్యార్థులకు సాయంత్రం స్టడీ అవర్స్ లో స్నాక్స్ అందజేస్తామని వెనకబడిన విద్యార్థుల పైన ప్రత్యేక దృష్టి పెట్టి ఎట్టి పరిస్థితులలో ఉత్తీర్ణత శాతం పెంచాలని తెలియజేశారు. అనంతరం పాఠశాలకు హింది ఉపాధ్యాయుల కొరత తీవ్రంగా వుంది కనుక మండలంలో అర్హత గల ఉపాధ్యాయులను పనిసర్దుబాటుకింద నియమించాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామకృష్ణ మరాజు, ఉపాధ్యాయ బృందం వినతిపత్రం ఇవ్వడమైనది ఖచ్చితంగా అర్హతగల సుజీత్ లను నియమించమని-1 కు ఆదేశాలు ఇస్తామని తెలియజేశారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు చంద్రశేఖర్, శేఖరప్ప, బసవరాజు, ఎల్లప్ప, నరసన్న, వీరుపాక్షి, వెంకటేశ్వర్లు, మద్దయ్య, రాజశేఖర్, ధర్మన్న, రామకృష్ణ,పరమేష్, లక్ష్మి కళ కేశవయ్య, రాజేష్, హనుమంతరావు, రాజు,సాగర్, ఉశ్వేని, కోటేశ్వరాచారి, ఉమాపతి, సూరజ్, రాఘవేంద్ర, శాంతల తదితరులు పాల్గోన్నారు.

## ప్రజాదర్బార్ నిర్వహించిన టీడీపీ ఇన్ చార్జ్ రితేష్ రెడ్డి



**బద్వేల్ నవంబర్ 15 (ప్రజా జ్యోతి న్యూస్)** ప్రజా సమస్యల పరిష్కార వేదికగా కూటమి నాయకులు ప్రజా దర్బారు నిర్వహిస్తున్నారు. బద్వేల్ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శనివారం నాడు, టీడీపీ ఇన్ చార్జ్ రితేష్ రెడ్డి, గారు ప్రజా దర్బారు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ప్రజా దర్బార్ కార్యక్రమానికి నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజలు తమ సమస్యలను తెలిపేందుకు బద్వేల్ తెలుగుదేశం పార్టీ కార్యాలయనికి తరలివచ్చారు. ప్రజలు తమ సమస్యలను అర్జీల రూపంలో రాసిఇచ్చి ఇంచార్జ్ రితేష్ రెడ్డి కి వివరించారు. అర్జీలను స్వీకరించిన రితిష్ రెడ్డి గారుకొన్ని సమస్యలను అక్కడికక్కడే సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడి సమస్యలను పరిష్కరించారు. మరి కొన్ని సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజా దర్బారు కార్యక్రమాలు నిర్వహించబడుతుందని తెలిపారు. ప్రజా ప్రభుత్వంలో ప్రజల ఆకాంక్షల నెరవేరుతున్నాయన్నారు.

# తక్కువ పెట్టుబడి ఎక్కువ ఆదాయం

- సాగర్ విజయరాజ్

మాచాపురం లో పండ్ల తోట పెంపకం

**నందవరం నవంబర్ 15 (ప్రజా జ్యోతి ):** మాచాపురం గ్రామంలో వెటర్నరీ డాక్టర్ ఎస్ సాగర విజయ రాజు శనివారం తన సొంత పొలంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ మహబూబ్నగర్ వెటర్నరీ డాక్టర్ గా పదవీ బాధ్యతలు స్వీకరించి కరీంనగర్ జిల్లాలో పశు సంరక్షక 2019లో ప్రభుత్వ ఉద్యోగాన్ని పదవి విరమణ తర్వాత సొంత మాచాపురం గ్రామమునందు ఉన్న భూమిని అభివృద్ధి చేయాలని సంకల్పంతో గ్రామాన్ని సందర్శించి నేల స్వభావం నీటి కొరత దృష్టిలో ఉంచుకొని బోర్లు వేయించడం అందులో మూడు బోర్లు మాత్రమే సక్సెస్ కావడం జరిగింది గ్రామంలో సుమారు 45 డిగ్రీలు వరకు ఉష్ణోగ్రతలు ఉండడం గమనించి తక్కువ నీటితో ఎక్కువ వేడిని తట్టుకోగలిగిన ఉండేనా పంటలను గురించి తెలుసుకొని ఖర్జూర మొక్కలు నాటుకోవాలని నిర్ణయం చేసుకోవడం సహదేవు నర్సరీ వారి ఆధ్వర్యంలో మొక్కలు తెప్పించి ఏప్రిల్ 2021. 4 ఎకరాలలో ఖర్జూర మరియు డ్రాగన్ ఫ్రూట్స్ మొక్కలను నాటించడం జరిగింది మొక్కలు నాటు సమయములో గ్రామ రైతులు ఈ భూమి వాతావరణంలో ఖర్జూర ఎలా పండుతుంది అని అవహేళన చేసినప్పటికీ కూడా ఉద్యాన శాఖ కూడా మీ ధైర్యంతో ప్రయత్నం చేయండి అని ఈ ప్రాంతంలో ఇంతవరకు ఇలాంటి మొక్కలు నాటింది లేదని చెప్పి నప్పుడు ముందు అడుగు వేసి మొక్కలు నాటడం జరిగింది 2024 సంవత్సరంలో అక్కడ అక్కడ ఖర్జూర గలలు రావడం జరుగుతుంది. ఈ భూమిపై కూడా ఖర్జూర పండించొచ్చు అని ధైర్యం రావడం జరిగింది నాటిన మొక్కల కాయుటకు 5 ఐదు సంవత్సరాల మధ్య నుంచి 8 సంవత్సరములు పట్టును నాటిన మొక్కలు సుమారు 50 సంవత్సరములు కాపు కాయును ఒక్కొక్క చెట్టు 10 గెలలు నుంచి 15 దాకా గెలలు రావడం ఒకే గల 20 నుంచి 60 కిలోలో బరువు వరకు రావడం జరుగుతుంది ఎకరం లో సుమారు 55 నుండి 60 మొక్కలు నాటడం జరిగింది. అంతర పంట డ్రాగన్ ఫ్రూట్ 2 ఎకరాలు నందు వియత్నాం రెడ్ అను రకమును నాటించడం జరిగింది. దీన్ని ద్వారా ఇప్పటివరకు రెండు పంటలు ద్వారా రెండు లక్షలు ఆదాయము రావడం జరిగింది అతి తక్కువ ఖర్చుతో ఎక్కువ లాభం తీసుకోవడం జరుగుతుంది అని హర్షం వ్యక్తం చేస్తున్న రైతు తక్కువ పెట్టుబడి ఎక్కువ ఆదాయం ఉంటుందని సాగర్ విజయరాజ్ తెలియజేశాడు రైతులు ఎవరైనా పండ్ల తోట



పెంపకం సలహాలు కోసం అవసరమైతే మా సలహా తీసుకోవాలని అవసరమైతే మాకు ఫోన్ చేసి కూడా సలహాలు తీసుకోగలరని మనవి చేస్తున్నాను 9885544294 అని తెలియజేశారు.

## శ్రీ శ్రీ శ్రీ కౌలుట్ల చెన్నకేశవ స్వామి ఆలయ జీర్ణోద్ధరణ విగ్రహ ప్రతిష్ట పూజ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ దంపతులు బుజ్జమ్మ రామచంద్ర నాయుడు



**ప్రజా జ్యోతి దేవనకొండ** దేవనకొండ మండలం కప్పట్రాళ్ళ రిజర్వ్ ఫారెస్ట్ నందు వెలసిన శ్రీ శ్రీ శ్రీ కౌలుట్ల చెన్నకేశవ స్వామి ఆలయ జీర్ణోద్ధరణ ఈ కార్యక్రమంలో భాగంగా శనివారం ఆలయ ప్రాంగణంలో హెూమం ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి స్వామి వారి విగ్రహ ప్రతిష్ట చేయడం జరిగింది ఈ పూజా కార్యక్రమంలో రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ శ్రీమతి కప్పట్రాళ్ళ బొజ్జమ్మ దేవనకొండ మాజీ ఎంపీపీ కప్పట్రాళ్ళ రామచంద్ర నాయుడు మరియు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు పాల్గొన్నారు

## భక్తులతో కిక్కిరిసిన శ్రీ సర్వ లక్ష్మీనరసింహ స్వామి ఆలయం.



**శిరివెళ్ల నవంబర్ 15 ప్రజా జ్యోతి న్యూస్** నంద్యాల గిద్దలూరు జాతీయ రహదారిలో అభయారణ్యంలో వెలసిన శ్రీ సర్వ లక్ష్మీ నరసింహ స్వామికి కార్తీక శనివారం భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయమంతా భక్తులతో కిటకిటలాడింది. ఉదయాన్నే స్వామివారికి పూలాభిషేకం, తీర్థాభిషేకం, కుంకుమార్చన అభిషేకాలు ఆలయ అర్చకులు పవన్ కుమార్ శర్మ, రంగనాయకులు పూజా కార్యక్రమం నిర్వహించారు. స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులు ఎటువంటి ఇబ్బందులు కలగ కుండా ఆలయ అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. ఏకాదశి సందర్భంగా అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారికి మొక్కులు తీర్చుకున్నారు.

# ఆత్మకూరు గ్రామ పంచాయతీలో స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర కార్యక్రమం

: వ్యక్తిగత పరిశుభ్రత - సమాజ పరిశుభ్రత

**అనంతపురం, నవంబర్ 15 :(ప్రజాజ్యోతి ప్రతినిధి)-** ఆత్మకూరు గ్రామ పంచాయతీలో మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఆత్మకూరు పంచాయతీలోని ఎస్.డబ్ల్యు.పి.సి షెడ్ లో మొక్కలు నాటే కార్యక్రమంలో డిపిఓ నాగరాజునాయుడు, జెడ్పిసిఈఓ శివశంకర్, డ్వామా పీడీ సలీం భాష, తదితరులు పాల్గొన్నారు. ప్రతి నెల 3వ శనివారం జరిగే స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ఈనెల వ్యక్తిగత పరిశుభ్రత సమాజ పరిశుభ్రతపై జిల్లా అధికారులు అందరూ ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. అలాగే స్వచ్ఛత ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. స్కూల్ విద్యార్థులు, ప్రజలు, ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు మరియు మండల గ్రామ స్థాయి అధికారులు అందరూ కలిసి సభా వేదిక వరకు ర్యాలీలో పాల్గొని వ్యక్తిగత పరిశుభ్రత - సమాజ పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించే విధంగా నినాదించారు. హ్యాండ్ వాష్ విధానం అంటే చేతులు 5 రకాలుగా ఏవిధంగా కడుక్కోవాలి అనేది స్కూల్ విద్యార్థులు ద్వారా చేసి చూపించడం జరిగింది. అనంతరం గ్రామ పంచాయతీ వర్కర్స్ ను సత్కరించి వారికి మొక్కలు అందచేయడం జరిగింది. ఈ సందర్భంగా డిపిఓ నాగరాజునాయుడు,




జెడ్పిసిఈఓ శివశంకర్ మాట్లాడుతూ ప్రతి నెల 3వ శనివారం జరిగే స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ఈనెల వ్యక్తిగత పరిశుభ్రత, సమాజ పరిశుభ్రత అనే థీమ్ తో అవగాహన కార్యక్రమం నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ, డిప్యూటీ ఎంపిడిఓ, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, మండల ప్రజా ప్రతినిధులు మరియు పంచాయతీ కార్యదర్శి, గ్రామ పంచాయతీ సర్పంచ్‌లతో కలిసి పాల్గొనరు

## రాచమల్లు ఆధ్వర్యంలో 10వ రోజు మొదలైన రిలే నిరాహార దీక్ష

**నవంబర్ 15 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి, కడప స్టాఫ్ రిపోర్టర్** ప్రొద్దుటూరు మునిసిపల్ ఎగ్సిబిషన్ కు సంబంధించి తెలుగుదేశం పార్టీ కి చెందిన గూత్తేదారుడు సుమారు 1 కోటి




రూపాయలు ఎగవేసిన నేపథ్యంలో, తిరిగి ఆ డబ్బును మునిసిపల్ ఖజానాకు చెల్లించేవరకు చేస్తున్న దీక్షల్లో భాగంగా ఇవాళ 10వ రోజు మునిసిపల్ వైస్ చైర్మన్ చింతకుంట ఖాజా మొహిద్దీన్ గారి ఆధ్వర్యంలో మైనారిటీ నాయకులు టప్పా గైబుస (మాజీ కౌన్సిలర్) , ఇద్రిస్, లిబర్టీ గైబుస, ఖదీర్, సబ్దార్ తదితరులు తదితరులు మునిసిపల్ కార్యాలయం ఎదుట నిరాహార దీక్షలు ప్రారంభించడం జరిగింది. ఈ దీక్షికు సంఘీభావంగా వై.యస్.ఆర్.సి.పి రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి, మునిసిపల్ వైస్ చైర్మన్ పాతకోట బంగారు రెడ్డి,పట్టణ అధ్యక్షులు భూమిరెడ్డి వంశీధర్ రెడ్డి,కౌన్సిలర్ పిట్టా బాలాజీ మరికొందరు నాయకులు పాల్గొన్నారు.

# శ్రీ వాసాపురం వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఘనంగా పూజలు.

**రుద్రవరం నవంబర్ 15 ప్రజా జ్యోతి న్యూస్** కార్తీక మాస బహుళ ఏకాదశిలు శనివారం రోజు మండలంలోని కొండమాయపల్లె పంచాయతీ వెలగలపల్లె గ్రామ పొలిమేరలో వెలిసినటువంటి శ్రీ లక్ష్మీ గోదా సమేత వాసాపుర వెంకటేశ్వర స్వామి దేవస్థానం మరియు మహా త్రిపుర సుందరి సమేత మానస లింగేశ్వర స్వామి దేవస్థానం లో శనివారం ఉదయం 5 గంటలకు శ్రీ మానస లింగేశ్వర స్వామి వారికి పంచామృత అభిషేకము అనంతరం ఉదయం 8 గంటలకు శ్రీ వాసాపుర వెంకటేశ్వర స్వామి మండపం లో భక్తుల చేత గోవింద నామస్మరణ మరియు కుంకుమార్చన కార్యక్రమం అనంతరం దేవాలయ ప్రాంగణంలో పుట్టమన్ను తోటి సహస్ర లింగాలు



తయారుచేసి వాటితోటి శివలింగం ఏర్పాటు చేసి అక్కడ పంచామృతములతో మరియు రుద్రాభిషేకములతోటి అభిషేకం జరిపించి అనంతరం ఆ సహస్ర లింగాలకు బిల్వ



దళాలతోటి పూజా కార్యక్రమములు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు అల్పాహారము భోజన వసతి కల్పించారు.

# రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు.





. ఎమ్మెల్యే వసంత

**జి.కొండూరు:( నవంబర్ 15ప్రజా జ్యోతి ఎన్టీఆర్ జిల్లా బ్యూరో బి.నాగేశ్వరరావు,జి.కొండూరు):**మైలవరం నియోజక వర్గం ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ శనివారం మైలవరం మండలంలోని చంద్రగూడెంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని, విక్రయించిన ధాన్యాన్ని పరిశీలించారు.అలాగే రైతులు దళారులను ఆశ్రయించకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో....ధాన్యాన్ని విక్రయించి గిట్టుబాటు ధర పొందాలని సూచించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడి వారికి లభిస్తున్న ధరల గురించి ఎమ్మెల్యే వసంత తెలుసుకున్నారు. తమకు గిట్టుబాటు ధర లభిస్తుందని రైతులు హర్షం వ్యక్తం చేశారు. సందర్భంగానే ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ మాట్లాడుతూ....ధాన్యం "ఎ" గ్రేడ్ రకం ఒక్కో క్వింటాకు రూ.2389 రూపాయలు,ధాన్యం సాధరణ రకం రూ.2369 రూపాయలు రైతులకు ప్రభుత్వం మద్దతు ధరలుగా నిర్ణయించి చెల్లిస్తున్నట్లు వెల్లడించారు. కొనుగోలు చేసిన రోజుల వ్యవధిలోనే రైతులకు సొమ్ము చెల్లిస్తున్నట్లు స్పష్టం చేశారు. రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నేతలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలపై విద్యుత్ భారాన్ని మోపితే మరో బషీర్బాగ్ విద్యుత్ ఉద్యమానికి సిద్ధం

సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా స్టాండింగ్ కమిటీ మెంబర్ ఎస్. చంద్రశేఖర్ హెచ్చరిక



**గోపవరం నవంబర్ 15 ( ప్రజా జ్యోతి న్యూస్)** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తానే విద్యుత్ బాదుడు తగ్గిస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత యూనిట్ కు 13 పైసలు మాత్రమే తగ్గించి ప్రజలను మోసగిస్తూ సర్దుబాటు పేరుతో కూటమి ప్రభుత్వ పాలనలో ఇప్పటికే 18,243 కోట్లు ప్రజలపై భారం మోపి మరో మారు 12,771 కోట్లు విద్యుత్ సర్దుబాటు చార్జీల భారాన్ని ప్రజలపై మోపేందుకు రంగం సిద్ధం చేయడం దుర్మార్గమని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా స్టాండింగ్ కమిటీ మెంబర్ ఎస్. చంద్రశేఖర్, కే. జకరయ్యలు శనివారం పట్టణంలో వివిధ వార్డులలో పర్యటించి విద్యుత్ వినియోగదారుల సమస్యలను తెలుసుకొని బద్వేల్ ప్రాంతంలో నీ నెల్లూరు రోడ్డులోని వైయస్సార్ సర్కిల్ నందు విద్యుత్ బిల్లులతో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోజురోజుకీ విద్యుత్ బిల్లును పెరుగుతుంటే తగ్గిస్తున్నట్లు ప్రభుత్వం ప్రచారం చేయడం వల్ల ప్రజలు విసిగిపోతున్నారని విద్యుత్ బాదుడు తగ్గిస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ప్రజలను దగా చేసిందని, 17 నెలల కాలంలో 2022.2023.20024 సంవత్సరాలకు సంబంధించిన 15,485 కోట్ల రూపాయల ట్రూ ఆఫ్ చార్జీలను ప్రజల నెత్తిన మోపి దీనికి తోడుగా ప్రతినెల యూనిట్ కు 40 పైసలు చొప్పున సంవత్సర కాలంలో 2,758 కోట్ల రూపాయలు సర్దుబాటు చార్జీల పేరుతో ప్రజలను ముక్కు పిండి మరి వసూలు చేస్తున్నారని, ఈ మొత్తం 18,243 కోట్ల రూపాయలు అదనపు భారం మోపుతున్నారని వారన్నారుఅదేవిధంగా 923 కోట్లు రూపాయలు యూనిట్ కు 13 పైసలు మాత్రమే తగ్గించి విద్యుత్ ఛార్జీలు తగ్గించినట్టు ప్రచారం చేయడం సూచనీయం. పెంచిన బారాలతో 5శాతం మాత్రమే అని గత ప్రభుత్వంలో వేసిన బారాలు కొనసాగుతున్నాయని, దీనికి తోడు కూటమి ప్రభుత్వ బారాలు గాని తోడయ్యాయని ఇంతటితో ఆగకుండా 2019.2024 సంవత్సరాల కాలంలో ప్రజలు వినియోగిం చుకున్న విద్యుత్ పై ఇప్పటికే సంవత్సరానికి ఒకసారి, నెలకు ఒకసారి పలు రకాలుగా సర్దుబాటు చార్జీల పేరుతో మోపిన పాలకులు మళ్లీ నాలుగవ కంట్రోల్ పీరియడ్ పేరుతో అదనంగా మళ్ళీ 12,771 కోట్లు రూపాయలు ట్రూ ఆఫ్ చార్జీలు మోపడానికి రంగం సిద్ధం చేస్తున్నట్టు విద్యుత్ అధికారులు చెబుతున్నారని వారన్నారు. ఇప్పటికే విద్యుత్ పంపిణీ సంస్థలు ప్రతిపాదన రూపొందించారని పాలకుల ద్వారా పంపిణీ సంస్థలు పెట్టిన బారాలను మొక్కుబడిగా విచారణ చేసి ఆమోదించడం తూతూ మంత్రంగా మారిపోయిందని ఈ సర్దుబాటు చార్జీల భారం 12,771 కోట్ల రూపాయలు మోపడం లేదని అధికారుల ద్వారా ప్రకటనలో గుప్పించిన కూటమి ప్రభుత్వంలోని పాలకులు మరోసారి మాట తప్పారని, ఈ ప్రతిపాదనను విరమింప చేయడానికి ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకోలేదని, విద్యుత్ నియంత్రణ మండలి ముందు ఉంచి ఆమోదముద్ర వేయించుకోవడానికి పాలకులు సిద్ధమవుతున్నారని, ఈనెల 18వ తేదీన 12,771 కోట్ల భారంపై నియంత్రణ మండలి విచారణ చేపట్టడానికి సిద్ధమవుతుందన్నారు. బారాలన్నీ కలిపితే కూటమిపాలనలోనే 31,014 కోట్ల భారం అవుతుందని ఈ భారాలు మోపడంలో గత వైసిపి ప్రభుత్వంతో కూటమి ప్రభుత్వం పోటీ పడుతుందనివారు ఎద్దేవాచేశారు. పైపెచ్చు కూటమి ప్రభుత్వం మరిన్ని అడ్డగోలుగ ఒప్పందాలు చేసుకొని వాటిని ప్రజలపై రుద్దడానికి కేంద్రంలోని బిజెపి, రాష్ట్రంలోని చంద్రబాబు కూటమి ప్రభుత్వం విధానాలు అవినీతి వలనే ఈ బారాలు ప్రజలపై పడుతున్నాయని , కేంద్రంలోని మోడీ ప్రభుత్వం విద్యుత్ రంగాన్ని ఆదాని వంటి బడా కంపెనీలకు కట్టబెట్టడానికి రంగం సిద్ధం చేస్తుందని, కేంద్ర విద్యుత్ చట్టానికి సవరణలు ప్రతిపాదించిందని, విద్యుత్ పంపిణీ సంస్థలను కూడా బడా కంపెనీలకు అప్ప చెప్పడానికి పూనుకున్నదని, ఈ విద్యుత్ బాదుడులో రాష్ట్రంలోని పరిశ్రమలు, వ్యాపారాలు దెబ్బతింటు న్నాయని ఉపాధి కోల్పోతున్నారని.పేద మధ్యతరగతి ప్రజలపై విపరీతమైన బారాలు పడుతున్నాయని, అయినా కూటమి ప్రభుత్వం నిసిగ్గుగా మరిన్ని భారాలు వేయటం దుర్మార్గమని ,ఈ భారాలకు వ్యతిరేకంగా, ప్రభుత్వం ఇప్పటికైనా పునరాలోచన చేసి తాజాగా 12,771 కోట్లు భారం ప్రజలపై వేయకుండా చూడాలని అందుకు ప్రజలు.కూటమి ప్రభుత్వంపై పోరాటాలకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వం మేలుకోకపోతే మరో బషీర్బాగ్ ఉద్యమం తప్పదని వారు హెచ్చరిక చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ ఎం ఎల్ లిబరేషన్ ఏరియా కమిటీ సభ్యులు రామరాజు, విజయరావు, చంద్రపాల్, శివరాం, మహబూబ్ బాషా, పార్టీ నాయకులు గుర్రప్ప, మల్లయ్య, నారాయణ, రమణయ్య, రాము, ప్రసాదు, సలీం, భాష, విద్యుత్ వినియోగదారులు పాల్గొన్నారు.

# ఇమామ్ లు,మౌజన్లను గుర్తించి గౌరవేతనాన్ని మొదటిగా ఇచ్చింది చంద్రబాబు నాయుడే

సీఎం చంద్రబాబు కి, ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం కి కృతజ్ఞతలు తెలిపిన ఇమామ్ మౌజన్లు

**గుంతకల్లు నవంబర్ 15 (ప్రజా జ్యోతి):** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రవ్యాప్తంగా ఇమామ్ లు,మౌజన్లలకు 11 నెలల గౌరవ వేతనాల కోసం రూ:90 కోట్లను విడుదల చేయడం చరిత్రక నిర్ణయమని గుంతకల్లు పట్టణ మసీద్ ఇమామ్లు, మరియు మౌజన్లు, పట్టణ ఖాజీలు, ముస్లిం సోదరులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా శనివారం గుంతకల్లు పట్టణ మసీద్ ఇమామ్లు, మరియు మౌజన్లు, పట్టణ ఖాజీలు, ముస్లిం సోదరులు కలిసి ఈద్గా ఫంక్షన్ హాలులో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు, మంత్రి నారా లోకేష్ కు, ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం కు కృతజ్ఞతలు అభినందన లు సభ నిర్వహిం చుకున్నారు. ఇమామ్లు, మౌజన్లు మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వం కూడా తమను పట్టించుకోలేద ని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తమ ఆర్థిక స్థితిగతులు గుర్తించి తమ కష్టాలను చూసి చలిం చిన ముఖ్యమంత్రి 11నెలల గౌరవ వేతనాన్ని ఇచ్చి నందుకు సంతోషంగా ఉందని, సీఎం చంద్రబాబుకి ఎంతో రుణపడి ఉంటామని,రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆరోగ్యంగా ఉండా లని దువా చేశారు. గతంలో కూడా తెలుగుదేశం పార్టీ హయాంలో మౌజన్లను గుర్తించి గౌరవేతనాన్ని అందించి ఆదుకుందని గుర్తు చేసుకున్నారు.ఈ కార్యక్రమం లో పట్టణ ఖాజీ రజాక్ పీర్ ఖాద్రి,అంజుమన్ కమిటీ సభ్యులు కే వలీ భాష,మజీద్ ఇమామ్లు,పట్టణ టిడిపి ముస్లిం నేతలు గుజరి మహ మ్మద్ ఖాజా,షేక్ పజ్లు,సద్దాం హుస్సేన్, శంషుద్దీన్,ఫ్రూట్ మస్తాన్ ఫ్రూట్ మస్తాన్,పామిడి మస్తాన్,ఆటో ఖాజా,డిజె హుస్సేన్,బిల్వ మస్తాన్, పిఎస్ మస్తాన్,సమీర్, సీఎం ఫిరోజ్, అల్లా బకాష్, రహిమాన్, ట్యాంకర్ పజ్లు, జఫ్రుల, ఫక్రుల, రజాక్, జహీర్, దూత్ భాషా, మహమ్మద్ రఫీ,ఎన్టీఆర్ షేక్షావలి తదితరులు పాల్గొన్నారు.



## ఎల్ఎల్సీ కాలవలో ముళ్ళ కంపలు తొలగింపు



**పెద్దకడబూరు నవంబర్ 15 (ప్రజా జ్యోతి ):** మండల కేంద్రంలో స్థానిక ఇరిగేషన్ అధికారుల ఆదేశాల మేరకు మేస్త్రి ఓబులేష్, లస్కర్లు గులాంబాషా,ఆంజనేయలు, కాజా, పీర సాహెబ్, గ్రామంలో ఉండే ఎల్ఎల్సీ కాలువలో జెసిబి తో ముళ్ళ కంపలు,పూడికతీత పనులు చేపట్టారు.ఈ కార్యక్రమంలో రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం.



**రుద్రవరం నవంబర్ 15 ప్రజా జ్యోతి న్యూస్** పరిసరాల పరిశుభ్రత తోనే సంపూర్ణ ఆరోగ్యము లభిస్తుందని ఎంపీడీవో భాగ్యలక్ష్మి అన్నారు. శనివారం, 'స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివాస్' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో కార్యాలయం నుండి అమ్మవారిశాల కూడలి వరకు అధికారులు, సిబ్బంది, ప్రజా ప్రతినిధులు, పాఠశాల విద్యార్థులు, పారిశుధ్య కార్మికులు తదితరులు ర్యాలీ నిర్వహించారు, ఈ ర్యాలీలో పలు నినాదాలు చేశారు. అమ్మవారిశాల కూడలి వద్ద మానవ హారం ఏర్పాటు చేసి ప్రతిజ్ఞ చేశారు. గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టిందని, ప్రజల భాగస్వామ్యంతో దీనిని విజయవంతం చేయాలని అధికారులు కోరారు. ఇళ్లలోని తడి, పొడి చెత్తను వేరు చేసి చెత్త బండిలో వేయాలని, రోడ్లపై వేయవద్దని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం మన బాధ్యత అని గుర్తు చేశారు. అలాగే, భోజనానికి ముందు చేతులు శుభ్రంగా కడగాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ చంద్రశేఖరయ్య, పర్యవేక్షణ అధికారి సుబ్రహ్మణ్యం, మండల పరిషత్ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శి, సచివాలయ సిబ్బంది, ఎన్ఆర్ఈజీఎస్, ఐకేపీ (వెలుగు) సిబ్బందితో పాటు పలువురు పాల్గొన్నారు.

## పూజా కార్యక్రమంలో ఎమ్మెల్యే వసంత



జి.కొండూరు:( నవంబర్ 15ప్రజా జ్యోతి ఎన్టీఆర్ జిల్లా బ్యూరో బి. నాగేశ్వరరావు, జి. కొండూరు): మైలవరం నియోజకవర్గం ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ మైలవరం మండలంలోని చంద్రగూడెం గ్రామంలో కొండపల్లి మున్సిపాలిటీ వైస్ చైర్మన్ చుట్టుకుదురు శ్రీనివాసరావు వ్యవసాయ క్షేత్రంలో శనివారం నిర్వహించిన పూజ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అక్కడ శివలింగ ప్రతిష్ట, నాగప్రతిష్ట, విష్ణుమూర్తి, లక్ష్మీదేవి కల్యాణం, శాంతి హోమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ స్వామి వారిని దర్శించుకున్నారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు చుట్టుకుదురు శ్రీనివాసరావు, వాసు సోదరులను పలుకరించారు. ఎన్డీఏ కూటమి నేతలు, తదితరులు పాల్గొన్నారు.

## మన పరిశుభ్రతే నిజమైన ఆరోగ్యం

ఎమ్మెల్యే నరేంద్ర వర్మ




**బాపట్ల నవంబర్ 16 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 'స్వర్ణ ఆంధ్రస్వచ్ఛ ఆంధ్ర' కార్యక్రమంలో భాగంగా బాపట్ల తహసిల్దార్ కార్యాలయం వద్ద శనివారం ఉదయం శుభ్రత కార్యక్రమం నిర్వహించారు. తహసిల్దార్ షేక్ సలీమా నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ పాల్గొని మొక్కలు నాటి ప్రారంభించారు.ఈ సందర్భంగా సభలో మాట్లాడిన ఎమ్మెల్యే నరేంద్ర వర్మ, వ్యక్తిగత పరిశుభ్రతే కుటుంబ ఆరోగ్యానికి పునాది అని, ప్రతి ఒక్కరూ పరిశుభ్ర అలవాట్లను ఆచరణలో పెట్టాలని సూచించారు. హాజరైన ప్రజలతో స్వచ్ఛత ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో డి.ఆర్.ఓ గంగాధర్ గౌడ్, ఆర్.డి.ఓ గ్లోరియా, కమిషనర్ రఘునాథరెడ్డి, పురపాలక సిబ్బంది, సచివాలయ సిబ్బంది, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ కి నిధులు చెల్లించి అభివృద్ధికి వైసీపీ సిద్ధం

– మాజీ ఎమ్మెల్యే రాచమల్లు



**నవంబర్ 15 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** మున్సిపల్ ఎగ్జిబిషన్ డబ్బు చెల్లించే విషయంలో అధికార టిడిపి నేత నంద్యాల కొండారెడ్డి ఇటీవల చేసిన ఆరోపణలో మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి స్పందించారు. 2014 నుంచి 19 వరకు వైసీపీ హయంలో చెల్లించని ఎగ్జిబిషన్ జీఎస్టీ 15 లక్షలు చెల్లిస్తామని, గత రెండు ఏళ్లుగా టీడీపీ హయాంలో చెల్లించాల్సిన జీఎస్టీ 65 లక్షలు చెల్లిస్తారా అంటూ రాచమల్లు కొండారెడ్డికి సవాల్ విసిరారు. మున్సిపాలిటీ ఆదాయానికి, ప్రభుత్వ ఆదాయానికి గండి పడకుండా కలిసి చెల్లిద్దాం అంటూ ఆహ్వానించారు. దీనికి టీడీపీ నేత కొండారెడ్డి సిద్ధమా అంటూ ప్రశ్నించారు.

# చింతకొమ్మ దిన్నెలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా పుస్తక ప్రదర్శన





**చింతకొమ్మదిన్నె, నవంబర్ 15:**58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను పురస్కరించుకొని చింతకొమ్మ దిన్నె శాఖా గ్రంథాలయంలో ఈరోజు ప్రత్యేక పుస్తక ప్రదర్శనను గ్రంథాలయ అధికారి పి. ఇబ్రహీం గారి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన స్థానిక ప్రజావైద్యులు డాక్టర్ రాఘవేంద్ర రావు గారు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, “గ్రంథాలయాలు దేవాలయాల వంటి పవిత్ర స్థలాలు. ప్రతి విద్యార్థి గ్రంథాలయంలోని పుస్తకాలను వినియోగించుకోవాలి. పఠనం ద్వారా లోకపరిజ్ఞానం పెరుగుతూ వ్యక్తిత్వ వికాసానికి దోహదం చేస్తుంది” అని చెప్పారు. తదుపరి, హెల్త్ సూపర్వైజర్ జనార్ధన్ గారు మాట్లాడుతూ, “ఐటీ మరియు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ గారు విద్యా రంగంపై, ముఖ్యంగా గ్రంథాలయాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టారు. కనుమరుగవుతున్న గ్రంథాలయాలను ప్రభుత్వం తిరిగి పునరుద్ధరిస్తోంది” అని తెలిపారు. కార్యక్రమానికి డాక్టర్ రాఘవేంద్రరావు, జనార్ధన్, స్థానిక హెూమియోపతి వైద్యులు డాక్టర్ టి. కవితా రాణి, నాగరత్నమ్మ, నర్సింగ్ ట్యూటర్లు సువార్తమ్మ, భవితారాణి, విజయభారతి, శివ కుమారి తదితరులు పాల్గొన్నారు. గ్రంథాలయ అధికారి పి. ఇబ్రహీం గారు మాట్లాడుతూ, గ్రంథాలయ వారోత్సవాల లో భాగంగా ఈ నెల 18వ తేదీన విద్యార్థుల కోసం వ్యాసరచన పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు వారోత్సవాల ముగింపు రోజున బహుమతులను ప్రధానం చేయనున్నట్లు పేర్కొన్నారు.

# కెవి సుబ్బారెడ్డి కళాశాల నందు జాబ్ మేళా కార్యక్రమం





**ఆళ్లగడ్డ నవంబర్ 15 ప్రజా జ్యోతి న్యూస్** ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ఆధ్వర్యంలో ఆళ్లగడ్డలోని కేవీ సుబ్బారెడ్డి కాలేజ్ నందు శనివారం నాడు 10 కంపెనీలతో జాబ్ మేళా కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఇందులో 231మంది అటెండ్ కాగా 134 మంది యువతి యువకులు సెలెక్ట్ అవడం జరిగింది, సెలెక్ట్ అయిన యువతీ యువకులకు ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ చేతుల మీదుగా అపాయింట్మెంట్ లెటర్ ను ఇప్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ మాట్లాడుతూ జాబ్ కి సెలెక్ట్ అయిన ప్రతి ఒక్కరికి కంగ్రాట్యులేషన్ తెలియజేసి, ప్రతి ఒక్కరూ మంచిగా జాబ్ చేసుకొని, వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అఖిల ప్రియ తెలియజేశారు. ఇప్పుడే కాకుండా ఇంకా రాబోయే రోజుల్లో కూడా ఎన్నో మెగా జాబ్ మేళాలు ఆళ్లగడ్డలో నిర్వహిస్తామని ఆళ్లగడ్డ తాలూకాలో నిరుద్యోగ యువతీ యువకులు ఎవరూ లేకుండా చూసుకుంటామని ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు ఆళ్లగడ్డ తాలూకాకు ఐదు వేల ఉద్యోగాలు తెప్పిస్తామని ఎమ్మెల్యే అఖిలప్రియ తెలియజేశారు. ఈ కార్యక్రమం లో నిరుద్యోగ యువతీ యువకులు మరియు కెవి సుబ్బారెడ్డి కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొనడం జరిగింది.

# రాతన గిరిజన గురుకుల పాఠశాలలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర






**ప్రజా జ్యోతి తుగ్గలి** తుగ్గలి మండల పరిధిలోని రాతన గిరిజన గురుకుల పాఠశాల లో స్వర్ణాంధ్ర స్వచ్ఛ్ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించిన పత్తికొండ డివిజనల్ డెవలప్మెంట్ అధికారి రామచంద్రారెడ్డి, మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత వ్యక్తిగత శుభ్రత హ్యాండ్ వాసులపై అధికారులు అవగాహన కల్పించారు దీంతోపాటుగా పాఠశాల నందు మొక్కలు నాటారు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న ‘స్వర్ణాంధ్ర–స్వచ్ఛాంధ్ర’ కార్యక్రమం నిర్వహణకు జిల్లా అధికారులు ఏర్పాట్లు చేశారు. ప్రతి నెలా మూడో శనివారం ఈ కార్యక్రమం నిర్వహించాలని ప్రభుత్వం ఆదేశించింది. ప్రతి ప్రాంతాన్ని పరిశుభ్రంగా ఉంచడమే దీని లక్ష్యం. ఇందులో ప్రతి పౌరుడు భాగస్వామి అయ్యేలా చూడాల్సిన బాధ్యత అధికారులదే. అది మాత్రమే కాకుండా ప్రతి ప్రభుత్వ కార్యాలయం అందంగా, పరిశుభ్రంగా తీర్చిదిద్దాల్సి ఉంది. ఫైళ్లను, ఫర్నీచర్‌ను క్రమ పద్ధతిలో ఉంచుకోవడం, ప్రజల రాకపోకలు సాగించే ప్రాంతాల్లో అడ్డంకులు లేకుండా చేయడం వంటివి అందులో భాగం. నెలకో అంశాన్ని ?థీమ్‌గా తీసుకొని ఈ కార్యక్రమం నిర్వహించాలని ప్రభుత్వం ఆదేశించింది. ఈ కార్యక్రమంలో పత్తికొండ డివిజనల్ డెవలప్మెంట్ అధికారి రామచంద్ర రెడ్డి, తుగ్గలి మండలం డిప్యూటీ ఎంపీడీవో శ్రీహరి, రాతన గురుకుల పాఠశాల హెచ్ఎం రమేష్, రాతన గ్రామం సర్పంచ్ అన్వర్ భాష, పంచాయతీ అభివృద్ధి అధికారి శివ, మరియు సచివాలయ సిబ్బంది, మెడికల్ సిబ్బంది గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# మౌలిక సదుపాయాల కల్పనే కూటమి లక్ష్యం

– ప్రతి ఇంటికి స్వచ్ఛమైన త్రాగునీరు అందించడమే ధ్యేయం

– ఇంటింటికీ త్రాగునీటి కొళాయి పైప్ లైన్ పనులను పరిశీలించిన బలగ శంకర భాస్కర రావు, కండాపు శ్రీనివాసరావు



**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్:** ఆమదాలవలస నియోజకవర్గంలో ప్రతి గ్రామానికి మౌలిక సదుపాయాల కల్పనే ధ్యేయంగా స్థానిక ఎమ్మెల్యే , రాష్ట్ర పి.యూ.సి చైర్మెన్ కూన రవికుమార్ కృషి చేస్తున్నారని టిడిపి జిల్లా తెలుగు యువత ప్రధాన కార్యదర్శి బలగ శంకర భాస్కర రావు, మండల తెలుగు యువత అధ్యక్షులు కండాపు శ్రీనివాసరావు అన్నారు. శనివారం నాడు ఎమ్మెల్యే ఆదేశాల మేరకు పొందూరు మండలం రాపాక గ్రామంలో జల జీవన మిషన్ లో భాగంగా హనుమాన్ జంక్షన్ కాలనీ లో జరుగుతున్న ఇంటింటికీ త్రాగునీటి కొళాయి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గం అభివృద్ధి అంతిమ లక్ష్యంగా రవికుమార్ కృషి చేస్తున్నారన్నారు. ప్రతి గ్రామానికి త్రాగునీరు , పూర్తిస్థాయి రహదారులను ఏర్పాటు చేస్తూ గ్రామాల రూపురేఖలను మార్చిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందన్నారు.ఈ కార్యక్రమంలో మండల ఆర్. డబల్యూ. ఎస్ జె.ఈ రాజు ,కూటమి నాయకులు పాల్గొన్నారు.

## అడవి జంతువులను చంపిన కేసులో ఇద్దరు నిందితుల అరెస్ట్.



**రుద్రవరం నవంబర్ 15 ప్రజా జ్యోతి న్యూస్** అహెూబిలం అటవి ప్రాంతము సమీపంలో అడవి జంతువుల కు కరెంటు పెట్టి చంపిన కేసులో ఇద్దరు నిందితులను అరెస్టు చేసినట్లు రేంజ్ ఆఫీసర్ ముర్తుజావలి తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ అహెూబిలం గ్రామానికి చెందిన నలుగురు ముద్దాయిలలో ఇద్దరు పట్టు పడగా వారి వద్ద నుంచిజంతు కళేబరాన్ని స్వాధీనం చేసుకున్నామన్నారు. నిందితులు అయినా నాగేశ్వర రెడ్డి , .ఓబులేసు లను కోర్టు లో హాజరు పరిచినట్లు ఆయన తెలిపారు. ఇందులో అడవి జంతువును చంపిన వ్యక్తులతో పాటు వారి వద్ద నుండి 6 మచ్చు కత్తులు, అడవి పంది కళేబరం స్వాధీనం చేసుకొన్నట్లు పేర్కొన్నారు ,స్వాధీనం చేసుకున్న కలేబరం పశుసంవర్ధక శాఖ అధికారి మనోరంజన్ ప్రతాప్ చే పోస్టుమార్టం నిర్వహించి సమాచారాన్ని ఉన్నత అధికారులకి తెలియజేసి వారి ఆదేశాల మేరకు దహనం చేసినట్లు ఆయన తెలిపారు. పారిపోయిన ముద్దాయిలు ను త్వరలో పట్టుకుంటామని తెలిపారు. దాడుల్లో శిక్షణా ఆఫీసర్ లు మక్తర్ బాషా, ఆర్ ఇ రాణెమ్మ , ఎన్. శ్రీవివాసుల రెడ్డి, రామకృష్ణ , ఎఫ్ బి వో లు నాగ హుసేనయ్య, జేమ్స్ పాల్ వున్నారు.

## అవినీతి ముఠాకు అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే రాచమల్లు

– ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి



**నవంబర్ 15 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి, కడప స్టాఫ్ రిపోర్టర్** వైసిపి హయాంలో అప్పటి ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి చెప్పిన మాటలు విని రాచమల్లు అవినీతిలో పాలుపంచుకున్న ప్రొద్దుటూరు మున్సిపాలిటీకి చెందిన 43 మంది ఉద్యోగులకు రాష్ట్ర పురపాలక పట్టణ అభివృద్ధి శాఖ కమిషనర్ షోకాజ్ నోటీసులు ఇచ్చారని ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి తెలిపారు. వైసిపి హయాంలో ప్రొద్దుటూరు మున్సిపాలిటీలో ఉన్నటువంటి నిల్వ నగదు 60 కోట్ల రూపాయలను అప్పటి ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి నాసిరకం పనులు చేసి ఆ డబ్బులు దోచుకున్నారని ఎమ్మెల్యే విమర్శించారు. ప్రొద్దుటూరు నూతన కూరగాయలు మార్కెట్ నిర్మాణ కాంట్రాక్టర్ వద్ద నుంచి మాజీ ఎమ్మెల్యే రాచమల్లు 15 కోట్ల రూపాయలు కమిషన్ తీసుకున్నాడని ,తాత్కాలిక కూరగాయల మార్కెట్లో సైతం షాపులు కేటాయింపులో వ్యాపారస్తులు వద్ద నుంచి కోట్ల రూపాయలు లంచంగా అప్పటి తీసుకున్నాడని ఎమ్మెల్యే ఆరోపించారు. నిత్యం అవినీతిలో మునిగి తేలుతున్న మాజీ ఎమ్మెల్యే సత్యహరిచంద్రుడిలా మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందని ఎమ్మెల్యే అన్నారు. తాను కానీ తన కుమారుడు కొండారెడ్డి కానీ ఏ ఒక్కరి వద్ద నుంచైనా ఒక్క రూపాయి డబ్బు తీసుకున్నట్లు నిరూపిస్తే ఆ రోజే తన రాజకీయాలకు స్వస్తి పలుకుతానని ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి సవాల్ విసిరారు..

## చాగలమర్రి ది క్లాత్ మర్చంట్ అసోసియేషన్ ఆధ్వర్యములో పాండిచర్రి ట్రిప్...........



**చాగలమర్రి , నవంబర్ 15 ( ప్రజా జ్యోతి న్యూస్ )** నంద్యాల జిల్లా చాగలమర్రి గ్రామంలో ది క్లాత్ మర్చంట్ అసోసియేషన్ ఆధ్వర్యములో జై శ్రీరామ్ టూర్స్ అండ్ ట్రావెల్స్ లో తమిళనాడు టూర్ మొదటి రోజు చిదంబరంలో శ్రీ నటరాజ స్వామి దర్శనం కల్పించి , అనంతరం మ్యాన్గ్రో ఫారెస్ట్ లో బోటింగ్ వసతి కల్పించి అక్కడి అందాలను కనువిందు చేశారు.అదే విధంగా పాండిచ్చేరి చూపించి అక్కడ ఉండే చుట్టుపక్కల బీచ్ ను సందర్శించారు.ఈ కార్యక్రమంలో ది క్లాత్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షుడు సుంకు వెంకటరమణ , సెక్రటరీ సుంకు జగదీష్ కుమార్ , ట్రజరర్ సుంకు రాజేష్ , ఆర్గనైజర్ సుంకు ఆనంద్ , షాపు యజామాన్యులు , సభ్యులు , తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ని కలిసిన అంకేం సురేష్ దంపతులు



**నంది గామ:( నవం బర్ 15 ప్రజా జ్యోతి ఎన్టీఆర్ జిల్లా బ్యూరో బి. నాగే శ్వర రావు, జి .కొండూరు):** మండల కేంద్రమైన జి.కొండూరు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు, మైలవరం నియోజవర్గం రైతు ప్రధాన కార్యదర్శి అంకేం సురేష్ సతీమణి,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ అంకేం ఇందిరా ప్రియదర్శిని లు కలిసి, ఇటీవల ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్‌గా నియమితులైన సందర్భంగా....నందిగామ పట్టణం కాకాని నగర్‌లోని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ని శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కూటమి నేతలు,స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి తంగిరాల సౌమ్య, ఇందిరా ప్రియదర్శిని ని శాలువాతో సత్కరించి, ఆమెకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి కార్యక్రమాల్లో ఆమె కొత్త బాధ్యతలు సమర్థవంతంగా నిర్వర్తించి ప్రజలకు మరింత ఉపయోగకరంగా నిలుస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బెజవాడ గణపతి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రొద్దుటూరు జిజిహెచ్ అవకతవకలపై అధికారులను నిలదీసిన కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఇర్ఫాన్ భాష




**నవంబర్ 15 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** పొద్దుటూరు ప్రభుత్వ ఆసుపత్రిలో జరుగుతున్న అవినీతి కారణంగా పేద ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ ఇర్ఫాన్ బాషా ఆరోపించారు. శనివారం ఉదయం ఆసుపత్రిని సందర్శించిన ఆయన మీడియాతో మాట్లాడారు. ఆసుపత్రిలో డాక్టర్లు తక్కువగా ఉండడం, ముఖ్యంగా సీటీ స్కాన్, ఎంఆర్ఐ సేవలు పూర్తిగా నిలిచిపోయిన పరిస్థితి నెలకొన్నదని చెప్పారు. రోజుకు 6080 వరకు చేయాల్సిన ఎంఆర్ఐ, సీటీస్కాన్‌లు ఇప్పుడు 1015కే పరిమితమైపోయాయని, ఆంక్షల కారణంగా పేద రోగులకు చికిత్స అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కాంట్రాక్టులో కోట్ల రూపాయల అవినీతి ఎంఆర్ఐసీటీస్కాన్ కాంట్రాక్ట్‌లో భారీ అవినీతి చోటుచేసుకుందని ఇర్ఫాన్ బాషా ఆరోపించారు. ఇప్పటి వరకు ప్రభుత్వానికి ఉచితంగా ఇవ్వాల్సిన సేవలను, రోగుల నుంచి రూ.3 వేల చొప్పున వసూలు చేస్తున్నారని, మొత్తం 7 కోట్ల రూపాయల మేర ప్రజా ధనం దోచుకున్నారని అన్నారు. కాంట్రాక్టర్‌తో కలిసి సుమారు 7 కోట్ల రూపాయల అవినీతి జరిగినట్లు ఆరోపించారు.

**ప్రతిరోజూ రోగుల అవస్థలు**

ఒక సాధారణ పేద మనిషి పరీక్ష కోసం రోజుల తరబడి తిరగాల్సి వస్తోంది. ఒక సిటీ స్కాన్ చేయించుకోవాలంటే తప్పనిసరిగా అడ్మిట్ అవ్వాలనే కొత్త నియమాలు పెట్టి ప్రజలను వేధిస్తున్నారు. ఈ నియమాలు ఎక్కడున్నాయి? ఎవరు పెట్టారు?అని ఆయన ప్రశ్నించారు.

**భాధ్యులపై చర్యలు తీసుకోవాలంటూ డిమాండ్**

ఎన్నారై అకాడమీ ఆఫ్ సైన్స్ విజయవాడ యాజమాన్యం, పువ్వాడి భాస్కర్, దామోదర్ గుప్తా ప్రొద్దుటూరు ప్రజల దగ్గర దోచుకున్న సొమ్మును తిరిగి ఇవ్వాలని ఇర్ఫాన్ బాషా డిమాండ్ చేశారు. ఈ అవినీతి వ్యవహారానికి బాధ్యులు ఎవరో ప్రభుత్వం వెంటనే వెల్లడించాలని కాంగ్రెస్ డిమాండ్ చేసింది. పేదల నుంచి అక్రమంగా వసూలు చేసిన డబ్బులు తిరిగి ఇవ్వాలని, ప్రజల్ని మోసం చేసిన కాంట్రాక్టర్లను బ్లాక్‌లిస్ట్ చేయాలన్నారు.

**ప్రజలకు ఇర్ఫాన్ బాషా హామీ**

ప్రతి పేదవాడికి న్యాయం జరిగే వరకు మేము పోరాడుతాం. ఆసుపత్రిలో ఏ ఒక్కరు అయినా లంచం అడిగితే వెంటనే మాకు తెలియజేయండి. మీ తరఫున నిలబడి చర్యలు తీసుకునే బాధ్యత మా మీద ఉంటుంది అని చెప్పారు. జిల్లా అధికారుల దృష్టికి ఈ అంశాన్ని తీసుకెళ్తామని, ప్రతీ వారం ఆసుపత్రిని సందర్శించి పరిస్థితిని సమీక్షిస్తామని ఇర్ఫాన్ బాషా ప్రకటించారు.

# జిల్లా కలెక్టర్ కార్యాలయం దగ్గర ధర్నాను విజయవంతం చేయాలని కరపత్రాలు విడుదల





**గుంతకల్లు నవంబర్ 15 (ప్రజా జ్యోతి):** భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్టియు ) ఆధ్వర్యంలో పట్టణంలోని న్యూ డెమోక్రసీ పార్టీ కార్యాలయంలో ఈనెల 17వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా జిల్లా కలెక్టర్ కార్యాలయం దగ్గర ధర్నాను నిర్వహించా లని ఐఎఫ్టియు రాష్ట్ర కమిటీ ముద్రించిన కరపత్రాలను ఐఎఫ్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి బి.సురేష్ ఆధ్వర్యంలో విడుదల చేశారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి బి.సురేష్ మాట్లాడుతూ కార్మికులు 150 సంవత్సరాల క్రితమే పోరాడి సాధించుకు న్న 44 కార్మిక చట్టాలను,హక్కుల ను మోడీ ప్రభుత్వం పెట్టుబడి దారి వర్గాలకు కార్పొరేట్ కంపె నీలకు అనుకూలంగా నాలుగు లేబర్ కోడ్ లను తీసుకురావ డంతో కార్మికుల హక్కులను నిర్వీర్యం చేయడం జరుగుతు న్నది.రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు ప్రభుత్వం మరింత దుర్మార్గంగా జీవో నెంబర్ 23 తీసుకొని రావడంతో కార్మికుల కు 12 గంటల పని విధానాన్ని తీసుకురావడం జరుగుతున్న ది.దీనివలన కార్మికులు వ్యక్తి గత జీవితాన్ని కోల్పోయి అనా రోగ్య పాలు అయ్యే పరిస్థితి ఉన్నది.సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వవలసి ఉన్న కాంటాక్ట్ , అవుట్ సోర్సింగ్ కార్మికులకు అరకొర వేతనాలు ఇస్తూ వారి శ్రమను దోచుకోవ డం జరుగుతున్నది.అంగన్వా డి,ఆశ కార్మికులకు వేతనాలు పెంచుతామని ఎన్నికల హామీ లో ఇచ్చిన ఇప్పటివరకు వారి కి వేతనాలు పెంచలేదు కార్మికు లకు మినిమం వేజ్ 26000 రూపాయలు ఉన్న రాష్ట్రంలో ఎక్కడ అమలు కావడం లేదు. ఆప్కాస్ ఏజెన్సీని రద్దుపరిచి కాంట్రాక్టర్లకు అప్పజెప్పడాని ఉపసంహరిం చుకుంటూ ఆప్కాస్ ఏజెన్సీలో ఉన్న కార్మికులను,అవుట్సోర్సింగ్, కాంటాక్ట్ కార్మికులను రెగ్యుల రైజ్ చేయాలి,విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని ప్రైవేటీకరించకుండా కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలి, 17 మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేయకుండా ప్రభుత్వ ఆధ్వ ర్యంలోనే నడపాలని పై డిమాండ్ల అన్నింటిని అమలు చేయాలని ఈనెల 17వ తేదిన జిల్లా కలెక్టర్ కార్యాలయం దగ్గర ఐ ఎఫ్ టి యు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ధర్నాను నిర్వహించడం జరుగుతున్న ది.ఈ ధర్నాకు పెద్ద ఎత్తున కార్మికులందరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్ర మంలో ఐఎఫ్టియు జిల్లా కమిటీ సభ్యులు జిలాన్, సత్తార్,ఐ ఎఫ్ టు యు పట్టణ కార్యదర్శి రామాంజనేయులు, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ డివిజన్ కమిటీ సభ్యులు రఘునాథరెడ్డి,ఐ ఎఫ్ టి యు కమిటీ సభ్యులు షేక్షావలి, రాందాస్,నారాయణ,భాష, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ మండల విస్తృత స్థాయి సమావేశం

– మండల నూతన అధ్యక్షునిగా గొర్లె వెంకట అప్పల నాయుడు

**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్ :** పొందూరు మండల కేంద్రం లోని సిస్టమ్ కాలేజీ లో బీజేపీ మండల విస్తుత స్థాయి సమావేశం పూర్వ మండల అధ్యక్షులు లోలుగు సింహాచలం ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీజేపీ జిల్లా అధ్యక్షుడు సిరిపురపు తజేశ్వరరావు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ముందుగా బిర్సా ముండా జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.పొందూరు మండలం నూతన అధ్యక్షులుగా బురిడి కంచరం గ్రామానికి చెందిన పార్టీ సీనియర్ నాయకులు గొర్లె వెంకట అప్పల నాయుడు ఎన్నిక అయ్యారు. . ఈ సందర్భం గా ప్రజలతో నిత్యం మమేకం అవుతూ , సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని పార్టీ అధ్యక్షుడు తేజేశ్వర రావు కోరారు. పొందూరు మండలంలో జీబీపీ బలోపేతం దిశగా ప్రతీ కార్యకర్త పనిచేయాలని ,నూతనంగా ఎన్నికైన మండల అధ్యక్షునికి మండలంలో ఉన్న నాయకులు , కార్యకర్తలు అండగా ఉండాలన్నారు. బీజేపీ సిద్ధాంత పరమైన భావజాలం కలిగిన రాజకీయ పార్టీ అని ఆయన అన్నారు. కార్యకర్తల కృషి తో మోదీ నాయకత్వం లో ఇండియా మొత్తం కషాయమయం అయిందని ఆయన అన్నారు. భారత్ విశ్వ గురువుగా ఎదగాలంటే మోదీ నాయకత్వానికి మనం మరింత బాసటగా ఉండాలన్నారు. పొందూరు మండలం అధ్యక్షుడు గా ఎన్నిక కావడం ఒక బాధ్యతగా తీసుకొని ముందుకు వెళతానని నూతనఅధ్యక్షుడు గొర్లె వెంకట అప్పల నాయుడు అన్నారు. అందరిని కలుపుకుంటూ మండలంలో పార్టీ బలోపేతమే ధ్యేయంగా కృషి చేస్తానన్నారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షుడిని దుస్సాలువాతో ఘనంగా సత్కరించారు.అనంతరం మండల అధ్యక్షుని తో పాటు నూతన మండల కమిటీ ప్రమాణ స్వీకారం చేశారు.ఈ కార్యక్రమం లో శ్రీకాకుళం జిల్లా అధ్యక్షులు సిరిపురపు తేజేశ్వరరావు, ఓబీసీ మోర్చా రాష్ట్ర కో కన్వీనర్ , ఎన్నికల ఇంచార్జి సురేష్ బాబు సింగ్ ,



ఓబిసి మోర్చ జిల్లా కార్యదర్శి శ్రీనివాసరావు, ఏపీ ఆర్.టి. ఐ స్టేట్ కో కన్వీనర్ దుర్గా ప్రసాద్ , బలివాడ సత్యన్నారాయణ ,మండల కమిటీ సభ్యులు ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కార్తిక చివరి శనివారం భక్తులతో పోటెత్తిన శ్రీ శ్రీ శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి రాతి దేవస్థానం

**గుంతకల్లు నవంబర్ 15 (ప్రజా జ్యోతి):** కార్తీక మాసం చివరి శనివారం కావడంతో కసాపురం గ్రామంలోని శ్రీ శ్రీ లక్ష్మీనారాయణ స్వామి రాతి దేవాలయం భక్తులతో పోటెత్తి నది.ఆలయ వ్యవస్థాపకులు తలారి శకుంతమ్మ,ఆలయ ధర్మకర్త తలారి తేజ తీర్థప్రసా దాలు భక్తులకు అందజేశారు. అర్యవైశ్య మహిళా భజన బృందం వారు ఉసిరి చెట్టు కింద పూజలుతో పాటు పారాయణ చేశారు అనంతరం ఆలయ ధర్మకర్త తలారి తేజ,సౌమ్య కి సన్మానం చేశారు.బండమీద పల్లి రాప్తాడు మండలం మారుతి భజనబృందం వారు అధ్యక్షు లు కదిరప్ప ఉపాధ్యక్షులు ముత్యాలప్ప అద్భుతంగా భజన కీర్తనలు భక్తితో పాడు తు భజనలు చేశారు.శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి వారి నిత్య అన్నప్రసాద వితరణ చేశారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య అధ్యక్షురాలు శ్రీదేవి మాట్లాడు తూ ప్రతినిత్యం వందలాది మంది భక్తాదులు వచ్చి అన్న



ప్రసాదాన్ని స్వీకరిస్తున్నారు. అన్నదాత సుఖీభవ అని భక్తా దులు చాలామంది దీవించి వెళు తుం టారు. అన్నం పరబ్ర హ్మ స్వరూపం అన్నదానం కోటీ యజ్ఞల ఫలితం అని చెప్పడం లో అతిశయోక్తి లేదు అని తెలిపారు.భక్తాదులు తమవం తు విరాలు అందించి స్వామి అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని మనవి.క్రి! శే! తలారి పరుశురాముడు లేకున్నా అన్ని కార్యక్రమాలు చేస్తున్న శకుంతలమ్మ కి తేజకు ప్రత్యే కంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు ఆలయ సిబ్బంది అన్నదాన సేవకులు తదిత రులు పాల్గొన్నారు.

## రాణి తిరుమల దేవి కాలేజ్ ఆఫ్ సైన్సెస్ లో స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణాంధ్ర




**నవంబర్ 15 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి, కడప స్టాఫ్ రిపోర్టర్** స్థానిక రాణి తిరుమల దేవి కాలేజ్ ఆఫ్ సైన్స్ లో స్వచ్ఛ ఆంధ్ర – స్వర్ణాంధ్ర లో భాగంగా కళాశాల ప్రాంగణంలో కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ మరియు విద్యార్థిని విద్యార్థులు అధ్యాపక అధ్యాపకేతర బృందం పాల్గొని కళాశాల ప్రాంగణంలో ఉన్న చెత్తచెదారన్ని తొలగించి కళాశాల ప్రాంగణాన్ని చక్కగా శుభ్రం చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో భాగంగా కళాశాల ప్రిన్సిపల్ టి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ విద్యార్థిని విద్యార్థులు అందరూ స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర సేవా కార్యక్రమంలో పాల్గొనడం ఒక అద్భుతమైన అవకాశమని , అలాగే మన చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం వల్ల చిన్న పిల్లల దగ్గర నుంచి పెద్దల వరకు ఎలాంటి రోగాలకు గురి కాకుండా కాపాడుకునే అవకాశం ఉంటుంది. దానికి పరిశుభ్రత ప్రధాన కారణమని అలాంటి పరిశుభ్రత కార్యక్రమాన్ని మనమందరం ఆచరించి సమాజాన్ని ఆచరింప చేయాలని తెలియజేశారు. అలాగే ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎస్ వెంకటేశ్వర్ రెడ్డి డైరెక్టర్ సుబ్బరాయుడు ఏవో రాజు పాల్గొని ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ విద్యార్థిని విద్యార్థులచే స్వచ్ఛంద ప్రతిజ్ఞ చేయించారు.

## కొండపల్లి బాలికోన్నత పాఠశాలను పరిశీలించిన ఎమ్మెల్యే వసంత




**కొండపల్లి:( నవంబర్ 15 ప్రజా జ్యోతి ఎన్టీఆర్ జిల్లా బ్యూరో బి .నాగేశ్వరరావు, జి. కొండూరు):** ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గ ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ శనివారం ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలోని బాలికోన్నత పాఠశాలను ఆకస్మికంగా పరిశీలించారు.ఈ సందర్భంగానే విద్యార్థినులు, ఉపాధ్యాయులతో మాట్లాడి అక్కడి సమస్యలను స్వయంగా తెలుసుకున్నారు. పలు సమస్యలు వెంటనే పరిష్కరించాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. బాలికల విద్యకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. బాగా చదువుకోవాలని విద్యార్థినులకు సూచించారు. అనంతరం హైస్కూలులో క్రీడా మైదానాన్ని పరిశీలించారు. మానసిక ఉల్లాసానికి క్రీడలు దోహదం చేస్తాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంఛార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ), కూటమి నేతలు, తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఘనంగా విశ్వబ్రాహ్మణుల కార్తీక వన భోజన మహోత్సవం

**– విశ్వబ్రాహ్మణులు కుటుంబ సమేతంగా హాజరు కావాలి**

**– పిలుపునిచ్చిన పొందూరు కంచి కామాక్షి సంక్షేమ సేవా సంఘం ,ఆలయ కమిటీ సెక్రటరీ సింహాద్రి ఈశ్వర రావు**

**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్ :** హిందూ సంప్రదాయంలో అత్యంత పవిత్రమైన కార్తీకమాసాన్ని పురస్కరించుకుని పొందూరు మండల కేంద్రంలో ఉన్న కంచి కామాక్షి విశ్వబ్రాహ్మణ సంక్షేమ సేవా సంఘం ఆధ్వర్యంలో నేడు వనభోజన మహోత్సవం కాకినాడ రాజారావు ఆచారి, గిడిజాల తవుడు ఆచారి , చిప్పాడ నాగేశ్వర రావు ఆచారి పర్యవేక్షణలో ఘనంగా నిర్వహించడం జరుగుతుందని కంచి కామాక్షి సంక్షేమ సేవా సంఘం , పొందూరు ఆలయ కమిటీ సెక్రటరీ సింహాద్రి ఈశ్వర రావు ( చంటి ) పేర్కొన్నారు.పొందూరు మండల కేంద్రంలో గల పైడితల్లి అమ్మవారి ఆలయ సమీపంలో ఉన్న తోటలో ఈ కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఉదయం 8 గంటలకు అల్పాహారం , మధ్యాహ్నం 2 గంటలకు భోజనం , సాయంత్రం టీ ,స్నాక్స్ వంటివి ఏర్పాటు చేస్తున్నామన్నారు. వీటితోపాటు విశ్వ బ్రాహ్మణ మహిళలు ,పిల్లలకు వినోద , సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ప్రతీ ఒక్కరూ ఉత్సాహంగా కార్యక్రమాల్లో పాల్గొనాలని పేర్కొన్నారు. కావునా విశ్వబ్రాహ్మణ కుటుంబ సభ్యులు అందరూ కుటుంబ సమేతంగా విచ్చేసి వనభోజన మహోత్సవాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

## కోదండ రామాలయంలో ఏకాదశి శోభ

**– ఆలయానికి పోటెత్తిన భక్తులు**

**– వేదమంత్రోర్చనలతో ప్రత్యేక పూజలు చేసిన ప్రధాన అర్చకులు జగన్నాథ ఆచార్యులు**

**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్:** పొందూరు మండల కేంద్రంలో మార్కెట్ ఆవరణంలో వెలసియున్న ప్రముఖ ప్రసిద్ధ గాంచిన కోదండ రామాలయంలో ఏకాదశి శోభ నెలకొంది. ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని భక్తులు అధిక సంఖ్యలో ఆలయానికి పోటెత్తారు. వేకువజామున నదీ స్నానాలు ఆచరించి , కొలనులో దీపాలను వదిలి ఆలయానికి చేరుకున్నారు. ఆలయ ప్రధాన అర్చకులు జగన్నాథ ఆచార్యులు, వేదమంత్రోర్చనలతో స్వామి వారికి ప్రత్యేక పూజలు,మంగళ హారతులు చేశారు. విష్ణు నామ స్మరణ తో ఆలయ ప్రాంగణం మారు మ్రోగింది. ఏకాదశి విశిష్టతను ఈ సందర్భంగా జగన్నాథ ఆచార్యులు భక్తులకు వివరించారు.







# ఏపీతో సహా వివిధ రాష్ట్రాలలోనూ కిడ్నీల రాకెట్ ముఠాకు లింకులు








**తీగ లాగితే కదులుతున్న దండు పాళ్యం డొంక**

**కిడ్నీలు పోగొట్టు కున్నది ఎక్కడివారు? అమర్చుకున్నది ఎవరు..?**

**డబ్బు ఎర్రచూపి అమాయకుల కిడ్నీలు దొంగలించారని పుకార్లు**

**దయాలసిస్ కేంద్రాలతో ముడిపడి సాగుతున్న కిడ్నీల వ్యాపారం**

**మదనపల్లె గ్లోబల్ ఆసుపత్రి కేంద్రంగా రాకెట్**

**దొంగే దొంగ దొంగ అని అరిచినట్లు డిసిహెచ్ ల విచారణ**

**అన్నమయ్య జిల్లా నవంబర్ 15 ప్రజా జ్యోతి** రాష్ట్రంలో సంచలనం రేకెత్తించిన మదనపల్లి గ్లోబల్ ఆసుపత్రి కేంద్రంగా నడిచిన కిడ్నీల రాకెట్ ముఠా చేతిలో కిడ్నీలు పోగొట్టు కున్నది ఎవరూ..? ఎక్కడివారు..? ఆ కిడ్నీలతో లబ్ధి పొందినది ఎవరూ..? ఎక్కడెక్కడి వారు..? వారిలో అమాయక మహిళలు, పురుషులు, ఆనాధలు ఇంకెందరు ఉన్నారో..? లబ్ధి పొందిన వారి వివరాలను దేవశిరోమణి, పద్మాంజలి, రమేష్ బాబు లు బయట పెట్టకపోవడంతో గోప్యత దేనికి సంకేత మనేది లక్షల మంది మదిని తొలసేస్తున్న ప్రశ్నకు బదులెవరిస్తారు. కిడ్నీ రాకెట్ ముఠా చేతిలో విశాఖపట్నం, ఆనందపురం మండలం, బొడ్డు పాల్యంకు చెందిన సాడి కృష్ణ భార్య యమున(29)ని అదే ప్రాంతానికి చెందిన సూరిబాబు పెళ్లి పద్మ, కాకర్ల సత్య "వలపు వల" విసిరి పిక్నిక్ పేరుతో మదనపల్లెకు తీసుకొచ్చారని పోలీసులు నిర్ధారించారు. అర్థ రాత్రి వేల ఆస్పత్రికి స్ట్రీట్ గా తీసుకెళ్లి అడ్మిట్ చేయడానికి ముందుగా వేసుకున్న పథకమే కావచ్చని అనుమానం వ్యక్తం అవుతోంది. యమున కిడ్నీని దొంగలించాక చనిపోయిన ఆమె శవాన్ని ఎక్కడ దాచేశారో కూడా అంతు చిక్కడం లేదు.

**కిడ్నీ రాకెట్ చేతిలో ప్రాణాలు కోల్పోయిన యమున డోనరే కాదు..!**

కిడ్నీ రాకెట్ చేతిలో ప్రాణాలు కోల్పోయిన యమున డోనరే కాదని తేలసింది. ఆమెను కిడ్నీ రాకెట్లో కీలక పాత్ర పోషిస్తున్న పెళ్లి పద్మ, కాకర్ల సత్య, సూరి బాబుతో "వలపు వల" వేసి ఊబిలోకి లాక్కున్నట్లు తెలిసింది. అనుకున్నట్లుగానే పథకం ప్రకారం పిక్నిక్ పేరుతో ఈ నెల 6న అరకు వెళుతున్నట్లు యమున ఇంట్లో చెప్పించి, మంచిగా చూస్తూ సపర్యాలు చేసి ఆమెకు మరింత సన్నిహితంగా ముఠా సభ్యులు దగ్గరయ్యారు. మదనపల్లి కు శనివారం తీసుకొచ్చి అర్ధరాత్రి 2 గంటల వేళ గ్లోబల్ ఆసుపత్రికి తీసుకెళ్లి అక్కడ అదే రోజు రాత్రే ఆపరేషన్ చేసి యమున కిడ్నీ దొంగలించారని సమాచారం. నరం కట్ అవడంతో రక్తం అధికంగా పోయి చనిపోయిందని తెలిసింది. ఒకవైపున మాత్రమే ఆపరేషన్ చేసి ఒకే కిడ్నీ తీశారని వైద్యులు అనుమానిస్తూ నివేదిక ఇచ్చారని పోలీసులు చెబుతున్నారు. ఒక కిడ్నీ తీస్తే యమునా ఎందుకు చని పోయిందని యమునా తో సన్నిహితంగా నటించిన సూరి బాబు కిడ్నీ రాకెట్ లోనే కీలక సూత్ర, పాత్రధారులు పెళ్లి పద్మ కాకర్ల సత్య ను నిలదీయడంతో తిరుపతిలో వీరి వ్యవహారం వెలుగులోకి వచ్చింది. కిడ్నీ రాకెట్ వ్యవహారం బట్ట బయలు అయింది.

**గ్లోబల్ ఆస్పత్రిలోని సీసీ కెమెరాల ఆధారాలే కీలకం**

గ్లోబల్ ఆస్పత్రి ముందు, లోపల వివిధ ప్రాంతాల్లో ఉన్న సీసీ కెమెరాల డేటాతో పోలీసులు ముందడుగు వేస్తారో లేక పట్టుబడ్డ నిన్ఫితులు ఇచ్చే సమాచారం దర్యాప్తును కొనసాగిస్తారో పోలీసులకు సవాలుగా మారిన కిడ్నీల రాకెట్ కిడ్నీ ఆపరేషన్ చేయడానికి డాక్టర్లు అప్పటికప్పుడే రావడం సాధ్యమా..? పథకం ప్రకారమే కిడ్నీలు దొంగలించారా..? దీని వెనక ఆంతర్యం ఏమిటి? ఒక కిడ్నీ ట్రాన్స్ప్లంటేషన్ జరగాలి అంటే అధునాతన టెక్నాలజీ కలిగిన వైద్య పరికరాలు, అపార అనుభవం కలిగిన వైద్యుల బృందం ఉండాలి. యమున కిడ్నీ శనివారం అర్ధరాత్రి తొలగించడం. నిమిషాల వ్యవధిలోనే ఆమె చనిపోవడం, ఆ కిడ్నీతో ముఠాలోని వైద్యుల బృందం బెంగళూరు మీదుగా గోవాకు తీసుకు వెళ్లిపోవడం, డబ్బులు పంపిణీ అన్ని చకచకా అదే రోజే జరిగిపోయాయని తెలిసింది. అయితే ఇదంతా నిమిషాల వ్యవధిలో కిడ్నీ తొలగించడం, దొంగలించడం జరిగిందంటే రాకెట్ లోని ముఠా పథకం ప్రకారం ముందుగానే డాక్టర్ల బృందాన్ని రప్పించుకుని యమునా కిడ్నీలు తొలగించారని తేటతెల్లం అవుతోంది. ఆమె చనిపోయిన రెండు రోజులు యమున మృతదేహాన్ని ఎక్కడ ఉంచారు అన్నది లక్షల మంది మదిలో మెదులు తున్న ప్రశ్న.. పోలీసులకు సైతం ఆ రహస్యాన్ని బయటకి పొక్కనివ్వకుండా ఎంక్వయిరీకి వచ్చిన డిసిహెచ్ఎస్ తదితర అధికారులు, పోలీసులు గోప్యత పాటించడం వెనక ఆంతర్యం ఏమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు.

**దొంగే.. దొంగ.. దొంగా అని అరిచినట్లు వైద్యం బృందం విచారణ పై అన్నీ అనుమానలే**

దొంగే దొంగ.. దొంగా.. అని అరచినట్లు సుధీర్ఘకాలం అస్పత్రుల్లో కలసి పనిచేసిన అన్నమయ్య జిల్లా డిసిహెచ్ఎస్, కిడ్నీ రాకెట్లో ఏ1ముద్దాయి అయిన డా.ఆంజనేయులు కేసు విచారణ అసలు దోషులుగా చేర్చాల్చిన వారితో చేయిస్తు నీరు కారుస్తున్నట్లు చర్చ సాగుతోంది. జిల్లా డిప్యూటీ డిఎంహెచ్ డెమో దేవ శిరోమణి, చిత్తూరు డీసీహెచ్ఎస్ పద్మాంజలిదేవి, డిప్యూటీ డీఎంహెచ్ రమేష్ బాబుతో విచారణ చేయించ కుండా, ఆ కేసులో వీరిని చేర్చాలని సిపిఐ డిమాండ్ చేసింది. విచారణ అధికారులు అందరూ సర్వీసు మొత్తం సొంత జిల్లాలోనే పూర్తిచేసిన వారు నిందితుడు ఆంజనేయులుతో సన్నిహిత సంబంధాలు ఉన్నవారే కావడంతో విచారణ పారదర్శకంగా సాగదని పలువురు ఆరోపిస్తున్నారు.

**కేసు తారుమారు చేసేందుకు విశ్వ ప్రయత్నాలు**

కిడ్నీ రాకెట్ లోని ముఠా ను పట్టుకోవడానికి పోలీసులు బృందాలుగా ఏర్పడి, ఒకవైపు దర్యాప్తు కొనసాగిస్తూ అనుమానితులను మదనపల్లి తీసుకువస్తున్నారు. అయితే ఇప్పటికే ఆధారాలు చెరిపేసిన కిడ్నీ రాకెట్ లోని బృందం బాగోతం బయటపడినప్పటికీ ఆ ఆసుపత్రి యాజమాన్యంలోని డాక్టర్ ఆంజనేయులు మినహా వైద్యుల బృందం పై ఎలాంటి కేసులు నమోదు చేయక పోవడంతో పోలీసుల దర్యాప్తు తీరుపై పలు విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.

**కిడ్నీ రాకెట్ లో మూలాలను గుర్తించడంలో విఫలం**

రాష్ట్రంలో సంచలనం రేకెత్తించిన మదనపల్లి గ్లోబల్ ఆసుపత్రి కేంద్రంగా సాగిన కిడ్నీ రాకెట్ లో ని మూలాలను గుర్తించడంలో అధికార యంత్రాంగం పూర్తిగా విఫలమైందని పలు ప్రజా సంఘాల నాయకులు శుక్రవారం ఆరోపించారు. నిజా నిజాలను నిగ్గు తేల్చడానికి చిన్నపాటి వ్యక్తులను మాత్రమే పోలీసులు అదుపులోకి తీసుకుంటున్నట్లు వినికిడి. కిడ్నీ రాకెట్ లో అసలు సిసలైన దొంగల ముఠాను పట్టుకోలేక పోతున్నారని ఆరోపణలు జోరుగా వినిపిస్తున్నాయి. కిడ్నీ రాకెట్ ముఠా వ్యవహారం విశాఖ నుండి విజయవాడ, తిరుపతి, మదనపల్లె, బెంగుళూరు, గోవా వరకు ఉందంటే ఈ రాకెట్ లో సూత్ర, పాత్రధారులు వివిధ రాష్ట్రాల్లో మానవ అవయవాల అక్రమ రవాణా చేసే హేమా హేమీలై ఉంటారనేది తేటతెల్లం. లోకల్ గా ఉన్న పోలీసులతో దర్యాప్తును కొనసాగిస్తే కేసును చేదించలేరని పలువురు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.


**మదనపల్లి లో ప్రభుత్వ డాక్టర్లకు 21 సొంత ఆసుపత్రులు**

అన్నమయ్య జిల్లాలోని మదనపల్లె లో ప్రభుత్వ వైద్యులకు 21 సొంత ఆస్పత్రులు ఉండడం కలకలం రేపుతుంది. జీతం తీసుకునేది ప్రభుత్వం దగ్గర పనిచేసుకునేది సొంత ఆస్పత్రులలో. ప్రభుత్వ ఆసుపత్రి ఓపికి ఉదయం 10 గంటలకు వచ్చి 12 గంటల నుండి పట్టా లేకుండా వెళ్ళిపోతారు. అడపాదప ఆ రెండు గంటలలో కూడా బైకులు కార్లలో వెళ్లి సొంత ఆస్పత్రులలో అత్యవసర కేసులు చూసి వస్తుంటారు. వీరిని పర్యవేక్షించాల్సిన జిల్లా స్థాయి అధికారులు కిమ్ మనకపోవడంతో ఇష్టారాజ్యంగా ప్రభుత్వ వైద్యం మారింది. దీంతో పాలక ప్రభుత్వం అబాసుపాలు అవుతోంది. ఒక్కో డాక్టర్ కి ఒక్కో ఆసుపత్రి మదనపల్లి లో ఉండడం. ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులను వారి ఆస్పత్రులకే రప్పించుకోవడం కొసమెరుపు. మదనపల్లి జిల్లా ఆస్పత్రిలో ఎక్స్-రే, ఈసీజీ, స్కానింగ్, ల్యాబ్ పరీక్షలన్నీ ఉచితంగా చేయించుకుంటారు. చికితలు వారి ప్రైవేట్ ఆస్పత్రిలో చేస్తున్నారనే చర్చ జోరుగా సాగుతోంది. కోట్ల రూపాయల విలువైన మిషనరీలు మదనపల్లె జిల్లా ఆస్పత్రిలో ఉన్నప్పటికీ, రోగి జబ్బుకు సంబందించిన రిపోర్టులు 10 మంది సిబ్బంది ఉన్నా ఇవ్వడం రెండు రోజులు పడుతోంది... కేవలం లక్ష రూపాయలతో చిన్న రూములో ల్యాబ్ పెట్టుకున్న వ్యక్తి అర్ధగంటలో రోగికి సంబంధించిన జబ్బు రిపోర్ట్ ఇస్తుంటే.. ప్రభుత్వ ఆసుపత్రిల వైద్యం, ల్యాబ్ లో ఇచ్చే రిపోర్టులు పట్ల ప్రజలు రోగులు విశ్వాసనీయతను కోల్పోయి ప్రభుత్వానికి చెడ్డపేరు తెస్తున్నారు. ఇలాంటి అవినీతి డాక్టర్లను కొనసాగించకుండా విధులు నుంచి తెప్పించాలని పలువురు ప్రజా సంఘాల నేతలు కోరుతున్నారు.

# ఐ బొమ్మ నిర్వాహకుడు ఇమ్మడి రవి అరెస్టు

## కరేబియన్ దీవుల నుంచి వెబ్‌సైట్ నిర్వహణ

**హైదరాబాద్ :** సినిమాలను, వెబ్‌సిరీస్‌లను పైరసీ చేస్తూ వెబ్‌సైట్‌లో పెట్టిన ఐ బొమ్మ(ప్రస్తుతం బప్పమ్ టీవీ) నిర్వాహకుడు ఇమ్మడి రవిని పోలీసులు అరెస్టు చేశారు. పైరసీ విషయంలో పోలీసులకు గతంలో అతను సవాల్ చేశాడు. దమ్మంటే పట్టుకోవాలని, అందరి పర్శనల్ వివరాలు బయట పెడతానంటూ బెదిరిం చాడు. ఈ బెదిరింపును పోలీసులు సీరియస్‌గా తీసుకొని ఇన్నిరోజులు కాపు కాసి ఆయన్ని పట్టుకున్నారు. హైదరాబాద్‌లోని కుకట్‌పల్లిలో అతన్ని అదుపులోకి తీసుకున్నారు. ప్రపంచవ్యాప్తంగా విడుదలైన సినిమాలను అదే రోజు వెబ్‌సైట్‌లో పెడుతూ తీవ్ర చర్చనీయాంశమైందీ ఐ బొమ్మ పైరేడెట్ వెబ్‌సైట్. ఈ అంశం ప్రస్తావనకు వచ్చిన ప్రతిసారి కూడా ఈ వెబ్‌సైట్‌పేరు సినిమా నిర్మాతల మధ్య చర్చకు వచ్చేది. పోలీసులకు నిర్మాతల మండలి ఫిర్యాదులు చేసేది. కానీ ఇంత వరకు సీరియస్‌గా యాక్షన్ తీసుకున్నది లేదు. ఈ మధ్యకాలంలో సినిమా పరిశ్రమ నుంచి ఒత్తిడి రావడంతో పోలీసులు గట్టి చర్యలు ప్రారంభించారు. అందులో భాగంగా నెల రోజుల క్రితం కీలకమైన ఓ ముఠాను అరెస్టు చేశారు.ఐదుగురు సభ్యులు ఉన్న ముఠాను అరెస్టు చేసిన సందర్భంగా అప్పటి సీపీ సీవీ ఆనంద్ మాట్లాడుతూ పైరసీ వెబ్‌సైట్‌లు ఎలాంటి టెక్నాలజీ




ఉపయోగించినా సరే పట్టుకుంటామని అన్నారు. ముఖ్యంగా ఐ బొమ్మ వంటి సంస్థలను వదిలిపెట్టేదేలేదని హెచ్చరించారు. పోలీసులు ఈ హెచ్చరిక జారీ చేసిన వెంటనే ఐబొమ్మ పోలీసులకు సవాల్ చేసింది. దమ్మంటే తమను పట్టుకోవాలని ఛాలెంజ్ చేసింది. తమను పట్టుకుంటే ఎవరిని ఎక్కడ ఫోకస్ చేయాలో తమకు తెలుసని చెప్పుకొచ్చింది. అంతే కాకుండా తమ దగ్గర చాలా మంది ప్రైవేటు డేటా ఉందంటూ బెదిరింపులకు దిగింది. మొత్తాన్ని ఇన్ని రోజులు విచారణ చేసిన పోలీసులు కీలక వ్యక్తిని అరెస్టు చేశారు. కరేబియన్ దీవుల్లో ఉంటూ అక్కడి నుంచి ఈ పైరసీ సినిమాలను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేస్తూ వచ్చారు. ఫ్రాన్స్‌లో ఉంటూ సినిమా వాళ్లకు చుక్కలు చూపించాడు రవి. ఫ్రాన్స్ నుంచి వచ్చిన వెంటనే ఇతన్ని అదుపులోకి తీసుకున్నారు. థియేటర్లలో లేదా ఓటీటీలో సినిమా రిలీజ్ అయిన వెంటనే అప్‌లోడ్ చేస్తున్నాడు. దీనివల్ల సినిమా నిర్మాతలు భారీగా నష్టపోతున్నారు. ఇప్పటికే ఈ వెబ్‌సైట్‌పై వందల ఫిర్యాదులు ఉన్నాయి. వీళ్లంతా కూడా విదేశాల్లో ఉంటూ సినిమాలు పైరసీ చేస్తుండటంతో పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకోలేక పోతున్నారు. అలాంటి వాళ్లు దేశానికి వచ్చినప్పుడు మాత్రమే అరెస్టు చేయగలుగుతున్నారు. పైరసీ ఈ స్థాయిలో పెరిగిపోవడానికి ఇది కూడా కారణమని పోలీసులు చెబుతున్నారు. రవి భార్య నుంచి విడాకులు తీసుకొని ఒంటరిగా ఉంటున్నాడు. ఫ్రాన్స్‌లో ఉంటూ వివిధ దేశాల్లో తన నెట్‌వర్క్‌ను విస్తరించాడు. మఖ్యంగా కరేబియన్ దీవుల నుంచి వెబ్‌సైట్‌ను మేనేజ్ చేస్తూ వచ్చాడు. ఈ విషయాలు తెలిసినప్పటికీ పోలీసులు ఏం చేయలేని పరిస్థితి ఏర్పడింది. మరోవైపు ఆయన్ని అరెస్టు చేసిన తర్వాత కీలక విషయాలు తెలుసుకున్నారు. అతని వద్ద లెటెస్ట్ సినిమాలకు సంబంధించిన వివరాలు, ప్రింట్‌లు స్వాధీనం చేసుకున్నారు. ఆయన అకౌంట్‌లో ఉన్న 3 కోట్ల రూపాయలను కూడా అధికారులు ఫ్రీజ్ చేశారు

## స్పీకర్ అయ్యన్నపాత్రుడు వ్యాఖ్యలు ఆంధ్రప్రదేశ్ కు సిగ్గుచేటు

**విశాఖపట్నం బీచ్ లో లిక్కర్ కాంట్రాక్టు ఏ.పీ అసెంబ్లీ స్పీకర్ కు ఇవ్వాలి**

**వైసీపీ రాష్ట్ర ఎస్ఈసి సభ్యుడు సాయినాథ శర్మ ఎద్దేవా**



**నవంబర్ 15 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** ఆంధ్రప్రదేశ్ లో అమలులో ఉన్న చట్టాలను తుంగలోకి తొక్కి విశాఖ బీచ్ లో పెగ్గులు వేసే సంస్కృతి రావాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు వ్యాఖ్యానించడం యావత్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సిగ్గుచేటని వైసీపీ రాష్ట్ర ఎస్ .ఈ .సి సభ్యుడు కాశీ భట్ల సత్య సాయినాథ్ శర్మ ఏపీ అసెంబ్లీ స్పీకర్ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కమలాపురంలో శనివారం సాయంత్రం ఆయన మీడియాతో మాట్లాడారు. గోవా బీచ్ లాగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్న చట్టబద్ధమైన నిబంధనలను తుంగలోకి తొక్కి విశాఖ బీచ్ ను గోవా లాగా మార్పు చేయాలని చట్టాలను తయారు చేసే అసెంబ్లీ స్పీకర్ స్థానం లో ఉండి అయ్యన్నపాత్రుడు వ్యాఖ్యానించడం ఎంతవరకు సబబు అని ఆయన ప్రశ్నించారు. రాష్ట్రంలో పరిపాలన సజావుగా చేయాల్సింది పోయి, క్యాసినో కల్చర్ ను లిక్కర్ ను విశాఖ లో పర్యాటకుల కోసం అభివృద్ధి చేయాలని అయ్యన్నపాత్రుడు పేర్కొనడం స్పీకర్ స్థాయికి తగదని ఆయన దుయ్యబట్టారు. విశాఖ బీచ్ లో లిక్కర్ కాంట్రాక్ట్, క్యాసినో కాంట్రాక్ట్ స్పీకర్ అయ్యన్నపాత్రుడుకు ఇస్తే ఆయన తన ఆలోచన ల ద్వారా బాగా నిర్వహిస్తారని ఎద్దేవా చేశారు. దేశంలో ఒరిస్సా నుంచి ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కేరళ, కర్ణాటక రాష్ట్రాలకు సముద్ర తీరం బీచ్లు విస్తారంగా ఉన్నాయన్నారు. కానీ మన స్పీకర్ వ్యాఖ్యానించినట్లు ఇతర రాష్ట్రాల్లో ఎవరు కూడా వాళ్ల రాష్ట్ర స్థాయిని దిగజార్చే విధంగా మాట్లాడలేదన్నారు. ఏడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచి మంత్రిగా అనుభవం సాధించిన అయ్యన్నపాత్రుడు వృద్ధాప్యంలో ఇటువంటి దుర్బుద్ధి ఎందుకు పుట్టిందో అర్థం కావడం లేదన్నారు. సాంప్రదాయాలకు సనాతన ధర్మానికి మన దేశంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అగ్రగామీగా నిలుస్తోందన్న విషయం అయ్యన్నపాత్రుడు మర్చిపోయినట్లు ఉందన్నారు. ఒకరోజు గోవాకు పోయి రాగానే అయ్యన్నపాత్రుడు ఆంధ్రప్రదేశ్ లోని విశాఖ బీచ్ ను గోవా లాగా మార్చాలని, రాష్ట్రంలో లిక్కర్ పేకాట క్యాసినో విషయంలో ఉన్న నిబంధనలను సరళీకృతం చేయాలని పేర్కొనడం గమనిస్తుంటే కూటమి ప్రభుత్వములోని నాయకులు పాలనపట్ల ఎంత శ్రద్ధ వహిస్తున్నారో ప్రజలు అర్థం చేసుకుంటున్నారన్నారు. అయ్యన్నపాత్రుడు మాట్లాడిన మాటల ను రాష్ట్ర ప్రజలందరూ గమనించి ఆయనను హేళనగా చూస్తున్నారన్నారు. రాబోయే అసెంబ్లీ సమావేశాలలో అయ్యన్నపాత్రుడు చొరవ చూపి రాష్ట్రంలో జూదం బహిరంగ ప్రదేశాల్లో మధ్య నిషేధం వంటి విషయాల్లో ఉన్న నిబంధనను తొలగించడానికి చట్టం తెచ్చి కూటమి ప్రభుత్వాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దాలని ఆయన హేళనగా పేర్కొన్నారు. రాష్ట్రంలో పరిపాలన గాడి తప్పి ఎవరి ప్రయోజనాల కోసం వారు తప్పిస్తున్న విషయం అయ్యన్నపాత్రుడు మాట్లాడిన మాటలు ద్వారా అర్థమవుతోందన్నారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం లోని పెద్దలు ఇటువంటి అభ్యంతరకరమైన వ్యాఖ్యలను ఖండించి ఆంధ్రప్రదేశ్ పరువు ప్రతిష్టలు కాపాడే విధంగా తమ అనుచర వర్గ నాయకులకు తగిన సూచనలు సలహాలు ఇవ్వాలని ఆయన కోరారు.

## న్యాయవాదులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

**హైదరాబాద్ :** కాంగ్రెస్ మ్యానిఫెస్టో హామీ మేరకు రాష్ట్రం లోని అర్హులైన న్యాయవాదులనీదరికీ ప్రభుత్వం ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని హై కోర్ట్ సీనియర్ న్యాయవాది రాపోలు భాస్కర్ కోరారు. ఈ మేరకు శనివారం ఆయన రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి కి ఆన్ లైన్ ద్వారా వినతి పత్రం పంపించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో ఆయన మాట్లాడుతూ రాష్ట్రం లోని వివిధ కోర్టుల్లో 40 వేల మంది న్యాయవాదులు తమ సేవలు అందిస్తున్నారని వివరించారు. అందులో 10 వేల మంది పేద లాయర్లు ఇళ్లు లేక.అద్దెలు చెల్లించలేక నానా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. రాజేంద్ర నగర్ లో నూతనంగా చేపడుతున్న హైకోర్టు సమీపంలో ప్రభుత్వం 30 ఎకరాల స్థలం కేటాయించి అపార్టుమెంట్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు అంతేకాకుండా తెలంగాణ ఆడ్వకెట్ వెల్ఫేర్ ఫండ్ ను అందించి ఆదుకోవాలని అన్నారు. ఈ సమావేశం లో న్యాయవాదులు గంగా వత్ నవీన్.ఇరుకు మహేందర్ పాల్గొన్నారు.

## అశోక హోటల్‌లో కేక్ మిక్సింగ్ ఫెస్ట్

**హైదరాబాద్ :** క్రిస్మస్ వేడుకలకు భాగ్యనగరం సిద్ధమవుతోంది. హైదరాబాద్ లకిడికపుల్ లోని అశోక హోటల్ లో కేక్ మిక్సింగ్ ఫెస్ట్ తో క్రిస్మస్ సంబరాలు ప్రారంభించారు. వివిధ రకాల డ్రై ఫ్రూట్స్, దేశీయ మద్యంతో పాటు ఖరీదైన వైన్ పోసి హోటల్ సిబ్బంది తో కలిసి ఎండి డాక్టర్ తేజస్విని రెడ్డి కేక్ మిక్సింగ్ చేశారు. ఈ సందర్భంగా హోటల్ సిబ్బంది ఉల్లాసంగా ఉత్సాహంగా పోటీపడి కేక్ మిక్స్ చేశారు. ఈ కేక్ మిక్సింగ్ను డిసెంబర్ రెండో వారం వరకు నానబెట్టి సోక్ చేసి చివరగా కేక్ తయారీని ప్రారంభిస్తామని హోటల్ వైస్ ప్రెసిడెంట్ మహమ్మద్ జావేద్ తెలిపారు. ప్రత్యేకమైన మసాలాలు లవంగాలు ఇలాచీ పౌడర్ను అందులో వేసి ఆల్కహాల్ తో కలిపి మిశ్రమాన్ని తయారు చేస్తామని తెలిపారు. నెలరోజులపాటు వేడిగా ఉండే ప్రదేశంలో ఈ మిశ్రమాన్ని ఉంచి కేకులు తయారు చేసి క్రిస్మస్ , న్యూ ఇయర్ సంబరాలు జరుపుతామని పేర్కొన్నారు. కేక్ మిక్సింగ్ చేయడం తమకు ఎంతో సంతోషంగా ఉందని... హోటల్లో ఉన్న సిబ్బంది మరియు యాజమాన్యం బంధాన్ని మరింత దృఢంగా చేసేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని అన్నారు. గత కొన్ని ఏళ్లుగా ఈ కేక్ మిక్సింగ్ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు స్పష్టం చేశారు.

## పాన్గల్ అంగన్వాడి సెంటర్‌లో ఘనంగా బాలల దినోత్సవం

**వనపర్తి :** పానగల్ మండల కేంద్రంలో అంగన్వాడి సెంటర్లో బాలల దినోత్సవాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో గోవిందరాజులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం నవంబర్ 14 భారత తొలి ప్రధానమంత్రి జవహర్ లాల్ నెహ్రూ జన్మదినం సందర్భంగా బాలల దినోత్సవాన్ని జరుపుకుంటారు, ఆయనకు పిల్లలంటే చాలా ఇష్టం కాబట్టి ఎక్కువ సేపు పిల్లలతోనే గడిపేవాడు.జవహర్‌లాల్ నెహ్రూను పిల్లలు ఆప్యాయంగా చాచా నెహ్రూ ("అంకుల్ నెహ్రూ") అని పిలిచేవారు , మరియు ఆయనపై వారి విశ్వాసం ఆయనకు నిరంతరం ఆనందాన్ని కలిగించేది అని పేర్కొన్నారు. ప్రధానమంత్రిగా, నెహ్రూ "దేశంలో పిల్లలు మరియు వారి సంక్షేమంపై నిరంతరం దృష్టి కేంద్రీకరించబడే వాతావరణాన్ని సృష్టించాలని" కోరుకున్నారు.. ఐసిడిఎస్ సూపర్వైజర్ షాహిన్ బేగం మాట్లాడుతూ 1958లో ఒక ఇంటర్వ్యూలో రామ్ నారాయణ్ చౌదరి అడిగినప్పుడు , దేశ భవిష్యత్తు పిల్లలపై ఆధారపడి ఉంటుంది కాబట్టి ఆయన పిల్లలపై ప్రేమ కలిగి ఉన్నారా అని అడిగినప్పుడు, నెహ్రూ ఇలా సమాధానమిచ్చారు, "నేటి పిల్లలు రేపటి భారతదేశాన్ని తయారు చేస్తారని నేను ఎప్పుడూ భావించాను మరియు మనం వారిని పెంచే విధానం దేశ భవిష్యత్తును నిర్ణయిస్తుంది అని పేర్కొన్నారు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com